

జనావాసాల మధ్య మద్యం షాపులు తొలగించాలని భీమవరం, నరసాపురంలలో మహిళల ఆందోళన - 6లో

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి

16

గురువారం 24 ఆగస్టు 2017



విషపు ఎర


చేపల చెరువులకు కోళ్ల వ్యర్థాలు

(పెదపాడు):

మన జిల్లాలో చేపల చెరువులు అధికం. వీటికి సహజ సిద్ధమైన మేత వేయాలి. కాని అధిక దిగుబడుల తోపాటు.. ఖర్చులు తగ్గించుకునేందుకు కొంత మంది కోళ్ల వ్యర్థాలను ఆహారంగా వేస్తున్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాలలో చికెన్ సెంటర్లలోవున్న వ్యర్థాలను వ్యాన్లు.. లారీలలో తీసుకుని వస్తున్నారు. చేపల చెరువుల యజమానులు వీటిని ప్రత్యేకంగా ఉడికించి చేపలకు ఆహారంగా వేస్తున్నారు. రవాణా జరుగుతుండగా పోలీసులు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నా.. ఎవరూ వెనక్కి తగ్గడం లేదు. ఈ వ్యర్థాల వల్ల పర్యారణానికి.. ప్రజలకు హాని కలుగుతుందని తెలిసినా.. ఇంతకు తెగించడం వెనుక డబ్బు సంపాదన ఒక్కటే మార్గంలా ఉంది. వీటిని అరికట్టడంలో కొన్ని శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.. మధ్య పేజీల్లో..

చేపల చెరువులో కలిపేందుకు కోళ్ల వ్యర్థాలను ఉడకబెడుతున్న దృశ్యం

- హైదరాబాద్, విజయవాడ, విశాఖల నుంచి వ్యాన్లు, లారీల్లో రవాణా
- రోడ్లపై గుప్పుమంటున్న కుళ్లు వాసన
- ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- పర్యావరణానికి పెనుముప్పు
- పోలీసుల దాడులనూ లెక్క చేయని వ్యాపారులు



కల్తీ బాసు..

- బాసుమతిలో.. సేమ్యా బియ్యం
- సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
- మోసపోతున్న ప్రజలు

■15లో..

ఆ పిల్లలు ఎందుకు చనిపోయారు ?

డిఫ్తీరియా వ్యాక్సిన్ లోపమా ? బ్యాక్టీరియానా ?

సుభద్రపాలెంలో వైద్య బృందం ఇంటింటి సర్వే

■7లో..

మధ్యాహ్న భోజన పథకం

రోల్ మోడల్



- పశ్చిమ గోదావరిని ప్రకటించిన విద్యాశాఖ
- 1 నుంచి కాగిత రహితంలో కార్యకలాపాలు
- ప్రత్యేక యాప్‌లో విద్యార్థుల వివరాలు రోజూ అప్‌లోడ్
- నిర్లక్ష్యం వహిస్తే హెచ్‌ఎంలే బాధ్యులు.. బిల్లులు నిలిపివేత
- రెండు నెలలపాటు జిల్లాలో పరిశీలన.. ఆపై రాష్ట్రవ్యాప్తంగా అమలు

నీటి విడుదల

ఉభయ గోదావరి జిల్లాలోని మూడు డెల్టాలకు

	క్యూసెక్కుల్లో..
పశ్చిమ డెల్టాకు	2000
సెంట్రల్ డెల్టాకు	2100
తూర్పు డెల్టాకు	4100
సముద్రంలోకి విడుదల చేసిన నీరు :	
2లక్షల ఒక వెయ్యి 437 క్యూసెక్కులు	

పశ్చిమ డెల్టాలోని ప్రధాన కాల్వలు

	క్యూసెక్కుల్లో..
జీఎన్వీ కెనాల్‌కు	174
నరసాపురం కెనాల్‌కు	731
ఉండి కెనాల్‌కు	108
ఏలూరు కెనాల్‌కు	371
అత్తిలి కెనాల్‌కు	674

ప్రాజెక్టు సమాచారం



- నిడదవోలు

పట్టిసీమ ద్వారా 8150 క్యూసెక్కుల తరలింపు

పోలవరం : పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా బుధవారం 23 మోటార్లతో 8150 క్యూసెక్కులను గోదావరి జలాలను కుడికాల్వలోకి ఎత్తిపోశారు. పట్టిసీమ పథకం నుంచి ఇటుకల కోట వద్ద ఉన్న డెలివరీ చానల్ ద్వారా ఈ నీటిని కుడి కాల్వ ద్వారా కృష్ణా డెల్టాకు తరలించారు. అయితే 24 మోటార్లు ఉండగా ఒక మోటార్ బుధవారం చిన్న సాంకేతిక సమస్య కారణంగా నిలిచిపోయింది. దాంతో 23 పంపులు మాత్రమే పనిచేశాయి.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

ఉద్యోగుల ప్రయోజనమే లక్ష్యం..

బి.కన్నారావు, రాష్ట్ర డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ



రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్, మునిసిపల్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా (ఏపీజీఎల్ఐ) పనిచేస్తోంది.. ప్రభుత్వ ఉద్యోగులంతా ఏపీజీఎల్ఐలో తప్పనిసరిగా సభ్యులు కావాలి. 21 నుంచి 55 ఏళ్లలోపు ప్రభుత్వ ఉద్యోగులు ఈ పాలసీని తీసుకోవడానికి అర్హులు.. మొదటి నెల జీతం నుంచి ప్రీమియం చెల్లించి సంబంధిత పాలసీబాండ్‌ను ఏపీజీఎల్ఐ నుంచి పొందవచ్చు.ఏపీజీఎల్ఐ ద్వారా ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బి.కన్నారావు ద్వారా తెలుసుకుందాం..

ఏపీజీఎల్ఐ పాలసీ వల్ల ఉద్యోగులకు కలిగే ప్రయోజనాలు?

ఈ పాలసీలో చేరితే అధిక బోనస్ లభిస్తుంది. ఆసియా ఖండంలోనే ఏ బీమా కంపెనీ ఇవ్వనంతగా బోనస్ చెల్లిస్తాం.ప్రతి వెయ్యికి వంద రూపాయలు బోనస్ లభిస్తుంది. ఉద్యోగి చెల్లించిన ప్రీమియంపై, మెచ్యూరిటీ మొత్తంపైన ఆదాయపు పన్ను మినహాయింపు పొందవచ్చు. తక్కువ వడ్డీతో రుణం పొంది సులభ వాయిదాల్లో చెల్లించవచ్చు. మంజూరైన రుణాలు, క్లెయిమ్‌లు ఆన్‌లైన్‌లో సంబంధిత ఖాతాలో జమవుతాయి. పాలసీ సరెండర్ విలువ 90 శాతం ప్రకటిత బోనస్‌తో కలిపి రుణాన్ని అందిస్తాం. పాలసీ మెచ్యూరిటీ అయితే సంబంధిత వ్యక్తికి డీడీవో ధ్రువీకరణతో బీమా మొత్తం, బోనస్ కలిపి చెల్లిస్తాం. పాలసీదారులు మరణిస్తే నామినీకి చెల్లిస్తాం.

పాలసీదారులు ఎలాంటి సూచనలు పాటించాలి?

ఏపీజీఎల్ఐ నెలసరి షెడ్యూల్లో సరైన పాలసీ నెంబర్‌ను నమోదు చేయాలి. పాలసీ ప్రతిపాదనలు సకాలంలో ఏపీజీఎల్ఐకి పంపితే పాలసీ పట్టాను ఉద్యోగులకు అందజేస్తాం. ప్రీమియం చెల్లించిన ఉద్యోగి వివరాలు, ప్రీమియం ఎంత చెల్లిస్తున్నారు.. సంబంధిత డీడీవోలు తప్పనిసరిగా తమ కార్యాలయానికి పంపాలి. అలా పంపకపోతే తరువాత తలెత్తే న్యాయపరమైన చిక్కులకు డీడీవోలు బాధ్యత వహించాలి. సంవత్సరాంతాన పాలసీ వివరాలు ఉద్యోగికి పంపిస్తాం. వాటిలో ఏదైనా తప్పులుంటే కార్యాలయానికి వచ్చి సరిచేయించుకోవాలి. ఉద్యోగి సర్వీసు పుస్తకంలో మొదటి పేజీలో పాలసీ సంఖ్య విధిగా నమోదు చేయించుకోవాలి.

ఉద్యోగి ప్రీమియం ఎంత చెల్లించాలి?

2015 పీఆర్సీ ప్రకారం 13 వేల నుంచి 16 వేల 400 పే స్కేల్ ఉన్న ఉద్యోగి కనీసం నెలసరి ప్రీమియం రూ.500 చెల్లించాలి.16 వేల 401 నుండి 21 వేల 230 పే స్కేలు పొందేవారు రూ.650, ఆ తరువాత 28 వేల 940లోపు పే స్కేలు పొందేవారు రూ.850, 35 వేల 120 లోపు స్కేలు వారు రూ.1150, 49 వేల 870 పే స్కేలు వారు 1400, ఆపైన పే స్కేలు పొందే ఉద్యోగులు రూ.రెండు వేలు ప్రీమియం చెల్లించాలి. ఉద్యోగుల ఇష్టం మేరకు పే స్కేలులో 20 శాతం వరకు ప్రీమియం చెల్లించవచ్చు.

వివరాలకు ఎలా సంప్రదించాలి?

పాలసీదారులు, డీడీవోలు సలహాలు, సందేహాల నివృత్తికి సంబంధిత జిల్లా అధికారిని సంప్రదించవచ్చు. వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీజీఎల్ఐ.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చు.

- ఏలూరు టూటౌన్

నేడు పోలవరం రానున్న కేంద్ర కమిటీ

పోలవరం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించడానికి కేంద్ర జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు గురువారం వస్తున్నట్టు ప్రాజెక్టు ఈఈ ఎన్.పుల్లారావు తెలిపారు. కేంద్ర జలవనరుల సీఈవో అమర్‌జిత్ సింగ్ ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు అథార్టీ సభ్యులతో పాటు మరో 11 మంది నిపుణులు మధ్యాహ్నం 12 గంటలకు పోలవరం చేరుకుంటారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న కీలక నిర్మాణాల పనులు, వాటి నాణ్యతపై పూర్తి స్థాయిలో ఈ కమిటీ పరిశీలించనుంది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 6 గంటల వరకు పూర్తి స్థాయిలో పరిశీలించడంతో పాటు అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులతో రివ్యూ సమావేశం నిర్వహిస్తారన్నారు.



ఎస్‌బీఐ బ్రాంచి

పోరు బాట..

బ్యాంకింగ్ రంగంలో సంస్కరణలపై ఆందోళన - విలీనాన్ని ఉప సంహరించుకోవాలని డిమాండ్

నరసాపురం : బ్యాంకింగ్ రంగంలో కేంద్రం అమలు చేస్తున్న సంస్కరణలపై ఉద్యోగులు పోరుబాట పట్టారు. ఈ ఏడాదిలో ఇప్పటికే రెండు సార్లు సమ్మె చేసి నిరసన తెలపారు. బ్యాంకుల సంస్కరణల పేరుతో కేంద్రం అవలంభిస్తున్న విధానాలు మానుకో వాలని హెచ్చరించారు. అయినా కేంద్రం విధానంలో మార్పు రాలేదు. దీంతో బ్యాంకు ఉద్యోగ సంఘాలు అమితుమి తెల్చుకునేందుకు సన్నద్ధమవుతున్నాయి.. భవిష్యత్‌లో ఆందోళన మరింత ఉధృతం చేసేందుకు సిద్ధమవుతున్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బ్యాంకింగ్ రంగంలో అనేక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. జాతీయ బ్యాంకుల పటిష్టం కోసమంటూ సబ్ బ్రాంచ్‌ల విలీనానికి శ్రీకారం చూట్టింది. ఈ కారణంగా నష్టాల్లో ఉన్న బ్యాంకులు కూడా ఎస్‌బీఐ మూటకట్టుకోవాల్సి వచ్చింది. దీని వల్ల ఉద్యోగుల పదోన్నతలో గందరగోళం నెలకొంది. ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదు.. బడా కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు తీసుకున్న వేల కోట్ల రుణాలను బ్యాంకు ఖాతాదారులపై ఛార్జీల రూపంలో రుద్దడం మొదలుపెట్టారు. ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదు.. బ్యాంకు బోర్డు బ్యూరోను ఏర్పాటు చేసి ఉద్యో గులపై పెత్తనం చెలాయించే విధానాన్ని ప్రవేశపెట్టారు. పాతరుణాల రివకరీలో కఠిన చర్యలు చేపట్టారు. ఇటువంటి చర్యలతో బ్యాంకులు ఆర్థిక పురోగతి మరుగున పడుతోంది.. బ్యాంకు ఖాతా తెరవాలంటే రూ.1000 నుంచి రూ.2వేలు బ్యాలెన్స్ తప్పనిసరన్న విధానాన్ని అమలు చేశారు. దీని వల్ల నిరుపేదలు ఖాతాలను తెరవలేని పరిస్థితి.. దీంతో సంఘాలు ఆందోళ నను ఉధృతం చేసేందుకు సన్నద్ధమవుతున్నాయి..

బ్యాంకుల విలీనం నిలుపుదల చేయాలి

మన్నెం శ్రీనువాస్, నరసాపురం



బ్యాంకుల పటిష్టం పేరుతో చిన్న బ్రాంచ్‌లను పెద్ద బ్యాంకుల్లో కలపడం నిలిపివేయాలి. దీని వల్ల బ్యాంకుల బలోపేతం ఏలా ఉన్నా మిగిలిన బ్రాంచ్‌ల నష్టాలను పెద్ద బ్యాంకులు భర్తీ చేయాల్సి వస్తుంది. ఉద్యోగుల పదోన్నతలో గందరగోళం నెలకొంది

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

పాండురంగ ప్రభు, నరసాపురం



చాలాకాలంగా బ్యాంకింగ్‌రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదు. దీని వల్ల ముగ్గురు చేయాల్సి పని భారం ఒకరిపైనే పడుతోంది. సంస్కరణల పేరుతో భర్తీలను నిలుపుదల చేయడం మానుకోవాలి. వేజ్‌బోర్డు సిఫార్సులను వెంటనే అమలు చేయాలి.



మిలియన్ మార్చ్ వాల్ పోస్టర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ఆందోళన

ఏలూరు రూరల్ : కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఏపీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవల్లి వెంకటేశ్వరరావు, ఏపీ జేఏసీ చైర్మన్ ఆర్.ఎస్.హరనాథ్, ఏపీ ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, ఏజేఏసీ అమరావతి కో-చైర్మన్ కృష్ణమోహన్ మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటిన విజయవాడలో జరగనున్న సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ టీఎఫ్ జిల్లా కార్యదర్శి సాల్మన్‌రాజు, ఎస్‌టీయూ అధ్యక్షుడు ప్రసాదరాజు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గోపిమూర్తి, ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్షుడు కృష్ణ, పీఆర్‌టీయూ నాయకులు కె.వి.సుబ్బారావు, టీఎస్‌ఆర్ టీఎఫ్ నాయకులు సుధీర్, జి.వెంకటేశ్వరరావు, ఎన్జీవో నాయకులు ఐ.వి.ఎస్.ఎన్.రాజు, శ్రీధర్‌రాజు, ఏపీసీ పీఎస్ ఈఏ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.అనీల్, కార్యదర్శి డి.వి.డి.శివాజీ, శేషుకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

ఏలూరు అర్బన్ : రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన టీచర్ల జాబితా ఖరారైంది. అయితే ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. దీంతోపాటు నేషనల్ ఫౌండేషన్ ఫర్ టీచర్స్ వెల్ఫేర్ (ఎన్ఎఫ్‌టీడబ్ల్యూ)అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులు కూడా ఖరారయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు సిద్ధాంతం జడ్పీ హైస్కూలు హెచ్ఎం కె.వెంకటేశ్వరరావు, భీమవరంలోని పీఎస్ఎం బాలికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ సైన్సు) వి.ఎం.రాధాకృష్ణ, వీరవాసరం మండలం తోలేరు జడ్పీహైస్కూలు స్కూలు అసి స్టెంట్(తెలుగు) పి.సాయిబాబు, పెదవేగి మండలం విజయరాయి జడ్పీ హైస్కూలు పీడీ జి.ప్రసాదరావు, ఆకివీడు మండలం పెదకాపవరం జడ్పీ హైస్కూలు స్కూల్ అసి స్టెంట్(రిటైర్డు)తెలుగు ఉపాధ్యాయుడు సి.హెచ్.సూర్యనారాయణమూర్తి, ఉండి మండలం భవానీపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఎం.గోపికృష్ణమూర్తి ఎంపికయ్యారు. ఇక ఎన్ఎఫ్‌టీడబ్ల్యూ అవార్డులకు ఉంగుటూరు మండలం గొల్లగూడెం జడ్పీ హైస్కూలు స్కూల్ అసిస్టెంట్(రిటైర్డు) సోషల్ స్టడీస్ టీచర్ బి.విజయలక్ష్మి, పాలకోడేరు మండలం విస్సాకోడేరు జడ్పీ హైస్కూలు స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ సైన్సు)వి.నాగేశ్వరరావు, ఏలూరు మండలం ప్రత్తికోళ్ల లంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ కె.సునీతదేవి ఎంపికయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల నుంచి అందిన ప్రతిపాదనలపై జిల్లాస్థాయి ఎంపిక కమిటీ పరిశీలన జరిపి చేసిన సిఫార్సుల మేరకు ఎంపికైన వీరందరినీ మంగళవారం విజయవాడలోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి పిలిపించి ఉన్నతాధికారులు ఇంటర్వ్యూలు చేశారు. అవార్డులకు ఎంపికైన టీచర్లను సెప్టెంబరు 5న సీఎం చంద్రబాబు జ్ఞాపిక, దుశ్శాలువాలతో సన్మానిస్తారు. నగదు ప్రోత్సాహక బహుమతి, ప్రశంసాపత్రాలను అందజేస్తారు.

తలాక్‌పై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



విలేకరులతో మాట్లాడుతున్న వర్మ

ఏలూరు ఫైర్‌స్టేషన్ : ట్రిపుల్ తలాక్ రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీ సుకున్న నిర్ణయం హర్షణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. నర్సింహరావుపేటలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల దేశం లోని ముస్లిం మహిళలకు భరోసా ఇచ్చినట్లయిందన్నారు. పెళ్లి బంధం మూడు సార్లు తలాఖ్ అని చెబితే తెగిపోవడం దారుణమన్నారు. దేశం లోని ముస్లిం మేధావులు తమ వైఖరిని మార్చుకోవాలన్నారు. బీజేపీ ముస్లిం మహిళలకు అండగా ఉంటుందన్నారు. ప్రధాని మోదీ ముస్లిం లకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. బీజేపీని పటిష్టపర్చే కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28, 29, 30 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారన్నారు.ఈ నెల 28న గన్నవరం విమానాశ్రయం నుంచి విజయవాడ వరకు భారీ ర్యాలీతో అ మిత్‌షాకు ఘన స్వాగతం పలుకుతామన్నారు. సమావేశంలో జిల్లా ప్ర ధాన కార్యదర్శి కె.సుధాకర కృష్ణ, నగరాధ్యక్షుడు నాగం శివ, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ గణపతిరాజు, ఉపాధ్యక్షులు సి.హెచ్.విక్రం కిషోర్ పాల్గొన్నారు.



పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భాస్కర్

పనులు వేగవంతం కావాలి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ఏలూరు ఫైర్‌స్టేషన్: నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె.భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్‌టీఆర్ జల సిరి-2లో మెట్ట ప్రాంతంలో కేటాయించిన బోరు నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, సెప్టెంబర్ మాసాంతానికి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో చెక్‌డ్యాంలు 169కి గాను ఇంకా 25 చెక్‌డ్యాంలు నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. నీరు-చెట్టు పథకం కింద పెండింగ్ పనులు మందకొడిగా సాగితే ఎలాగని ప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారులు ఇ-ఆఫీస్‌లో తప్పనిసరిగా ప్రతీ ఫైలు పొందుపర్చాలని ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడి వెంకటరమణ, హౌసింగ్ పీడి శ్రీనివాస్, ఇరిగేషన్, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాలు పూర్తి కావాలి

ఏలూరు టూటౌన్: జిల్లాలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ భాస్కర్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భవన నిర్మాణాలకు అనుమతి పత్రాలు ఇచ్చినా ఆర్డర్లు మంజూరైనప్పటికి ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ రోడ్లుకు సంబంధించిన బిల్లులు సంబంధిత కాంట్రాక్టర్లకు త్వరితగతిన అందచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథక పిల్లలకు భోజన ఏర్పాట్లు చేసేందుకు కిచెన్ షెడ్లు నిర్మించేందుకు సర్వశిక్షా అభియాన్ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ మాణిక్యం, ఐసీడీ ఎస్ ఏపీడీ విజయకుమార్, డ్వామా పీడీ వెంకటరమణ, ఇంజనీర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులపై చర్యలు

ఏలూరు సిటీ: ఖరీఫ్ పంటకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ రైతులను సమాయత్తం చేసే విషయంలో విఫలమైన వ్యవసాయాధికారులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ భాస్కర్ హెచ్చరించారు. ప్రాధమికరంగాల ప్రగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అధికారులు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పర్యటించనప్పుడే అనుకున్న ఫలితాలు సాధించవచ్చన్నారు.

పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారాన్ని అందిస్తామని కలెక్టర్ చెప్పారు. జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ఉత్సాహవంతులైన యువతకు ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు సహకరిస్తామని కలెక్టర్ చెప్పారు.

గృహ లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయండి

ఏలూరు సిటీ: ఎన్‌టిఆర్ గృహనిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల తుది జాబితా సెప్టెంబరు 15నాటికి పంపాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రధాన ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ఆదేశించారు. విజయవాడ నుంచి బుధవారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్సులో కలెక్టర్లతో సమీక్షించారు. కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలో లబ్ధిదారుల వివరాలను ఆధార్, రేషన్‌కార్డుకు అనుసంధానం చేసి జాబితా సిద్ధం చేశామని, బోగస్ డేటా తొలగించి నివేదికను వెంటనే పంపుతామని చెప్పారు. ఎటువంటి తప్పులు లేకుండా సరిచూసుకుని పంపాలని ప్రధాన కార్యదర్శి సూచించారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

26 కాసుల బంగారం స్వాధీనం



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు

ఏలూరు క్రైం: తాళాలు వేసిన ఇళ్లతో పాటు ఇంట్లో కుటుంబ సభ్యులు ఉండగానే నేరాలకు పాల్పడుతున్న ఇద్దరిని టూటౌన్ సీఐ జి.మధుబాబు అరెస్టు చేశారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వరావు కేసు వివరాలు తెలిపారు. ఏలూరు సెయింట్ థెరిస్సా స్కూలు సమీపంలోని అపార్టుమెంట్ వాచ్‌మెన్ రూము, దెందులూరు మండలం గాలాయిగూడెం, పలు ప్రాంతాల్లో దొంగతనాలు జరిగాయి. ఈ నేరాలకు పాల్పడిన ఇద్దరు పాత నేరస్తులైన హనుమాన్‌జంక్షన్‌లోని శేరి నరసన్నపాలెంకు చెందిన వల్లూరి సతీష్, ఏలూరు పాముల దిబ్బ ప్రాంతానికి చెందిన దాసరి పేతురును టూటౌన్ సీఐ జి.మధుబాబు పాతబస్టాండ్ వద్ద అరెస్టు చేశారని చెప్పారు. నిందితుల నుంచి సుమారు ఐదు లక్షలు విలువైన 26 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు ఇళ్ళకు తాళాలు వేసి ఊరు వెళ్ళేటప్పుడు తమ విలువైన వస్తువులను బ్యాంకులో భద్రపరచుకోవాలని, లేదంటే ఎల్‌హెచ్‌ఎంఎస్‌కు సమాచారం అందించాలని డీఎస్పీ సూచించారు. సీఐ మధుబాబు మాట్లాడుతూ వస్తువులను భద్రపరచుకోవడం ముందస్తు చర్యని, ఇంట్లో వస్తువులను ఎక్కడపడితే అక్కడ పెడుతుంటారని, దీనివలన నేరస్తులు సులువుగా వాటిని అపహరించుకుపోతున్నారన్నారు. సమావేశంలో టూటౌన్ రైటర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరి సేవలు చిరస్మరణీయం

కలెక్టర్, ఎస్పీ నివాళి



టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఆర్ఎస్ఆర్, సమచార శాఖ ఏడీ

ఏలూరు సిటీ: సైమన్ కమిషన్ బహిష్కరణ ఉద్యమంలో తుపాకీకి ఎదురు నిలిచి కాల్చమని సవాల్ విసిరిన ధీరోధాత్తుడు ప్రకాశం పంతులని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్రప్రజలు ఆయనకు ఆంధ్రకేసరి అనే బిరుదు ఇచ్చి గౌరవించారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో టంగుటూరి ప్ర కాశం పంతుల పాత్ర ఎంతో ఉందని కలెక్టర్ భాస్కర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో

ఏలూరు క్రైం: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయమని, ఆయన అందరికీ ఆదర్శనీయులని ఎస్పీ ఎం.రవిప్రకాష్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్‌వారి తుపాకులకు ఎదురు నిలిచిన ధీశాలి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ప్రకాశం పంతులు ఎంతో కృషి చేశారన్నారు. 1921లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో జనరల్ సెక్రటరీగా పనిచేసి ఆంధ్ర ప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా పనిచేశారని వివరించారు. ఏఆర్ అదనపు ఎస్పీ ఎం.మహేష్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ బి.చంద్రశేఖర్, ఏవో శ్యామలరావు, ఆర్ఐ వెంకట్రావు, పోలీసు సిబ్బంది హాజరయ్యారు.

డీపీఆర్వో కార్యాలయంలో

డీపీఆర్వో కార్యాలయంలో సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.భాస్కరనరసింహ ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాల్లో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భాస్కరనరసింహం మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారని చెప్పారు. 1973లో రెవెన్యూ మంత్రిగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు శ్రీకారం చుట్టారన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బుట్టాయిగూడెం రోడ్డు శాఖ, జంగారెడ్డిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.

స్వాధీనత ప్రకటన

రూల్ 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (స్థిరాస్తుల కొరకు)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుట్టాయిగూడెం రోడ్డు శాఖ, పశ్చిమగోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు**, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క 9వ నిబంధనతో చదివే 13(2)వ విభాగం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు స్వీకరణ తేదీనుండి 60 రోజుల్లోగా ఈ దిగువ నోటీసులలో తెలిపిన మొత్తంను చెల్లించవలసినదిగా ఈ క్రింద ఉదహరించిన ఋణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసులు జారీ చేయడమైనది.

నెం.	ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు అకౌంట్ నెంబరు	తనఖాపుంచబడిన స్థిరాస్తుల యొక్క వివరములు	స్వాధీనత మరియు డిమాండ్‌నోటీసు మరియు ఇతర వివరములు
1	**ఋణగ్రహీత : శ్రీమతి కుంజ వెంకాయమ్మ, భర్త : కె. వెంకట స్వామి,** కోయరాజమండ్రి గ్రామం, జంగారెడ్డి గూడెం, ప॥గో॥ జిల్లా. **హామీదారు : శ్రీమతి కొర్ర శాంతకుమారి, భర్త : కె. సీతయ్య,** మర్రిగూడెం గ్రామం, జంగారెడ్డి గూడెం, ప॥గో॥ జిల్లా. **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం : 62145820937**	పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం గ్రామం మరియు మండలంలోని దగ్గరి డో.నెం.1-67, తేది 17-07-2010నాటి డాక్యుమెంట్ నెం.4404/2010లోని లేక ఆర్.యస్.నెం.124/2లోని, 200 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.డి-13 యొక్క యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.డి-10 స్థలం; **దక్షిణం :** 50' గుడిపూరి వెంకట సత్యనారాయణ యొక్క ప్లాట్ నెం.డి-12; **పడమర :** 33అ॥ వెడల్పు గల రోడ్డు 36'; **ఉత్తరం :** 50' కొవ్వాసు చంద్రారావు యొక్క ప్లాట్ నెం.డి-14.	డిమాండ్ నోటీసు తేది : **12-06-2017** స్వాధీనత నోటీసు తేది : **18-08-2017** **బకాయి : ది.03-06-2017 నాటికి రూ.14,08,963/-** మరియు ది.03-06-2017 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥
2	**ఋణగ్రహీత : శ్రీ అన్నదేవర సి.వి.వి.వి.యస్.యస్. కుమార్, తండ్రి : ఎ. సత్యనారాయణ,** డో.నెం.16-302, అశ్వారావుపేట రోడ్డు, జంగారెడ్డి గూడెం, ప॥గో॥ జిల్లా. **హామీదారు : శ్రీ కోనూరి శివ రామ ప్రసాద్, తండ్రి : కె. సత్యనారాయణ రాజు,** కన్నాపురం గ్రామం, కొయ్యలగూడెం మండలం. **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం : 62162376262**	**షెడ్యూల్ - ఎ ఆస్తి :** పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం మరియు గ్రామంలోని ఆర్.యస్.నెం.125/4నందు గల మొత్తం 400 చ॥గ॥ మొత్తం భూమిలోని అవిభాజిత 36.3 చ॥గ॥ విస్తీర్ణము గల **"కాత్యాయని టవర్స్ అపార్ట్‌మెంట్"** నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.ఎ-5 యొక్క స్థలం 72అ., 5/1; **దక్షిణం :** 33అ. వెడల్పు గల రోడ్డు 50అ.; **పడమర :** 33అ. వెడల్పు గల రోడ్డు 50అ.; **ఉత్తరం :** నల్లమల అమర్‌నాథ్ యొక్క ప్లాట్ నెం.ఎ-19/1 యొక్క స్థలం 50అ. **షెడ్యూల్ - బి ఆస్తి :** పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం మరియు గ్రామంలోని దగ్గరి డో.నెం.1-1-141, తేది. 06-09-2010 డాక్యుమెంట్ నెం.5465/2010 లోని ఆర్.యస్.నెం.125/4 నందు గల మొత్తం 400 చ॥గ॥ భూమిలోని అవిభాజిత భాగము 36.3 చ॥గ॥ విస్తీర్ణము గల **"కాత్యాయని టవర్స్ అపార్ట్‌మెంట్"** మొదటి అంతస్థు నందలి 736 చ॥అ॥ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.06 నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** కారిడార్; **దక్షిణం :** ఉమ్మడి కారిడార్; **పడమర :** శూన్యాకాశము; **ఉత్తరం :** శూన్యాకాశము.	డిమాండ్ నోటీసు తేది : **12-06-2017** స్వాధీనత నోటీసు తేది : **18-08-2017** **బకాయి : ది.03-06-2017 నాటికి రూ.8,48,218/-** మరియు ది.04-06-2017 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥
3	**ఋణగ్రహీత : శ్రీ బొల్లిన రామకోటేశ్వర రావు, తండ్రి : బి. సత్యనారాయణ,** ఫ్లాట్ నెం.07, 2వ అంతస్తు, రఘు టవర్స్, జంగారెడ్డిగూడెం, ప॥గో॥ జిల్లా. **హామీదారు : శ్రీ మండవ నాగేశ్వర రావు, తండ్రి : యం. వెంకటరావు,** ఫ్లాట్ నెం.ఏ1, లక్ష్మీ హోమ్స్ అపార్ట్‌మెంట్, జంగారెడ్డి గూడెం. **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం : 62152620429**	**షెడ్యూల్ - ఎ ఆస్తి :** పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం మరియు గ్రామంలోని ఆర్.యస్.నెం.290/2నందు గల మొత్తం 860 చ॥గ॥ మొత్తం భూమిలోని అవిభాజిత 52.44 చ॥గ॥ విస్తీర్ణము గల **"స్నేహ టవర్స్ అపార్ట్‌మెంట్"** నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** నున్న చైతన్య మరియు ఇతరుల యొక్క స్థలం; **దక్షిణం :** కొచ్చర్లకోట రాజగోపాల రావు & ఇతరులు; **పడమర :** పంచాయతి రోడ్డు; **ఉత్తరం :** మంచి సూర్య చంద్రరావు. **షెడ్యూల్ - బి ఆస్తి :** పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం మరియు గ్రామంలోని దగ్గరి డో.నెం.15-86, తేది. 15-04-2006 డాక్యుమెంట్ నెం.1996/2006 లోని ఆర్.యస్.నెం.290/2 నందు గల అవిభాజిత భాగము 52.44 చ॥గ॥ విస్తీర్ణము గల **"స్నేహ టవర్స్ అపార్ట్‌మెంట్"** గ్రౌండ్ ఫ్లోర్ నందలి 960 చ॥అ॥ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.01 నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.2 & 3; **దక్షిణం :** స్నేహ అపార్ట్‌మెంట్ యొక్క స్థలం; **పడమర :** షాప్ నెం.2,3,4,5 & ఫ్లాట్ నెం.1 మధ్యన గల ఉమ్మడి గోడ; **ఉత్తరం :** ఉమ్మడి ఏరియా.	డిమాండ్ నోటీసు తేది : **02-06-2017** స్వాధీనత నోటీసు తేది : **18-08-2017** **బకాయి : ది.02-06-2017 నాటికి రూ.9,07,775/-** మరియు ది.03-06-2017 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥
4	**ఋణగ్రహీత : శ్రీ పుయికె వీరరాజు, తండ్రి : వి. మల్లప్ప,** అంకన్నగూడెం పోస్ట్, జీలుగుమిల్లి మం॥ ప॥గో॥ జిల్లా. **హామీదారు : శ్రీ సోయం రామారావు, తండ్రి : యస్. యెల్లప్ప,** అంకన్నగూడెం పోస్టు, జీలుగుమిల్లి మండలం. **హౌసింగ్ లోన్ అకౌంట్ నెం : 62124388955**	**షెడ్యూల్ - ఎ ఆస్తి :** పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం మరియు గ్రామంలోని ఆర్.యస్.నెం.461/4, 461/5 నందు గల మొత్తం 533.33 చ॥గ॥ మొత్తం భూమిలోని అవిభాజిత 29.62 చ॥గ॥ విస్తీర్ణము గల **"అను టవర్స్ అపార్ట్‌మెంట్"** నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** గంగు సుబ్బారెడ్డి యొక్క స్థలం; **దక్షిణం :** పంచాయితి రోడ్డు; **పడమర :** పంచాయితి రోడ్డు; **ఉత్తరం :** మహమద్ బీబీ మునీషా యొక్క స్థలం. **షెడ్యూల్ - బి ఆస్తి :** పశ్చిమగోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం మరియు గ్రామంలోని దగ్గరి డో.నెం.15-86, తేది. 01-02-2010 డాక్యుమెంట్ నెం.821/2010 లోని ఆర్.యస్.నెం.461/4, 461/5 నందు గల అవిభాజిత భాగము 29.62 చ॥గ॥ విస్తీర్ణము గల **"అను టవర్స్ అపార్ట్‌మెంట్"** గ్రౌండ్ ఫ్లోర్ నందలి 760 చ॥అ॥ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.జి-3 నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** గంగు సుబ్బారెడ్డి యొక్క స్థలం; **దక్షిణం :** పంచాయతి రోడ్డు; **పడమర :** మెట్లు మరియు కారిడార్; **ఉత్తరం :** ఫ్లాట్ నెం.జి-3 మరియు ఫ్లాట్ నెం.జి-4 మధ్యన గల ఉమ్మడి గోడ.	డిమాండ్ నోటీసు తేది : **10-06-2017** స్వాధీనత నోటీసు తేది : **18-08-2017** **బకాయి : ది.01-06-2017 నాటికి రూ.10,66,467/-** మరియు ది.02-06-2017 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ, అనుకోకుండా సంభవించు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొ॥

పై మొత్తంను తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు విఫలమైనందున 8వ నిబంధనతో చదివే సదరు చట్టం యొక్క 13(4) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ పైన పేర్కొన్న ఆస్తులను అనగా బ్యాంకుకు తనఖా వుంచబడిన ఆస్తులను దిగువ సంతకందారుడు పైన పేర్కొన్న తేదీలలో **స్వాధీనత చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు/ హామీదారులకు / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది.

పై ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుట్టాయిగూడెం రోడ్డు శాఖ, జంగారెడ్డిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా యొక్క** ఛార్జీకి అనగా పైన నోటీసులలో తెలిపిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం ముందు చెప్పిన మొత్తానికి తదుపరి జమకూడు వడ్డీ అనుకోకుండా సంభవించు ఖర్చులు, కాస్ట్‌లు, ఛార్జీలు మొదలగువాటికి లోబడి వుంటాయని ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం : బుట్టాయిగూడెం రోడ్డు శాఖ, జంగారెడ్డిగూడెం, తేది : 23-08-2017

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిత్యావసరాల ధరలు నియంత్రించాలి

ఏలూరు రూరల్: నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ ధరల భారంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ఒకపక్క ఆందోళన చెందుతుంటే మరోపక్క మార్కెట్‌లో నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు పెరిగి ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉల్లి ధర విపరీతంగా పెరిగిందని, మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ధరలను నియంత్రించాలని, కల్తీ సరుకులు తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

స్వదేశాగమనము/విదేశీయానం, వివాహ వార్షికోత్సవం, షష్టిపూర్తి, నోటీసులు, శ్రద్ధాంజలి ప్రకటనల కోసం సంప్రదించండి.
9985422203

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985411557

చవితి పందిర్లు సిద్ధం

ఉత్సవాలకు ఏర్పాట్లు



చవితి ఉత్సవాలకు సిద్ధం చేసిన గణపతి ప్రతిమలు

ఏలూరు రూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాలకు పల్లెలు ముస్తాబవుతున్నాయి. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు. విద్యావంతులు, సామాజిక వేత్తలు, స్వచ్ఛంద సంస్థలు మట్టి విగ్రహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

వాడవాడలా పందిర్లు

వినాయకచవతి పర్వదినం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాలు వేడుకలకు సన్నద్ధమవుతున్నాయి. గ్రామగ్రామాన పందిళ్ళు వేసి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే రంగురంగుల విద్యుద్దీకరణ కూడా చేపట్టారు. ఇప్పటికే కొంతమంది విగ్రహాలను కొనుగోలు చేసి తమ గ్రామాలకు తీసుకువస్తున్నారు. 24 గంటల్లో వినాయకచవితి పర్వదినం సందడి కానవస్తుంది.

విగ్రహాల పంపిణీ

మండలంలో పలు గ్రామాల్లో స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మట్టి వినాయక ప్రమతిలను తయారు చేసి పంపిణీ చేస్తున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందు మట్టి విగ్రహాలను పూజించమంటూ కార్యక్రమాలు చేపడుతున్నారు. మట్టి విగ్రహాలనే వాడండంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.



నగరంలో ఏర్పాటు చేస్తున్న చవితి పందిరి

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్క నాటుతున్న ఏడీఎంవో సురేష్‌కుమార్

ఏలూరు క్రైం: మానవ మనుగడ కొనసాగాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని రైల్వే శాఖ ఏడీఎంవో సురేష్‌కుమార్ అన్నారు. రైల్వేశాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఆయా ప్రాంతాల్లో మొక్కలను నాటారు. మానవ మనుగడ కొనసాగాలంటే ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఈ భూమిపై మానవుడు జీవించడం కష్టమే అవుతుందని, వినాసనానికి దారితీస్తుందన్నారు. తాము ఉద్యోగి నిర్వహణలో ఎన్నో ఒత్తిళ్లలో ఉన్నప్పటికి సమాజ శ్రేయస్సు బాధ్యతగా రైల్వేశాఖలో అందరికీ ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలనే ఆలోచనతోపాటు పరిసరాల పరిశుభ్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనిలో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఎం.నానాజీ, ఇన్‌చార్జి స్టేషన్ మేనేజర్ కామేశ్వరరావు, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఉమాశంకర్, పార్సిల్ సూపర్‌వైజర్ షేక్ మీర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో జీవించాలి

ఏలూరుక్రైం : ఖైదీలు సత్ప్రవర్తనతో జీవించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ అన్నారు. ఏలూరులోని జిల్లా జైలును బుధవారం ఆమె తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలు బెయిల్ కోసం న్యాయవాదులను పెట్టుకోలేని స్థితిలో ఉంటే న్యాయ సేవాధికార సంస్థే న్యాయ సహాయం అందిస్తుందన్నారు. ఖైదీలకు వడ్డిస్తున్న భోజనాలను ఆమె రుచి చూశారు. మహిళా ఖైదీల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ బి.చంద్రశేఖర్, లోక్ అదాలత్ న్యాయవాదులు కూనా కృష్ణారావు పాల్గొన్నారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ

ఏలూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ రుణ దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. అధిక సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. కమిటీ చైర్మన్, ఎంపీపీ మోరు హైమావతి, చాటపర్రు కెనరాబ్యాంకు అధికారులు, కమిటీ సభ్యులు, ఎంపిటిసి ఆళ్ళ మోహన్‌రావు, నేతల రవి, మోరు సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా మురళీ గంగాధర్

ఏలూరు ఎంపీడీవోగా ఎన్.మురళీగంగాధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భీమవరం ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న ఆయన ఏలూరు ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. ఆయనను ఏలూరు ఎంపీపీ మోరు హైమావతి, పలువురు ఎంపీటీసీ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

ఎరువుల వాడకంలో జాగ్రత్తలు పాటించాలి



చంద్రన్న రైతు క్షేత్రంలో పాల్గొన్న మండల వ్యవసాయాధికారి

ఏలూరు రూరల్: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతులు ఎరువుల యాజమాన్యంలో కొద్దిపాటి మార్పులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.కుసుమ సూచించారు. మండలంలోని చొదిమెళ్ళ, చాటపర్రు తదితర ప్రాంతాల్లో చంద్రన్న రైతు క్షేత్రాలను బుధవారం ఆమె పరిశీలించారు. ఆఖరి దమ్ములో భాస్వరాన్ని వినియోగించాలన్నారు. వేరు అభివృద్ధి చెంది సరైన సమయంలో కంకినిచ్చి పిలకలను ఇస్తాయన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించారు. పది హెక్టార్లకు సంబంధించి రైతులకు ఎరువులు, పురుగు మందులను అందించారు. సర్పంచ్‌లు తాళం ప్రమీలాదేవి, కె.భాగ్యశ్రీ, మండల వ్యవసాయ శాఖ ఏఈవోలు, ఏపీవోలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు ఫైర్‌స్టేషన్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శాంతినగర్, కట్టా సుబ్బారావుతోట, కలెక్టరేట్, ఎస్పీ బంగ్లా, సిఆర్ రెడ్డి కాలేజీ, ఫింగులదిబ్బ, శాతవాహననగర్ పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు డిఇ కె.నాగేశ్వరరావు తెలిపారు.

ఉద్యోగి స్వరం



ఉపాధ్యాయుల పీఆర్‌సీ బకాయి విడుదల చేయాలి

పి.శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యాయుడు

ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు చేయాలి. గతంలో రద్దు చేసిన అర్ధ జీతపు సెలవును హెచ్‌పిఎల్ తిరిగి పునరుద్ధరించి జడ్పీ, మండల పరిషత్, ఎయిడెడ్ టీచర్లకు కూడా వర్తింపజేయాలి. పీఆర్సీ బకాయిల విడుదలలో జాప్యాన్ని నివారించాలి. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలి. సెప్టెంబర్ 1న విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్‌కు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలి.

● ఏలూరు రూరల్

ఎక్సైజ్ దాడులు: ఒకరి అరెస్ట్

ఏలూరు క్రైం: తూర్పువిప్పర్రుకు చెందిన చిడిపి శ్రీనివాస్ అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా ఎక్సైజ్ అధికారులు దాడి చేసి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అతడిని అరెస్టు చేశారు. నరసాపురం ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలోని కొంతేరులో సాయి వైన్స్ ఎ4 షాపు నిర్వాహకులు సమయపాలన పాటించకపోవడంతో వారిపై కేసు నమోదు చేశారు.

26న మండల పరిషత్ సమావేశం

ఏలూరు రూరల్: మండల పరిషత్ సమావేశం ఈనెల 26న నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో మురళీ గంగాధర్ బుధవారం తెలిపారు. ఎంపీపీ మోరు హైమావతి అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

వృత్తిదారులకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి

ఏలూరు టూటౌన్: చేతి వృత్తిదారులకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని సమన్వయకమిటీ జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ కార్యాలయంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సమావేశం బుధవారం జరిగింది. వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ చేతి వృత్తిదారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని వృత్తులు కనుమరుగవుతున్నాయని, వృత్తిదారులు ఉపాధి కోల్పోయి వీధినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత రంగంలో చేనేత మగ్గంపై తయారు కావాల్సిన వస్త్రాలు, పవర్‌లూమ్ మిల్లులపై తయారు కావడం వలన చేనేత రంగం తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. దీంతో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో చిలపల నూలుపై ఐదు శాతం జీఎస్టీ విధించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం వ్యాపారాన్ని విపరీతంగా పెంచి, బెల్టు షాపులను పెట్టించి గీత వృత్తిని ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. రజక, క్షౌర సేవా వృత్తులు యాంత్రీకరణ వలన ఆదాయం కోల్పోతున్నాయన్నారు. గ్రామాల్లో పెత్తందారులచేత అవమానాలకు చేతివృత్తిదారులు గురవుతున్నారన్నారు. వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 11న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. పత్తిపాటి రామకృష్ణ, టి.సత్యనారాయణ, బి.వెంకటేశ్వరరావు,రంగారావు, డి.ఎన్.చంద్రరావు, కె.నాగరాజు, టి.శ్రీనివాసరావు, మధు, పెద్దిరాజు, మేకా శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమంలో ప్రవేశం

ఏలూరు ఫైర్‌స్టేషన్: కాకినాడ ప్రభుత్వ అంధుల ఆశ్రమంలో ప్రవేశానికి అంధ స్త్రీ, పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వి.ప్రసాదరావు తెలిపారు. దరఖాస్తుదారులు తల్లిదండ్రులులేని నిరుపేద అనాధలై ఉండాలన్నారు. ఉచిత భోజన, వసతి సౌకర్యాలు అందిస్తామన్నారు. ఇంటర్మీడియట్, ఆపై విద్యాభ్యాసం చేసే వారు ఆయా విద్యా సంస్థల నుంచి స్టడీ సర్టిఫికెట్ తేవాలన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కాకినాడ కార్యాలయంలో గాని, 0884-2352302, 9000013611 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

కాకినాడలో అంబికా కృష్ణ ప్రచారం

ఏలూరు రూరల్: కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 31వ డివిజన్ టీడీపీ అభ్యర్థి బాదం బాలకృష్ణ విజయం కాంక్షిస్తూ ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ విస్తృత ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భారీ ర్యాలీ, తీన్‌మార్ డప్పులతో ప్రచారం నిర్వహించారు. అంబికా కృష్ణ వెంట మైనార్టీ నాయకులు ఎం.డి.ఇక్బాల్ ఉన్నారు.

కాపు, తెలగ వివాహ పరిచయ వేదిక

ఏలూరు ఫైర్‌స్టేషన్: కాపు, తెలగ వివాహ పరిచయ వేదిక ఈనెల 27న పడమరవీధి గాంధీ మైదానంలో నిర్వహించనున్నట్టు అసోసియేషన్ సెక్రటరీ ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. కాపు కులస్తులందరూ పాల్గొనాలన్నారు. తల్లిదండ్రులు వధూవరుల బయోడేటాలతో హాజరుకావాలన్నారు. వివరాలకు అసోసియేషన్ అధ్యక్షులు జె.సింహాద్రిరావు, 9985284124లో సంప్రదించాలని కోరారు.

డీవైఎఫ్‌ఐ కృషి అభినందనీయం

ఏలూరు టూటౌన్: యువతను చైతన్యపరచడానికి డీవైఎఫ్‌ఐ కృషిని ఎమ్మెల్సీ రాము సూర్యారావు కొనియాడారు. డీవైఎఫ్‌ఐ జిల్లా 16వ మహాసభలు సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఏలూరులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. యువల సమస్యలపై పోరాటాలు చేయడంలో డివైఎఫ్‌ఐ పాత్ర మరువలేనిదన్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో బుధవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	44-00
వంగ	24-00
బెండ	20-00
మిర్చి	20-00
కాకర	16-00
బీర	20-00
క్యాబేజి	20-00
క్యారెట్	32-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	12-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	34-00
గోరుచిక్కుడు	22-00
చామదుంపలు	32-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	22-00
బీట్‌రూట్	28-00
కీరదోస	24-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	72-00
పెసరపప్పు	74-00
చింతపండు	100-00
ఆయిల్	60-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	ఆనందోబ్రహ్మ
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం



ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేస్తున్న మేయర్



శ్రీశ్రీ విద్యాసంస్థల్లో టంగుటూరి చిత్రపటం వద్ద నివాళి



ప్రకాశం విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేధావి.. సాహసి.. ప్రకాశం పంతులు

ఘన నివాళి

ఏలూరు రూరల్: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయాలను సాకారం చేద్దామని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఆముదాల అప్పలస్వామి గుడి వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద బుధవారం 146వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేయర్ నూర్జహాన్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ నేటి యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. ప్రకాశం పంతులు సైమన్ కమిషన్‌కు ఎదురు నిలబడ్డ గొప్ప ధైర్యశాలి అని కొనియాడారు. ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. కమిషనర్ సాయిశ్రీకాంత్, డిప్యూటీ కమిషనర్ రాంబాబు, ఎస్.ఎస్.రాఘవ, కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు, చోడే వెంకటరత్నం, గుడివాడ రామచంద్రకిషోర్, కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి, బుట్టి రత్నం, పి.పార్థసారధి, కోమర్తి గోపి పాల్గొన్నారు. తొలుత శర్వాణి పాఠశాల విద్యార్థులు ప్రకాశం పంతులు జీవిత చరిత్రను తెలుపుతూ ప్రదర్శించిన నాటకం ఆకట్టుకుంది.

ధీశాలి

స్వయంకృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మేధావి, సాహసి టంగుటూరి ప్రకాశం పంతులని పలువురు కాంగ్రెస్ నేతలు కొనియాడారు. ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలను బుధవారం స్థానిక డీసీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమం సమయంలో రండిరా.. కాల్చుకోండిరా అంటూ గుండెలెక్కుపెట్టిన ధీశాలి ప్రకాశం పంతులని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి ఏవీఎస్.పద్మరాజు, గొరిపర్తి వెంకటేశ్వరరావు, గొల్లా జోగిరాజు, మోదుగు కృష్ణారావు, దారం బాబూరావు, మల్లికార్జునరావు, డీసీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో..

ఏలూరు అర్బన్: టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలను బుధవారం నగరంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. టంగుటూరి జీవిత విశేషాలను, త్యాగనిరతిని విద్యార్థులకు వివరించారు. శ్రీశ్రీ విద్యా సంస్థల్లో జరిగిన కార్యక్రమంలో ఎంబిఎస్ శర్మ మాట్లాడారు.

దక్షిణపువీధిలోని ఇండో-ఇంగ్లీషు స్కూలు ప్రాంగణంలో నిర్వహించిన టంగుటూరి జయంతి వేడుకల్లో అల్లూరి వేంకట నరసింహరాజు, సుభద్రాదేవి, ఇబివి ప్రసాద్ పాల్గొన్నారు.

సీఆర్ రెడ్డి కళాశాల ఎడ్యుకేషన్ కమిటీ, జాతీయ సేవాపథకం, రెడ్‌రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పీసీ.స్వరూప్, ఎం.విన్సెంట్‌పాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇమ్మానియేలు, కేవీఎస్‌పీబీ.ఆచార్య, రాజారావు, ఎం.గురుప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న మేయర్ నూర్జహాన్



మట్టి ప్రతిమలు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఆర్ఎస్ఆర్

వినాయకుడి మట్టి ప్రతిమలను పూజించండి

ఏలూరు రూరల్: వినాయకచవితికి మట్టి ప్రతిమలను పూజించాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పేర్కొన్నారు. కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన గణేష్ ప్రతిమలను ఇంటింటికి ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. గణేష్ మట్టి ప్రతిమను మేయర్‌కు అందించారు. రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమల వలన నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. మట్టి ప్రతిమతో పసుపు, కుంకుమలను వినియోగించి ఆకర్షణీయంగా వినాయకుని ప్రతిమలను తయారు చేసి వాడుకోవడం ఆరోగ్యానికి మంచిదన్నారు. పెదబాబు, చోడే వెంకటరత్నం, బుట్టి రత్నం, కె.వేణుగోపాలరావు, పి.టి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో చవితి సందడి

ఏలూరు అర్బన్: శాంతినగర్, గీతాభవన్ వద్ద శ్రీభారతి స్కూలులో బుధవారం వినాయక చవితి పండుగ నిర్వహించారు. తోరణాలు, వివిధ పిండి పదార్థాలను తయారుచేసి పండుగ నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు ర్యాలీ ప్రారంభించి మట్టి విగ్రహాలను పూజించాలసి సూచించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ మైలవరపు గురుశర్మ, గుడివాడ రామచంద్రకిషోర్, కోలా భాస్కరరావు, అన్నపనేని రవికుమార్, ఎంఎస్ రెడ్డి, గీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

శ్రీరామ్‌నగర్‌లోని శ్రీశ్రీ పబ్లిక్ స్కూలులో బుధవారం విద్యార్థులు వినాయక చవితి ర్యాలీ నిర్వహించారు. మట్టి విగ్రహాల ప్రాధాన్యతను నినాదాల రూపంలో తెలియజేశారు. ఎంబీఎస్ శర్మ, బి.పద్మావతి, ఏవిఎన్ మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌పేటలోని భాష్యం హైస్కూలు విద్యార్థులు గణేష్ ప్రతిమలను తయారుచేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాస్, ఎస్.కవితారాజేశ్వరి పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లైబ్రరీ ఉద్యోగులు

టంగుటూరి సేవలు మరువలేనివి

ఏలూరు టూటౌన్: భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రకాశం పంతులు నిర్వహించిన పాత్ర మరువలేనిదని బీజేపీ నాయకుడు నెరుసు నెలరాజు అన్నారు. అగ్రహారంలోని బాలల శాఖా గ్రంథాలయంలో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. బ్రిటిష్ వారి తూటాలకు ఎదురొడ్డి నిలిచి ఎంతో సాహసాన్ని ప్రదర్శించారన్నారు. పి.గోపీనాథ్, ఎండి.అస్లాంబాషా, కామేశ్వరరావు, త్రినాథ్, ఐ.ప్రసాద్, బి.రాము, దుర్గాప్రసాద్, జె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే వాడండి

ఏలూరు టూటౌన్: వినాయక విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులు వాడడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని సిద్ధార్థ విద్యాలయ పాఠశాల ప్రధానాచార్యులు పి.సత్యచంద్రన్ అన్నారు. తంగెళ్ళమూడి సిద్ధార్థ విద్యాలయంలో మట్టి వినాయకుని ప్రతిమల ప్రదర్శన జరిగింది. విద్యార్థులు మట్టి వినాయకుని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడదామని నినాదాలు చేశారు. కోనేరు సురేష్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యోగ నైపుణ్యాలు వివరిస్తున్న సాఫ్ట్‌స్కిల్ ట్రైనర్ షీలాబెన్

ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ

ఏలూరు అర్బన్: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సీఆర్ రెడ్డి కళాశాల కెరీర్‌గైడెన్స్ ప్లేస్‌మెంట్ సెల్ తరపున డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏపీఎస్ఎస్‌డీసీ ఉభయగోదావరి జిల్లాల మేనేజర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ డిగ్రీ తర్వాత ఉద్యోగం సాధించడానికి విద్యార్థులు నైపుణ్యం సంపాదించుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ యుఎస్ రామ్‌ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎ.వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. కెరీర్ గైడెన్స్ కన్వీనర్ ఫణికుమార్, కోకన్వీనర్ రాజారావు, ఐక్యుఏసి కన్వీనర్ పీసీ స్వరూప్, టెక్నికల్ ఆఫీసర్ జివైస్వామి, సాఫ్ట్‌స్కిల్ ట్రైనర్లు షీలాబెన్, బ్యూలా పాల్గొన్నారు.

చీటింగ్ కేసు నమోదు

ఏలూరు క్రైం: బ్యాంకు ఖాతా నుంచి తన అనుమతి లేకుండా సొమ్ము బదిలీ కావడంపై బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. లక్ష్మీవారపుపేటకు చెందిన రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ డిజిఎం మందపాటి ఏసునాదం బ్యాంకు అకౌంట్ నుంచి 3,21,517 రూపాయలు నగదు వేరే ఖాతాకు బదిలీ అయింది. డెబిట్ కార్డు ద్వారా బదిలీ జరిగినట్టు గుర్తించారు. ఎస్పీ ఎం.రవిప్రకాష్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు త్రీటౌన్ పోలీసులు బుధవారం రాత్రి ఆన్‌లైన్ మోసం జరిగినట్టు గుర్తించి చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	34	25
భీమవరం	33	26
తణుకు	36	25
తాడేపల్లిగూడెం	36	25
నరసాపురం	32	26
పాలకొల్లు	33	25
నిడదవోలు	36	25
కొవ్వూరు	36	26
జంగారెడ్డిగూడెం	36	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)	
టీటీడీ సదనం	12
రాణి చిన్నయమ్మారావు సదనం	26
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	5
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పారాయ సదనం	102
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు	
ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	99.00
విత్ స్కిన్	139.00
స్కిన్ లెస్	163.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)	
24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 29,704
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 27,320
వెండి (కేజీ)	: 41,120

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)	
	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

ప్రత్యామ్నాయాల వైపు పాడిరైతులు..

రికార్డు స్థాయిలో ఉలవల ధర - ఎండుగడ్డికి కొరత - ఫలితమివ్వని పథకాలు - తగ్గిపోతున్న పాడి

పాలకొల్లు : పశుగ్రాసం ధరలు అటకెక్కాయి. పశువుల కు దాణాగా పెట్టే ఉలవలు ధర కిలో రూ. 75కు చేరింది. ఇది ఆల్‌టైం రికార్డు.. రెండేళ్ళ క్రితం రూ. 18 ఉన్న ఉలవల ధర ఇప్పుడు మూడు రెట్లు పెరిగింది. పంట దిగుబడి తగ్గడమే కారణమని వర్తకులు పేర్కొంటున్నప్పటికీ బ్లాక్ మార్కెట్‌కి ఉలవల నిలువలు తరలిపోయాయనేది సమాచారం. రిటైల్ కిరణా షాపుల్లో రోజుకి క్వింటాలు ఉలవలు గతంలో విక్రయించేవారు.. ప్రస్తుతం 50 కిలోల ఉలవలు నెలపొడవునా విక్రయిస్తున్నామని రిటైల్ కిరణా వర్తకులు చెబుతున్నారు. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు ధరలతో పోటీ పడుతున్న ఉలవలు వినియోగాన్ని రైతులు 90శాతం తగ్గించేశారు. ఇతర దాణాలపై ఆధారపడిన పశుపోషకులు ఉలవలకు వీడ్కోలు చెప్పారు. చాదస్తంగా కొనుగోలు చేసే రైతులు ఇంకా కొంత మంది ఉండటంతో ఉలవల ధరలను పెంచుకుంటూ వెళ్తున్నారు. సాధారణంగా చూడు కట్టిన ఆవులు, గేదెలకు, ఈనిన తరువాత రెండు నెలలు పాటు ఉలవలను దాణాతో కలిపి పెడతారు. పశుగ్రాసంలో ఉలవలు వేయనంత మాత్రాన నష్టమేమిలేదని పశువైద్యులు పేర్కొనడంతో ఇప్పుడిప్పుడే రైతులు ఉలవల వినియోగాన్ని తగ్గిస్తున్నారు. ఉలవల అంత డిమాండ్ లేనప్పటికీ మిగిలిన దాణాల ఖరీదు మోత మోగిస్తున్నాయి. వేరుశనగ చెక్క కిలో రూ.38, గంట్లు కిలో రూ.20, జొన్నలు కిలో రూ.22, నువ్వు చెక్క కిలో రూ.55, చోళ్లు కిలో రూ.45, తవుడు కిలో రూ.18, దూగర కిలో రూ.10, చిట్టు కిలో రూ.12లకు విక్రయిస్తున్నారు. వరి కోతలను యంత్రాలతో చేపట్టడం వల్ల ఎండుగడ్డికి కొరత ఏర్పడింది. జిల్లాలో సాగు విస్తీర్ణం పెరగడంతో మైదాన ప్రాంతాలు తగ్గి పచ్చగడ్డికి కొరత ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం పశుగ్రాసానికి ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ ఫలితం కనిపించడం లేదు.



ఫలితం ఇవ్వని పథకం : జిల్లాలో ఊరూరా పశుగ్రాసం పెంపకం పథకం పెద్దగా ఫలితం ఇవ్వలేదు. ఎకరం విస్తీర్ణంలో పచ్చగడ్డి పెంచి, ఏడాదిలో 10 సార్లు కోత కోసుకునేలా ప్రణాళిక తయారుచేసి రూ.25 వేలు వెచ్చించడానికి ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ ఆచరణలో పెద్దగా ఫలితం ఇవ్వనట్టు తెలుస్తోంది.

తగ్గిన పశుసంపద : గతంలో ప్రతి రైతు ఇంటా పాడి పశువులు కనిపించేవి. ఇప్పుడు పదింట ఒక వంతుకి పశుపోషణ తగ్గిపోయింది. గ్రామీణులు సైతం ప్యాకెట్ పాల కోసం ఆధారపడుతున్నారు. గతంలో అత్యవసరంగా పాలు కావాలంటే పట్టణ వాసులు పక్కనే ఉన్న గ్రామాలకు వెళ్ళి తెచ్చుకునేవారు. ఇప్పుడు గ్రామీణులు పట్టణానికి వచ్చి పాలు కొనుగోలు చేసుకుంటున్నారు.

మద్యం షాపును తొలగించండి

నరసాపురంలో ముస్లింల ఆందోళన

నరసాపురం టౌన్ : పట్టణంలోని పీచుపాలెం చేపల మసీదు సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలంటూ బుధవారం ముస్లింలు ఆందోళన చేపట్టారు. ముందుగా అంజుమన్ భవనం దగ్గర నుంచి ఎమ్మెల్యే మాధవనాయుడు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. టీడీపీ పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఎండీ మౌలాలీ అధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో ముస్లిం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే లేకపోవడంతో కార్యాలయంలో ఉన్న బందారు ప్రతాప్ నాయుడికి వినతిపత్రం అందించారు. సుమారు గంట పాటు ఆందోళన చేపట్టడంతో రోడ్డుపై ట్రాఫిక్ నిలిచిపోయింది.



నరసాపురంలో ధర్నా చేస్తున్న ముస్లింలు

భీమవరంలో : భీమవరం పట్టణంలోని గునుపూడి వెళ్లే రహదారిలో నాచువారి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మూడు మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలంటూ ఆ ప్రాంత మహిళలు పెద్దఎత్తున బుధవారం ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.

ప్రైవేటు విద్యాసంస్థలపై దాడులు గర్హనీయం

ఏలూరు అర్బన్ : ప్రైవేటు విద్యాసంస్థల ఆస్తులపైన, యాజమాన్యాలపైన, సిబ్బందిపైన విద్యార్థిసంఘాలు దౌర్జన్యాలు చేయడాన్ని నిరసిస్తూ గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(అప్స్మా) ఏలూరు జోన్ అధ్యక్షుడు ఎం.ఎస్.శ్రీకాంత్ తెలిపారు. విద్యాసంస్థలను దౌర్జన్యంగా బంద్ చేయించడం, చందాల రూపంలో బలవంతపు వసూళ్లు చేయడం, విద్యాసంస్థల యాజమాన్యాలపై, ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు చేపట్టడం, పాఠశాల ఆస్తులకు నష్టం కలిగించడం వంటి చర్యలు.. వివిధ సంఘాల ముసుగులో అసాంఘిక శక్తులు ప్రైవేటు విద్యాసంస్థలను భయాందోళనకు గురిచేస్తున్నాయని అన్నారు. ఇటీవల కర్నూలులో విద్యాసంస్థల యజమానులపై విద్యార్థిసంఘాలు చేసిన దాడి అటువంటిదేనన్నారు. ఇటువంటి అసాంఘిక శక్తులను ఎదుర్కొనేందుకు విద్యాసంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులను, అధికారులను కోరి వినతిపత్రాలను అందజేసేందుకు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌తో పాటు ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని 9 జోన్ల అప్స్మా శాఖలు అన్ని పాఠశాలల నుంచి సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులు భారీ ర్యాలీని నిర్వహిస్తారని తెలిపారు. ఏలూరులో ఇండోర్ స్టేడియం నుంచి డీఈవో కార్యాలయం, కోర్టుసెంటర్, ఫైర్‌స్టేషన్‌ల మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల రక్షణ చట్టం కోరుతూ కలెక్టర్, ఎస్పీ, డీఈవో, తహసీల్దార్లకు వినతిపత్రాలను అందజేస్తామన్నారు. ర్యాలీకి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అప్స్మా జిల్లా అధ్యక్షుడు కె.రమేష్‌బాబు కోరారు.

28,29న ఉత్తమ నాటక ప్రదర్శనలు

ఏలూరు రూరల్ : ఏలూరులోని వైఎంహెచ్ఏ హాల్లో నవ్యాంధ్ర నాటకోత్సవాల్లో గెలుపొందిన ఉత్తమ నాటక ప్రదర్శనలు ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మోదుగు కృష్ణారావు, పెదపాటి రామకృష్ణ తెలిపారు. హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్ నాటక రంగ అభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. కార్యక్రమానికి ఎఫ్‌డీసీ చైర్మన్ అంబికా కృష్ణ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఏపీ చలన చిత్ర టెలివిజన్ నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, కలెక్టర్ కాటంనేని భాస్కర్ పాల్గొంటారన్నారు.

నేడు కోర్టు విధుల బహిష్కరణ

ఏలూరు క్రైం : జిల్లాలో న్యాయ స్థానాలలో రోజువారీ పద్ధతిని కేసులలో ప్రవేశపెట్టడంపై నిరసిస్తూ న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్టు జిల్లా బార్ ఫెడరేషన్ అధ్యక్షులు, ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్బినేని విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, ఈవిధానంతో న్యాయవాదులు ఇబ్బందులకు ఎదుర్కోవాల్సి వస్తుందని, నాణ్యమైన తీర్పు రాక కక్షిదారులు నష్టపోయే అవకాశం ఉందన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 3, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్స్, క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వస్తారు..వెళ్తారు..!

ఎస్‌ఐలకు బదిలీల స్టేషన్.. 17 ఏళ్లు..12 మంది ఎస్‌ఐల బదిలీ

ఆరోపణలే కారణం..హాట్ టాపిక్‌గా జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్



జంగారెడ్డిగూడెం టౌన్ : గడిచిన నాలుగు సంవత్సరాలుగా జంగారెడ్డి గూడెం పోలీస్ స్టేషన్ లోని సబ్ ఇన్‌స్పెక్టర్లందరూ భారీ ఆరోపణలతోనే బదిలీ అయ్యారు. తాజాగా ఎస్‌ఐ ఎం. కేశవరావు మంగళవారం బదిలీ కావడం పట్టణంలో చర్చనీయాంశమైంది. అత్యవసర బదిలీ కావడంతో ప్రజల్లో మరింత ఆసక్తి నెలకొంది. లక్ష మందిని పహారా కాసే ఏకైక పోలీస్ స్టేషన్ ఇది. పట్టణం చుట్టు పక్కల గ్రామాలు ఎక్కువగా ఉండటంతో స్టేషన్‌లో క్రైం రేట్ అధికంగానే ఉంటుంది. అయితే కొన్ని సంవత్సరాలుగా జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ జిల్లాలో హాట్ టాఫిక్‌గా మారింది. ఇక్కడ ఎస్‌ఐల బదిలీలు ఇక్కడ అత్యంత సహజంగా మారింది. పట్టుమని ఏ అధికారి కూడా రెండేళ్ళ కాలపరిమితిని పూర్తి చేయడం గగనంగా మారింది. 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు 12 మంది ఎస్‌ఐలు విధులు నిర్వహించారు. ఇందులో అధిక శాతం ఎస్‌ఐలు ఆరోపణలతోనే బదిలీ అవ్వడం గమనార్హం.

● **పని చేసిన ఎస్‌ఐల వివరాలు...**

గడిచిన 13 సంవత్సరాల్లో ఎం. వెంకటేశ్వరరావు, బి. రామకృష్ణ, సీహెచ్ రాంబాబు, ఎంవిఎస్. మల్లేశ్వరరావు, ఏఎస్ఎన్ మూర్తి, పి.శ్రీనివాసరావు, బి.నాగేశ్వర్ నాయక్ (2 పర్యాయాలు), పి.విశ్వం, సీహెచ్ఎస్. రామచంద్రరావు, కె.శ్రీహరిరావు, ఎ. ఆనంద్‌రెడ్డి, ఎం.కేశవరావులు విధులు నిర్వహించారు. 2014 జనవరిలో బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ఎస్. రామచంద్రరావు 6 నెలల కాలంలోనే బదిలీ అవ్వాల్సి వచ్చింది. ఓ దొంగతనం నేపథ్యంలో ఓ నిందితుడిని అరెస్టు చేసి లాకప్‌లో ఉంచారు. ఆ నిందితుడు అందుబాటులో ఉన్న వాహనం నుంచి పెట్రోల్‌ను తీసి తన ఒంటిపై పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. దీంతో రామచంద్రరావును బదిలీ చేశారు. అనంతరం 2014 జూలై 2న చార్జి తీసుకున్న కె. శ్రీహరిరావు ప్రజల మన్ననలను పొందారు. కొందరు రాజకీయ నాయకులు పరోక్ష ప్రమేయంతో ఒక మహిళ తనపై అత్యాచారం చేశారంటూ జిల్లా ఎస్పీను ఆశ్రయించింది. దీనిపై పట్టణంలోని ప్రజలు స్వచ్ఛందంగా ఎస్‌ఐ నిజాయితీపై ర్యాలీ చేయడం గమనార్హం. ఈ సంఘటనపై శ్రీహరిని పోలవరం బదిలీ చేశారు. అనంతరం 2015, ఏప్రిల్ 11 చార్జి తీసుకున్న ఎ.ఆనంద్‌రెడ్డిపై మొదటి నుంచి విమర్శలు గుప్పుమన్నాయి. అనేక అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆనంద్‌రెడ్డిని వీఆర్‌కు బదిలీ చేశారు. అనంతరం 2016, అక్టోబర్ 12న ఎం.కేశవరావు చార్జ్ తీసుకున్నారు. వచ్చిన రెండు నెలల కాలంలోనే కోడి పందాల నిర్వహణలో ఆరోపణలు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి గాలిలోకి రివాల్వర్ కాల్చి కోడిపందాలు ప్రారంభించిన కేసులో ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఒక సివిల్ వివాదంలో ఒక వ్యక్తి నుంచి కొంత నగదు తీసుకొని అతనికి న్యాయం చేయకపోవడంతో ఆ వ్యక్తి ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. కోడిపందాల నిర్వాహకుల దగ్గర నుంచి మామూళ్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తిని ఓ కేసు విషయంలో స్టేషన్‌కు పిలిపించి, పోలీసులు కొట్టడం వలనే ఆ వ్యక్తి మరణించాడనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. అయితే అప్పటి డీఎస్పీ జె.వెంకట్రావు అనారోగ్యంతోనే ఆ వ్యక్తి మరణించాడని పోలీసులు కొట్టడం వల్ల కాదని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతం తాజా ఆరోపణలపై విచారణ ప్రాథమిక దశలో ఉంది. నిజానిజాలు తేలాలంటే తుది నివేదిక అందేంత వరకు వేచిచూడాల్సిందే.

కొసమెరుపు : ఇదిలా ఉంటే జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ నిర్మాణంలోనే వాస్తు దోషం ఉందని అందుకు ఏ ఎస్‌ఐ వచ్చినా బదిలీ కాక తప్పదనే అపవాదు ఆది నుంచి ఉంది.

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

Roc No.E1/1770/2016 Dated : 23.08.2017

S.No	Name of the work	Name of the Grant	Total Estimate Cost	Bid Down loading Start Date	Last Date for Receipt of Bids
1	Civil Works - 2 Works (2nd	14th Finance 2016-17	Rs.78.62 Lakhs	24.08.2017 11.00 AM	12.09.2017 04.30 PM
2	call) Kitchen cum Store Rooms-2	Mid-day-Meals Grant	Rs.7.17 Lakhs	24.08.2017 11.00 AM	12.09.2017 04.30 PM
3	works Civil Work -1	Plan Grants for 2017-18	Rs.5.78 Lakhs	24.08.2017 11.00 AM	12.09.2017 04.30 PM
4	Work Push Carts -1	SBM SWM Funds	Rs.7.92 Lakhs	24.08.2017 11.00 AM	12.09.2017 04.30 PM
5	Work Civil Work -1 Work	General funds	Rs.3.21 Lakhs	24.08.2017 11.00 AM	12.09.2017 04.30 PM
		TOTAL	Rs.102.70 Lakhs		

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit Web site www.tender.apeprocurement.gov.in. Any addendum / Corrigendum / bid Clarifications / time extensions shall be issued on the website only. No separate press notification shall be issued

Commissioner
Tadepalligudem Municipality

అసలు కారణం ఏంటి..!

డిప్తీరియా వ్యాక్సిన్ లోపమా లేక బ్యాక్టీరియా...?

సుభద్రపాలెంలో వైద్య బృందం ఇంటింటి సర్వే



తల్లితో మృతులు మంగ, మధు (ఫైల్)

నల్లజర్ల : సుభద్రపాలెంలో డిప్తీరియా (కంఠసర్పి)తో అక్కాతమ్ముడు మంగ (11) మధు (6) మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించింది. అసలు కారణాలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో జిల్లా వైద్య బృందం సుభద్రపాలెం వచ్చింది. ఇంటింటా పరీక్షలు నిర్వహించి వివిధ శాంపిల్స్‌ను ఏలూరు ల్యాబ్‌కు పంపించారు. డిప్తీరియా వ్యాక్సిన్ లోపామా? లేక బ్యాక్టీరియా చేరి కంఠసర్పి వచ్చిందా అనే అంశాలపై వారి కుటుంబ సభ్యుల నుంచి సైతం రక్త సేకరణలు తీసుకున్నారు. సాధారణంగా పుట్టిన ప్రతి బిడ్డకు డిప్తీరియా వ్యాక్సిన్ 8 నుంచి 14 వారాల లోపు వేస్తుంటారు. మృతి చెందిన చిన్నారులకు ఆ వ్యాక్సిన్ వేయలేదని వైద్య బృందం చెబుతోంది. మండల శివారు గ్రామమైన సుభద్రపాలెంలో పారిశుద్ధ్యం కూడా అంతంత మాత్రమే. ఎస్సీ కాలనీలో మరింత దారుణంగా ఉంది. గ్రామస్థులు జ్వరాలతో బాధ పడుతున్నట్టు వైద్యులు గుర్తించారు. పంచాయతీ వాటర్‌ను ల్యాబ్‌కు పంపించాలని ప్రజలు కోరుతున్నారు. పదేళ్ల క్రితం ఇదే గ్రామంలో కలరా వచ్చి అనేక మంది మంచన పడినట్టు గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న జిల్లా వైద్య శాఖ జేడీ డాక్టర్ జయశ్రీ

డిప్తీరియా లక్షణాలు

అధిక జ్వరం, దగ్గు ఎక్కువగా ఉండడం, గొంతు వాపు, మెడవాపు, కంఠంలో తెల్లని పొర, గొంతునొప్పి వంటి లక్షణాలు ఉంటాయని డాక్టర్ జీ సుధీర్‌కుమార్ వివరించారు.

చిన్నారుల మృతిపై ప్రాథమిక విచారణ

సుభద్రపాలెంలో చిన్నారుల మృతిపై జిల్లా ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జయశ్రీ, డీఐడీ మోహనకృష్ణ ప్రాథమిక విచారణ చేశారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో వారు పర్యటించి మృతుల తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించారు. మృతులు గుంటూరులో చికిత్స పొందిన రిపోర్టులను విజయవాడ కమిషనర్ కార్యాలయానికి అందించే విధంగా చర్యలు తీసుకున్నామని, రిపోర్డు వివరాలు నిర్ధారణ అనంతరం వ్యాధిని నిర్ధారిస్తామన్నారు. తలిదండ్రులు చెప్పిన వివరాల ప్రకారం ప్రాథమికంగా డిప్తీరియా ఉన్నట్టు భావిస్తున్నామన్నారు. ముందస్తుగా గ్రామంలో ఇంటింటికి సర్వే చేస్తు మందులు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యులు సంధ్య, నల్లజర్ల వైద్యులు జీ సుధీర్‌కుమార్, తిరుమలరావు పాల్గొన్నారు.

జ్వరంతో మహిళ మృతి

జీలుగుమిల్లి : లక్ష్మీపురంలో జ్వరంతో బాధపడుతున్న తలారీ లీల (35) బుధవారం మృతి చెందింది. రెండు రోజులుగా ఆమె జ్వరంతో బాధపడుతోంది. ఆమెకు ఇద్దరు సంతానం. కాగా పది రోజుల క్రితం కొత్తూరి కుమారి (45) కూడా జ్వరంతో మృతి చెందిందని, గ్రామంలో డెంగీ జ్వరాలు ఉన్నాయని స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

గ్యాస్ ఏజన్సీపై విజిలెన్స్ అధికారుల దాడి

వేలేరుపాడు : ఎలాంటి అనుమతులు లేకుండా గ్యాస్ ఏజన్సీని నిర్వహిస్తున్నారని, జనవాసాల మధ్య గ్యాస్ సిలిండర్లు నిల్వ చేస్తున్నారని, దీనివల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందన్న ఫిర్యాదులు అధికారులకు వెళ్లడంతో బుధవారం సాయంత్రం విజిలెన్స్ తహసీల్దార్ (ఏలూరు) వి. శైలజ ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు గ్యాస్ ఏజన్సీపై దాడి చేసి 58 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని ఫారమ్ 6ఏ కింద కేసు నమోదు చేసి గ్యాస్ ఏజన్సీని సీజ్ చేశారు.సిలిండర్లను రెవెన్యూ అధికారులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణలోని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా సారపాకకు చెందిన శ్రీసాయి గ్యాస్ ఏజన్సీ 15 సంవత్సరాలుగా ఇక్కడి గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తోంది. దూరభారం కావడంతో మండల కేంద్రంలో సబ్ ఏజన్సీ ఏర్పాటు చేసి దాని ద్వారా సిలిండర్లను వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. రాష్ట్ర విభజన అనంతరం కూడా ఇదే గ్యాస్ ఏజన్సీ ద్వారా సరఫరా జరుగుతోంది. ఈ ఏజన్సీ ద్వారా మొత్తం 2,800 మంది వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేస్తున్నారు. ఇందులో దీపం పథకం లబ్ధిదారులు 1,500 మందికి గ్యాస్ అందిస్తున్నారు. అయితే ఇక్కడి సబ్ ఏజన్సీ నిర్వాహకులపై పలు ఫిర్యాదులు అందడంతో విజిలెన్స్ తహసీల్దార్ శైలజ, విజిలెన్స్ ఎస్‌ఐ ఏసుబాబు, ఇతర సిబ్బంది దాడులు నిర్వహించి గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని ఏజన్సీని సీజ్ చేశారు.



గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అధికారులు

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

సినిమాఛాన్స్

● 6 చిత్రాలు నిర్మించిన మా సంస్థ 7వ చిత్రం కొరకు నూతన నటీనటులు, క్యారక్టర్, ఆర్టిస్టులు, హీరో, హీరోయిన్, ఫ్రెండ్స్ కావలెను. ఇంట్రస్ట్ ఉన్నవారే కాల్ చేయండి ఫోన్: 7032399111 AJH-11871

PLOT FOR SALE

★ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భోగాపురం, అక్కివరం, తగరపువలస, లెండి కాలేజ్ జొన్నాడ జంక్షన్, భీమిలి పెద ఉప్పాడ, కొత్తవలస ఏరియాలలో ఉడా లే-అవుట్ L.P. ప్లాట్లు, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మకం. సంప్ర॥ 8328487860, 9177367188.
AJV_ 2972

రియల్ ఎస్టేట్

AP రాజధాని అమరావతికి అతి చేరువలో AP, CRDA అప్రూవ్డ్ లేఅవుట్ (114 ఎకరములు) కాజ టోల్‌ప్లాజా నుండి సెక్రటేరియెట్‌కు 164 అ॥లు వెడల్పు గల సీడ్ క్యాపిటల్ రోడ్డు కలదు. ప్లాట్స్ & విల్లాస్ LIC లోన్ సౌకర్యంతో అమ్మకం. సంప్ర॥ 9908227609
AJG-400703

REAL ESTATE

☞ నవ్యాంధ్ర రాజధాని, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ & IT పార్క్ దగ్గరలో చెన్నై - కలకత్త హైవే ప్రక్కన నివాసాలకు అనుకొని తక్కువ ధరలో స్పాట్ బుకింగ్‌పై వెంచర్ ఓపెనింగ్ : 27-8-17, సండే సందర్భంగా 5 గ్రా. గోల్డ్ కాయిన్ కలదు. సెల్ : 81210 55998
AJB-398568

సినిమాఛాన్స్

☞ రెండవ షెడ్యూల్ పూర్తి చేసుకున్న 'రేపటి తర్వాత' సినిమాలో నటించుటకు నూతన నటీనటులు కావలెను. ది. 27-8-17 పాలకొల్లు సెంటర్, సెల్ : 74164 63011, 73960 71968
AJB-459

PLOT FOR SALE

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 99897 89749
AJB-396

పశువుల దానా

అత్యధిక పాల దిగుబడి కోసం, చేపలు త్వరగా పెరుగుదల కోసం, హై ప్రోటీన్, హై ఫ్యాట్ కలిగిన రాఘవేంద్ర ఆయిల్ & ఆగ్రో ప్రొడక్ట్స్, చేబ్రోలు, గుంటూరు జిల్లా వారి ప్రత్తిగింజల చెక్కనే వాడండి. ఫోన్ : 9246524659
AJG-400671

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.
AJC-397076

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-398654

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392174

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

విషపు ఎర..!



చేపల చెరువులో కలిపేందుకు కోళ్ల వ్యర్థాలను భారీ అండీలో ఉడకబెడుతున్న దృశ్యం

పచ్చగా ఉన్న పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారు.. అంతకుమించి ప్రజల ఆరోగ్యాలతో ఆడకుంటున్నారు.. గాలి, నీరు, వాతావరణాలను విషతుల్యం చేస్తున్నారు...చేపల చెరువులకు కోళ్ళ వ్యర్థాలను రవాణా చేస్తూ చేపలను విషాహారంగా చేస్తున్నారు.. చేపలు తింటే ఆరోగ్యమే.. కానీ పశువ్యర్థాలు (కోడిపెంట, పేడలను)వేసి పెంచుతున్న చేపలను తింటే రోగాలు తప్పవు.. ప్రమాదకరమైన వ్యాధులబారిన పడతారని డాక్టర్లు చెబుతున్నారు.. కానీ ఇవేమీ కొంతమంది చేపల చెరువుల యజమానులకు గానీ, చెరువులకు వ్యర్థాలను సరఫరా చేసే వారికి పట్టవు.. ప్రజల ప్రాణాలతో వారికి పనేముంది..వారికి కావల్సిందల్లా డబ్బు..పెదపాడు పరిసర ప్రాంతాలలో చేపల చెరువులకు యథేచ్ఛగా వ్యర్థాలను రవాణా చేస్తున్నారు..పట్టించుకోవాల్సివారు ఏమీ చేయలేక చేతులెత్తేస్తున్నారు.. ఈ దందా కథేంటో చూడండి..

- చేపల చెరువులకు తరలుతున్న కోళ్లవ్యర్థాలు
- గాలి, నీరు, పరిసరాలు కలుషితం
- ఈ చేపలు తింటే ఆరోగ్యానికి ముప్పు
- రవాణాపై గ్రామాల్లో పెరుగుతున్న వ్యతిరేకత
- అడ్డుకునేందుకు కమిటీలు ఏర్పాటు
- కేసులకు భయపడని రవాణాదారులు
- యథేచ్ఛగా సాగిపోతున్న రవాణా

పెదపాడు : సుదూర ప్రాంతాల నుంచి కోళ్ల వ్యర్థాలను పెదపాడు పరిసర ప్రాంతాలైన గుడిపాడు, వడ్డిగూడెం, వీరమ్మకుంట, ముప్పర్రు తదితర ప్రాంతాలకు తీసుకువస్తున్నారు. మొదట్లో అరకొరగా వచ్చే వాహనాలు నేడు పెద్దసంఖ్యలో వస్తున్నాయి..అర్ధరాత్రి 2 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య సమయంలో బోలేరో, ఐషర్ వాహనాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖ తదితర సుదూర ప్రాంతాల నుంచి నిరాటంకంగా తీసుకువస్తున్నారు. ఈ రవాణా రిస్క్‌తో కూడిన పని అయినా అధిక మొత్తంలో లాభాలు వస్తుండటంతో ఏమాత్రం వెనుకాడటం లేదు. గుంటూరు, హైదరాబాద్, విశాఖ వంటి ప్రాంతాల నుంచి రాత్రికి రాత్రే వాహనాల్లో కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్నారు.

ఏటేటా పెరుగుతున్న కేసులు

పోలీసులు దాడులు చేస్తున్నారు..వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారు. అయినా షరా మామూలే.. వారికి భయమూ బెరుకు ఏమాత్రం లేదు. కోళ్ల వ్యర్థాలను తీసుకువచ్చేవారిపై పోలీసులు సెక్షన్ 269, 270, 271, 273. 278, ఆర్‌డబ్ల్యు 34 ఐపీసీ సెక్షన్ల పర్యావరణానికి హాని కలిగించడం వంటి కేసులు నమోదు చేస్తున్నారు. ఒకటి కంటే ఎక్కువసార్లు కేసుల్లో నమోదయ్యే వాహనాలే అధికం.2014 సంవత్సరంలో కోళ్లవ్యర్థాలను రవాణా చేస్తున్న ఒక వాహనాన్ని సీజ్ చేసి ముగ్గురిపై కేసు పోలీసులు కేసు నమోదు చేయగా, 2015లో మూడు కేసులు నమోదు చేసి నాలుగు వాహనాలను సీజ్ చేశారు.. 16 మందిని అరెస్ట్ చేశారు. 2016లో అత్యధికంగా 23 కేసులు నమోదయ్యాయి. ఇందులో 32 వాహనాలను సీజ్ చేసి 104 మందిపై పెదపాడు పోలీసులు కేసులు నమోదు చేశారు. 2017లో మార్చి 19వ తేదీ వరకు అత్యధికంగా 15 కేసులు నమోదు చేసి 15 వాహనాలను సీజ్ చేసి 48 మందిపై కేసులు నమోదు చేశారు.

పక్కాగా స్కెచ్ వేసి రవాణా చేస్తారు..

సుదూర ప్రాంతాలను ఎటువంటి ఆటంకం లేకుండా వచ్చే వాహనాలు పెదపాడు పరిసర ప్రాంతాల్లోకి వచ్చేసరికి అధికారులు కళ్లు గప్పి చెరువుల వద్దకు వెళ్లేందుకు ప్రతి వాహనానికి ఇద్దరు, ముగ్గురు చొప్పున ఎస్కార్టులను నియమించుకుంటున్నారు. వీరు వాహన సరిహద్దులోకి వచ్చినప్పటి నుంచి చేపల చెరువు చేరే వరకు వాహనం వెంబడి ఉంటూ అధికారుల కంట పడకుండా తగిన రక్షణ కల్పిస్తారు. వాహనం వెళ్లే దారిలో ముందుగా మోటారు సైకిల్‌పై రెక్కీ నిర్వహించి ఆ దారిలో పోలీసులు గాని, అధికారుల ఎవరైనా ఉన్నారో లేదో చూసి, ఎవరూ లేకపోతే వాహనం ముందుకు వచ్చేందుకు ఫోన్ ద్వారా సమాచారం ఇస్తారు. మార్గమధ్యలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారంటే వాహనాలను మారుమూల ప్రాంతాల్లో నిలుపుదల చేసేస్తారు. ఇందుకు గాను వీరికి రోజువారీ పద్ధతిలో భారీగా కమీషన్ను ముడుతోంది. ఇటీవల అర్ధరాత్రి సమయాల్లో రోడ్లపై తిరుగుతూ కోళ్లవ్యర్థాలను రవాణా చేసే వాహనాలకు సహకరిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దారు కోర్టులో హాజరుపరిచారు.



అడ్డుకునేందుకు కమిటీలు

చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలను వేయడాన్ని రాష్ట్రప్రభుత్వం నిషేధించింది. వీటి రవాణా అడ్డుకునేందుకు మండల స్థాయిలో ఒక కమిటీని నియమించింది. తహసీల్దారు చైర్మన్‌గా, ఎస్సై, స్థానిక గ్రామ వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి,మత్స్యశాఖ, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఫారెస్ట్ అధికారులు సభ్యులుగా ఉంటారు. వీరంతా సమన్వయంతో దాడులు నిర్వహించాల్సి ఉంది. కమిటీల పనితీరును జిల్లాస్థాయిలో జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తారు. చేపల చెరువుల్లో వ్యర్థాలను వినియోగించే సమాచారాన్ని ఆ గ్రామ వీఆర్వో ఎప్పటికప్పుడు మండల కమిటీకి తెలియజేయాలి. ఈ కమిటీలు సమన్వయంతో దాడులు నిర్వహిస్తే వ్యర్థాల రవాణాను అడ్డుకోవడం ఎంతో సులువు. కోళ్లవ్యర్థాలను రవాణా చేస్తున్న వాహనం పట్టుబడితే ఆ వాహన పర్మిట్‌ను, డ్రైవర్ లైసెన్స్ రద్దు చేయాల్సి ఉంది. వ్యర్థాలను వేసే చెరువులకు అనుమతులు కూడా మత్స్యశాఖ అధికారులు రద్దుచేయాలి. ఇప్పటివరకు ఇటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పట్టుబడిన వాహనం ఐదు నుంచి ఏడు రోజుల లోపు కోర్టులో పూచీకత్తు కట్టి తీసుకువెళుతున్నారు..అదేరోజు కోళ్ల వ్యర్థాలను తీసుకువెళ్ళేందుకు సిద్ధపడుతున్నారు.

భరించలేనంత కంపు..


సుదూర ప్రాంతాల నుంచి తీసుకువస్తున్న వ్యర్థాలను రాత్రిపూట గుట్టుచప్పుడూ కాకుండా వీరమ్మకుంట, గుడిపాడు, కొల్లేరు పరిసర ప్రాంతాల్లోని చేపల చెరువుల వద్ద ఉడకబెట్టి చేపలకు మేతగా వేస్తున్నారు. ఈ వ్యర్థాలను గ్రామాల మీదుగా వాహనాల్లో తరలించేటప్పుడు తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలను సీజ్ చేసిన సమయంలో కూడా పరిసరాల్లో ఉన్న ప్రజలకు ఈ బాధలు తప్పడం లేదు. అప్పటికే కుళ్లి కంపుకొడుతున్న వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి నిలుపుదల చేయడంతో ఆ ప్రాంతంలోని వారు ఆ వాహనం అక్కడ ఉన్నంత వరకు, తీసివేసిన కొద్ది గంటల వరకు తీవ్ర దుర్ఘంధాన్ని భరిస్తున్నారు.

గ్రామాల్లో పెరుగుతున్న వ్యతిరేకత

కోళ్ల వ్యర్థాలను గ్రామాల మధ్య నుంచి తీసుకెళుతుండటంతో తీవ్రమైన దుర్గంధాన్ని భరించలేని పలు గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వాహనాలను అడ్డుకుంటున్నారు. కొన్నిసార్లు గ్రామస్తులు వాహనాలను అడ్డుకుని పోలీసులకు సమాచారం అందజేసిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని గ్రామాలవారు గ్రామాభివృద్ధి కోసం సొమ్ము ఇవ్వాలంటూ బేరం కుదుర్చుకున్న సంఘటనలు ఉంటున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి కోళ్లవ్యర్థాలు ఈ ప్రాంతానికి వస్తున్నా మార్గమధ్యలో ఎక్కడా తనిఖీలు చేపట్టి అడ్డుకుంటున్న పరిస్థితులు కన్పించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో నేరుగా ఇక్కడి చెరువులకు తీసుకొచ్చేస్తున్నారు. మండల పరిధిలో నిర్వహించే పోలీసు తనిఖీల్లో పట్టుబడితే సరి.. లేదంటే చేపల చెరువులకు నేరుగా చేరిపోతుంది.

36 కేసులు

- 2017 సంవత్సరం జనవరి నుంచి - ఆగస్టు నెల వరకు 36 కేసులు నమోదు చేసి 39 వాహనాలను సీజ్ చేసి, 124 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.
- ప్రతిరోజూ బోలేరో, ఐషర్ వంటి వివిధ రకాల వాహనాల్లో సుమారు రూ. 8 నుంచి రూ.10 లక్షలు విలువ చేసే కోళ్ల వ్యర్థాలు ఈ ప్రాంతానికి రవాణా అవుతున్నాయి.
- కొల్లేరు ప్రాంతం పరిసరాలు, చేపల చెరువుల మీద కోళ్ల వ్యర్థాలను ప్రతిరోజూ పెద్దస్థాయిలో ఉడికిస్తుంటం వల్ల ఆ చెడు గాలుల వల్ల ఆ పరిసరాల్లో క్షామ పరిస్థితులు ఏర్పడి సరిగా వర్షాలు కురవడం లేదని స్థానికులు చెబుతున్నారు.
- వందల ఎకరాల్లో ఉండే చేపల చెరువుల్లో ఉడకబెట్టిన కోళ్ల వ్యర్థాలను వేయడం వల్ల ఆ నీరంతా తీవ్రస్థాయిలో కలుషితమవుతోంది. దుర్గంధం వెదజల్లే ఆ నీటిని చెరువు అవుట్‌లెట్‌ల ద్వారా పంటబోదెల్లోకి వదిలి పెడుతుండటం వల్ల పంటబోదెలు, కాలువల్లో నీరు కలుషితమవుతుంది. ఇలా కలుషితమైన నీరే మంచినీటి చెరువుల్లోకి చేరుతోంది.
- కోళ్ల వ్యర్థాలతో పెంచిన చేపలను తినడం వల్ల మనుషులకు అనేక రకాల రోగాలు వస్తాయని, క్యాన్సర్ వంటి వ్యాధులు సునాయాసంగా దరిచేరుతాయని వైద్యులు చెబుతున్నారు.



కోళ్ల మాంసం వ్యర్థాలను తరలిస్తూ పట్టుబడిన వాహనాలు (ఫైల్)



ఆరోగ్యానికి హానికరం

కోళ్లవ్యర్థాలను వాడిన చెరువుల్లో పెంచిన చేపలను తినడం వల్ల కాళ్ళు నొప్పులు, నీరసం, లివర్ దెబ్బతినడం, కామెర్లు రావడం, కిడ్నీలు దెబ్బతినడం, మహిళలకు గర్భం పోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. చేపల సాగులో పశువ్యర్థాలు (కోడిపెంట, పేడలను) వేస్తారు. వీటిలో ఇకువాలా బ్యాక్టీరియా ఎక్కువగా ఉంటుంది. ఈ చేపలను తినడం వల్ల నడుం నొప్పులు వస్తాయి. క్యాట్‌ఫిష్ పెంపకంలో పశుమాంసం వాడటం వల్ల చిన్నచేపలు పెద్దగా తయారవుతాయి. వాటిని భుజించిన వారికి వాటివల్ల అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. చేపలకు రకరకాల రసాయనాలు వాడుతారు. అధిక మొత్తంలో వీటి వాడకం వల్ల చేపలు రసాయన ప్రభావానికి కలుషిత ఆహారంగా తయారవుతాయి.వాటితో అనేక రోగాలకు గురవుతారు. కలుషిత నీటి వల్ల డయేరియా, రక్తవిరోచనాలు, కలరా, టైఫాయిడ్ వ్యాధులు వస్తాయి.



కోళ్ళ వ్యర్థాలతో ఆరోగ్యానికి ప్రమాదమే

చేపల చెరువులు కలుషిత నీరు పంటకాలువల్లోకి రావడం వల్ల ఆ నీటిని తాగిన ప్రజలకు అనేక అనారోగ్యాలు వస్తాయి. వాటి వల్ల పంటకాలువల్లో కాలుష్యం పెరిగిపోతుంది. పర్యావరణంలో కూడా మార్పులు సంభవిస్తాయి. చాలామంది చేపల రైతులు తక్కువ పెట్టుబడితో కోళ్ళ వ్యర్థాలతో చేపల పెంపకం చేయడం వల్ల ఆ చేపలను తిన్న ప్రజలకు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. చేపల పెంపకంలో క్యాట్‌ఫిష్, ఫంగస్ వంటి చేపలకు కోళ్ళ వ్యర్థాలు వాడటం వల్ల వాటిని తినేవారిపై అధిక ప్రభావం ఉంటుంది.

- డాక్టర్ పెన్మెత్స నీలాద్రిరాజు

నిరంతరం నిఘా ఏర్పాటు చేశాం

పెదపాడు మండల పరిధిలోని కొల్లేరు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రాంతాలకు కోళ్లవ్యర్థాల రవాణాను అడ్డుకునేందుకు నిరంతరం నిఘా ఏర్పాటు చేశాం. తనిఖీల్లో పట్టుబడిన వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్నాం. పట్టుబడిన వ్యర్థాలను గ్రామాలకు దూరంగా గొయ్యి తీసి పూడ్చిస్తున్నాం. ఏ సమయంలో సమా చారం అందినా వెంటనే దాడులు నిర్వహిస్తున్నాం.

- ఎస్సై కె.రామకృష్ణ, పెదపాడు మండలం

దాడులు నిర్వహిస్తున్నాం

చెరువుల్లో చేపల మేతగా వ్యర్థాలను వేసేవారిని గుర్తించి, వారి సమాచారాన్ని తెలియ జేయాలని గ్రామాల్లో ఉండే రెవెన్యూ సిబ్బందిని ఆదేశించాం. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే వెంటనే పోలీసు, రెవెన్యూ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నాం. వ్యర్థాలను ఉపయోగించే వారిపై తగు చర్యలు తీసుకుంటున్నాం.

- జీజేఎస్‌కుమార్, తహసీల్దారు, పెదపాడు మండలం

చెక్ పోస్టుల్లో నిరంతరం తనిఖీలు

మా శాఖ పరిధిలో నిర్వహించే చెక్‌పోస్టుల్లో తనిఖీలు నిరంతరం నిర్వహిస్తున్నాం. కొల్లేరులోకి కోళ్ల వ్యర్థాలను రవాణా చేయకుండా అడ్డుకునేందుకు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే వెంటనే దాడులు నిర్వహించి, వ్యర్థాలను, వాహనాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నాం.

గంగారత్నం, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

మట్టి గణపతికి జై



అందరికీ ఆనందాన్ని పంచేది పండుగ వినాయక చవితి.... సహజత్వాన్ని పరిరక్షిస్తూ... ప్రకృతిలో మమేకమయ్యేలా చేసే పండుగ ఇది. అయితే మట్టి విగ్రహాలకు దూరంగా...ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వినియోగంతో పర్యావరణానికి ముప్పు కలుగుతోంది. పర్యావరణంపై విస్తృతంగా జరుగుతున్న ప్రచారం జరుగుతోంది. ఈ సారి చాలాచోట్ల మట్టివిగ్రహాలు ఏర్పాటుకు మొగ్గుచూపుతున్నారు. 30 అడుగుల వరకు మట్టి వినాయక విగ్రహాలను జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తు న్నారు. ఏలూరు నగరంలో 22, 27 అడుగుల గణేశ్ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని మిగిలిన పట్టణాలు భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం, తణుకు, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం, నిడదవోలు ప్రాంతాలతో పాటు పలు ముఖ్య మండల కేంద్రాల్లో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు.

- (ఏలూరుసిటీ)

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పర్యావరణానికి విఘాతం
- జిల్లాలో పెరిగిన మట్టి విగ్రహాలు ఏర్పాటు
- వాడవాడలా ఉచితంగా పంపిణీ

ప్రకృతి నందనం

మానవవులు మాత్రమే మట్టికి కృతజ్ఞతలు చెబితే సరిపోదు. వృక్షాదులు మొదలు స్థిరజీవుల వరకు తమ పోషకురాలైన మట్టికి ప్రణమివ్వాలి. అందుకే మాచీ, బహతి (వాకుడాకు), బిళ్వ (మారేడు), తులసి, మామిడి, గన్నేరు, తదితర 21 పత్రాలకు పూజాద్రవ్యాలుగా వినాయకుని పూజలో స్థానం కల్పించారు.గణపతి పూజలో పత్రాలకు ఉన్న ప్రాధాన్యత అంతాఇంతా కాదు. 21 రకాల చెట్ల ఆకులను వినాయక చవితిరోజున విఘ్నేశ్వరునికి పూజచేయడం ఆనవాయితీగా వస్తున్నది.

సహజ సంకల్పమే సకల రంగులు

మట్టితో తయారుచేసిన విగ్రహానికి ఎలాంటి రంగులు లేకుండా చాలా కళగా కనిపిస్తుంది. కృత్రిమరంగుల వల్ల వచ్చే కెమికల్ ఎలర్జీ వంటి వ్యాధులు మట్టి విగ్రహాల వల్ల వినియోగం వల్ల రావు. మట్టి విగ్రహాలను చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేయడం వల్ల అందులో ఉం డే పోషక గుణాలు పంటలకు మానవునికి నూతన శక్తిని అందిస్తాయి. భక్తిలోని ఏకాగ్రతకు ఇది తొలిమెట్టు.

పివోపితో ముప్పు

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పర్యావరణానికి నష్టం కలిగిస్తున్నారనేది పర్యావరణ ప్రేమికుల అభిప్రాయం. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు దశాబ్దాలపాటు వినియోగిస్తే కొన్నాళ్ళకు చూద్దామనుకున్నా ప్రకృతి కనిపించదని, పొలాలు, చెరువులు, గ్రామాలు సహజత్వాన్ని కోల్పోతాయని చెబుతున్నారు. ఈ విగ్రహాలు నీటిలో అంత తొందరంగా కరగవు. హానికరమైన సూక్ష్మజీవులు ఉత్పత్తి చెంది ప్రజలకు, మూగజీవాలకు రోగాలు కలుగజేస్తాయి. సీవోపీతో తయారుచేసే విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో పక్షుల రాకకూడా తగ్గిపోతుంది. సాగునీటితో దిగుబడి కూడా తగ్గుతుంది.

జిల్లా వ్యాప్తంగా మట్టి విగ్రహాల పంపిణీ

పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ ప్రేమికులు, పలు స్వచ్ఛంధసంస్థలు, ఆధ్యాత్మిక సంస్థల వారు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గురు,శుక్రవారాల్లో ఈ విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు ఆయా కమిటీలు తెలియజేశాయి.



ఏలూరులో కొలువు దీరిన మట్టి గణనాథులు

భీమవరం కాకతీయ విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహం

'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017'విజేత?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 2017కి గాను 'మాలతి చందూర్' సాహిత్య పురస్కారానికి ఎంపికైనది?
ఎ) రంగనాయకమ్మ బి) కనపర్తి వరలక్ష్మి
సి) శివరాజు సుబ్బలక్ష్మి
డి) యద్దనపూడి సులోచనరాణి

2. కమ్యూనికేషన్ రంగంలో విశిష్ట సేవలందించి నందుకు 'మార్కోని సొసైటీ జీవన సాఫల్య పురస్కారం-2017'కి ఎంపికైన ఇండో అమెరికన్?
ఎ) థామస్ కైలత్ బి) శంకర్ సుబ్రమణ్యం
సి) వెంకట్రామన్ రామకృష్ణన్
డి) పురుషోత్తందాస్ మహర్

3. ఎకనమిక్స్ ఇంటెలిజెన్స్ యూనిట్ 140 దేశాలపై నిర్వహించిన సర్వేలో 2017కిగాను అత్యంత నివాసయోగ్య నగరంగా తొలిస్థానంలో నిలిచింది?
ఎ) వాంకోవర్(కెనడా) బి) గ్విమాసున్(చైనా)
సి) వియన్నా(ఆస్ట్రియా) డి) మెల్‌బోర్న్(ఆస్ట్రేలియా)

4. షాంఘై ర్యాంకింగ్ కన్సల్టెన్సీ 2017కిగాను ప్రకటించిన 'అకడమిక్ ర్యాంకింగ్స్ ఆఫ్ వరల్డ్ యూనివర్సిటీ' నివేదికలో తొలిస్థానం పొందింది?
ఎ) హార్వర్డ్ యూనివర్సిటీ(అమెరికా)
బి) సింగువా యూనివర్సిటీ(చైనా)
సి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అమెరికా)
డి) టోక్యో యూనివర్సిటీ(జపాన్)

5. 2017 ఆగస్టు 17న రక్షణ శాఖ రూ.4168 కోట్లతో ఆరు అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలిపింది. వీటి తయారీ సంస్థ బోయింగ్ ఏ దేశానికి చెందింది?
ఎ) ఇటలీ బి) జర్మనీ సి) అమెరికా డి) ఫ్రాన్స్

6. 'బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ-2017' పురుషుల సింగిల్స్ విజేత?
ఎ) పీటర్ గ్రేడ్(డెన్మార్క్) బి) లక్ష్యసేన్(ఇండియా)
సి) లిన్‌డాన్(చైనా)
డి) జ్యోనిమిర్ దుర్కిన్‌జాక్(క్రొయేషియా)

7. ఫోర్బ్స్ పత్రిక-2017కిగాను ప్రకటించిన అత్యధిక రెమ్యూనరేషన్ పొందుతున్న హీరోయిన్ల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) జెన్నిఫర్ లోపెజ్ బి) జెన్నిఫర్ అనిస్టోన్
సి) అలిసియ వికెండర్ డి) ఎమ్మాస్టోన్

8. ఇండియాటుడే ఇటీవల భారత ప్రధానుల సమర్థతపై 'మూడ్ ఆఫ్ ద నేషన్' పేరిట నిర్వహించిన సర్వేలో 33 శాతం ఓట్లతో అత్యంత సమర్థుడైన ప్రధానిగా నిలిచింది?
ఎ) అటల్ బిహారి వాజ్‌పేయి
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) ఇందిరాగాంధీ డి) నరేంద్రమోదీ

9. మదర్సాల ఆన్‌లైన్ నమోదుకు ఇటీవల ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) ఉత్తరప్రదేశ్
సి) బిహార్ డి) కేరళ

10. ఇన్ఫోసిస్ ఎం.డి. విశాల్‌సిక్కా రాజీనామాతో తాత్కాలిక ఎం.డి.గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ప్రవీణ్‌రావు బి) సంజయ్ బంగా
సి) సబీర్ భాటియా
డి) విజయ్ శేఖర్ శర్మ

11. తెలంగాణలో తొలి స్మార్ట్ పోలీస్‌స్టేషన్‌ను 2017 ఆగస్టు 18న ఎక్కడ ప్రారంభించారు?
ఎ) జమ్మికుంట(కరీంనగర్) బి) బెజ్జంకి(సిద్దిపేట)
సి) నవీపేట(నిజామాబాద్)
డి) దోమకొండ(నిజామాబాద్)

12. 2017 ఆగస్టు 19న మహిళ భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టోల్‌ఫ్రీ నంబరు?
ఎ) 181 బి) 1551 సి) 112 డి) 999

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

13. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అందించే 'వ్యవసాయ నాయకత్వ అవార్డు-2017'కి ఎంపికైనది?
ఎ) శివరాజ్‌సింగ్ చౌహాన్(మధ్యప్రదేశ్)
బి) నితిష్ కుమార్(బీహార్)
సి) కె.చంద్రశేఖర్‌రావు(తెలంగాణ)
డి) విజయన్(కేరళ)

14. 2017కి గాను ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన అత్యధిక ఆదాయం గల మహిళ క్రీడాకారుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) సెరెనా విలియమ్స్(టెన్నిస్)
బి) మరియ మజుచిక్(చెస్)
సి) పి.వి.సింధు(బ్యాడ్మింటన్)
డి) స్మృతి మందన(క్రికెట్)

15. 'ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్- 2017'కి ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) కౌలాలంపూర్(మలేషియా)
బి) గ్లాస్గో(బ్రిటన్) సి) బ్యాంకాక్(థాయ్‌లాండ్)
డి) హాంగ్జ్(చైనా)

16. ఎవరి జయంతిని పురస్కరించుకొని ఆగస్టు 20ని 'సద్భావన దివస్'గా నిర్వహిస్తారు?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) రాజీవ్‌గాంధీ
సి) ఇందిరాగాంధీ డి) పండిట్ రవిశంకర్

17. భారత నౌకా దళానికి చెందిన ఆరుగురు మహిళ అధికారులు ప్రపంచ యాత్ర లక్ష్యంగా చేపట్టిన 'నావికా సాగర్ పరిక్రమ' ప్రాజెక్టులో ఉపయోగిస్తున్న నౌక?
ఎ) ఐఎన్‌ఎస్‌వి తరిణి
బి) ఐఎన్‌ఎస్‌వి మహదేవి
సి) ఐఎన్‌ఎస్‌వి సింధురక్షక్
డి) ఐఎన్‌ఎస్‌వి తలాష్

18. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా విడుదల చేయనున్న రూ.50 నోటుపై ఉన్న చిహ్నం 'సాంస్కృతిక రథాన్ని' ఎక్కడి నుంచి గ్రహించారు?
ఎ) జైపూర్(రాజస్థాన్) బి) హంపి(కర్ణాటక)
సి) శ్రావణబెళగొళ(కర్ణాటక) డి) పింప్రి(మహారాష్ట్ర)

19. 'నికోలాయ్ కుదాషెవ్' ఇటీవల ఏ దేశం తరపున భారత్‌లో రాయబారిగా నియమితులయ్యారు?
ఎ) రష్యా బి) మంగోలియా
సి) కజకిస్థాన్ డి) ఇజ్రాయెల్

20. భారత్‌లో పాకిస్థాన్ నూతన హైకమిషనర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) అబ్దుల్ బాసిత్ బి) మలీహాలోధి
సి) సోహెల్ మహమ్మద్ డి) రియాల్ షరీఫ్

21. పి.ఆర్.శేషాద్రి ఇటీవల ఏ బ్యాంక్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు?
ఎ) కెనరా బ్యాంక్ బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
సి) బ్యాంక్ ఆఫ్ బరోడా డి) కరూర్ వైశ్యా బ్యాంక్

22. 2017కిగాను 'స్పానిష్ సూపర్ కప్' ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్ బి) బార్సిలోనా క్లబ్
సి) ఇంగ్లీష్ ప్రీమియర్ క్లబ్ డి) రివర్స్ ప్లెటో క్లబ్

23. 2017 ఆగస్టులో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏ దేశాన్ని 'పోలియో రహిత దేశం'గా ప్రకటించింది?
ఎ) సెనెగల్ బి) కాంగో
సి) సోమాలియా డి) పాకిస్థాన్

24. 'అండర్-19 ప్రపంచ కప్ క్రికెట్ టోర్నీ-2018'కి ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఆస్ట్రేలియా బి) న్యూజిలాండ్
సి) ఇండియా డి) శ్రీలంక

25. భారత వ్యవసాయ శాఖ 2016-17కి గాను విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి(మిలియన్ టన్నుల్లో)
ఎ) 110.15 బి) 384.76 సి) 314.16 డి) 275.68

26. భారత్ ఏ దేశంతో కుదుర్చుకొన్న మేథోహక్కుల పరస్పర అవగాహన ఒప్పందాన్ని కేంద్ర కేబినెట్ ఇటీవల ఆమోదించింది?
ఎ) ఆస్ట్రియా బి) స్వీడన్ సి) ఫ్రాన్స్ డి) అమెరికా

27. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ నూతన చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) సంతోష్‌శర్మ బి) మన్నెల్లి లక్ష్మీకాంతం
సి) సంజయ్‌గుప్తా డి) హర్షకుమార్ భన్వాల్

28. ఇటీవల విడుదలైన 'ఇండియా ఎట్ 70; స్నాప్ షాట్ సిన్స్ ఇండిపెండెన్స్' పుస్తక రచయిత?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) రోషెన్ దలాల్
సి) అమృతా పట్రీస్ డి) అరుంధతిరాయ్

29. మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 'నమో యువ రోజ్‌గార్ కేంద్ర' ప్రధాన ఉద్దేశం?
ఎ) యువ పారిశ్రామికవేత్తలకు రుణసౌకర్యం
బి) ఆర్గానిక్ కూరగాయలను తక్కువ ధరకు ప్రజలకు చేరువ చేయడం
సి) యువజన సంఘాల ఏర్పాటు ద్వారా ఐక్యత పెంపొందించడం
డి) రాష్ట్ర నిర్మాణంలో యువత నైపుణ్యాల వినియోగం

30. 2017 ఆగస్టు 18న దోమలను నిరోధించే ప్రత్యేక రైలును ప్రవేశపెట్టిన నగరం?
ఎ) ఢిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) కోయంబత్తూర్

31. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రారంభించిన చేనేత ఉత్పత్తి, ఎగుమతి సంస్థ 'ఒరియంట్ క్రాఫ్ట్ లిమిటెడ్' ఏ రాష్ట్రానికి చెందింది?
ఎ) ఛత్తీస్‌గఢ్ బి) జార్ఖండ్ సి) మధ్యప్రదేశ్ డి) కేరళ

32. 'ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సెల్ 2017 ఆగస్టులో ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిస్థానం పొందిన బ్యాట్స్‌మన్?
ఎ) కేన్ విలియమ్సన్ బి) షకిబుల్ హసన్
సి) విరాట్ కోహ్లి డి) ఎవరూ కాదు

33. శ్రీలంక నేవీ చీఫ్‌గా నియమితులైన తమిళ సంతతి వ్యక్తి?
ఎ) కదిరగమర్. ఆర్ బి) డబ్ల్యూ.హెచ్.పెరెరా
సి) పెరియార్ మురుగన్ డి) ట్రావిస్ సిన్నిహ్

34. ఎదగకుండా జన్మించిన శిశువుల పరిరక్షణ కోసం కృత్రిమ గర్భసంచిని రూపొందించింది?
ఎ) యూనివర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా
బి) మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా
సి) టోక్యో యూనివర్సిటీ, జపాన్ డి) ఎ, సి

35. స్కూల్ టీచర్ల కోసం 'మేఘశాల' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
సి) కర్ణాటక డి) హర్యానా

క్రీడా పురస్కారాలు

36. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న, అర్జున' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) ఎస్.కె.శర్మ బి) సి.కె.ఠక్కర్
సి) మేరికోం డి) కరణం మల్లీశ్వరి

37. 2017కిగాను 'ధ్యాన్‌చంద్, ద్రోణాచార్య' అవార్డుల ఎంపిక కమిటీ ఛైర్మన్?
ఎ) మేరికోం బి) కరణం మల్లీశ్వరి
సి) అభినవ్ బింద్రా డి) పుల్లెల గోపీచంద్

38. 2017కిగాను 'రాజీవ్‌గాంధీ ఖేల్‌రత్న'కి ఎంపికైన పారా అథ్లెట్ దేవేంద్ర ఝఝూరియ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) హైజంప్ బి) టెన్నిస్
సి) జావెలిన్ త్రో డి) షాట్‌పుట్

39. దేవేంద్రతోపాటు 2017కిగాను 'ఖేల్‌రత్న' పొందిన మరో క్రీడాకారుడు?
ఎ) ఎస్.ఎస్.పి.చౌరాసియా - గోల్ఫ్
బి) సర్దార్‌సింగ్ - హాకీ
సి) జ్యోతిసురేఖ - షూటింగ్
డి) విరాట్ కోహ్లి - క్రికెట్

40. 2017కిగాను 'ధ్యాన్‌చంద్' అవార్డుకి ఎంపికైన ముగ్గురిలో లేనిది?
ఎ) సత్తిగీత - అథ్లెటిక్స్
బి) భూపేందర్‌సింగ్ - అథ్లెటిక్స్
సి) సయ్యద్ షాహిద్ హకీం - ఫుట్‌బాల్
డి) సుమరాయ్ టెటె - హాకీ

41. 2017కిగాను 'ద్రోణాచార్య' అవార్డుకి ఎంపికైన ఏడుగురిలో మరణానంతరం పొందిన వ్యక్తి?
ఎ) హీరానంద్ కటారియా - కబడ్డీ
బి) బ్రిజ్‌భూషణ్ మహంతి - బాక్సింగ్
సి) పి.ఎ.రాఫెల్ - హాకీ
డి) డాక్టర్ ఆర్.గాంధీ - అథ్లెటిక్స్

42. 2017కిగాను 'అర్జున' అవార్డు పొందిన 17 మందిలో సరైన వారిని గుర్తించండి?
1. ప్రశాంతసింగ్ - బాస్కెట్ బాల్
2. చటేశ్వర్ పుజారా - క్రికెట్
3. ఎస్.వి. సునీల్ - హాకీ
4. మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్
5. వరుణ్ సింగ్ బాటి - పారా అథ్లెట్
6. సాక్షి మాలిక్ - రెజ్లింగ్
ఎ) అన్నీ సరైనవే
బి) 6 మినహా అన్నీ సరైనవే
సి) 1, 2, 4 సరైనవి డి) 2 మాత్రమే సరైనది

సమాధానాలు

1) సి	7) డి	13) సి	19) ఎ	27) ఎ	35) సి
2) ఎ	8) డి	14) ఎ	20) సి	28) బి	36) బి
3) డి	9) బి	15) బి	21) డి	29) బి	37) డి
4) ఎ	10) ఎ	16) బి	22) ఎ	30) ఎ	38) సి
5) సి	11) ఎ	17) ఎ	23) సి	31) బి	39) బి
6) బి	12) ఎ	18) బి	24) బి	32) సి	40) ఎ
			25) డి	33) డి	41) డి
			26) బి	34) డి	42) బి

JOBS ఉద్యోగాలు

బిసిపిఎల్

గెయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, న్యూమలీఘర్ రిఫైనరీ లిమిటెడ్, అసోం ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర క్రాకర్ & పాలిమర్ లిమిటెడ్ (బిసిపిఎల్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 14

పోస్టులు - ఖాళీలు: సీనియర్ మేనేజర్(హెచ్ఆర్)2, మేనేజర్(కెమికల్ 2, ఎఫ్& ఎ 1), డిప్యూటీ మేనేజర్(కెమికల్ 2, హెచ్ఆర్ 1), సీనియర్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్ 1, ఇన్‌స్ట్రుమెంటేషన్ 1, మెకానికల్ 1), సీనియర్ ఆఫీసర్(లా 1, మార్కెటింగ్ 2)

అర్హత: పోస్టును అనుసరించి 50 శాతం మార్కులతో డిగ్రీ/ ఎంబిఎ/(పీజీ/ పీజీ డిప్లొమా)(పర్సనల్ మేనేజ్‌మెంట్/ పర్సనల్ మేనేజ్‌మెంట్& ఇండస్ట్రియల్ రిలేషన్స్)/ ఎల్ఎల్‌బి/ ఎల్ఎల్ఎం/ బిటెక్(కెమికల్/ పెట్రో కెమికల్/ కెమికల్ టెక్నాలజీ/ పెట్రో కెమికల్ టెక్నాలజీ/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ మెకానికల్/ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ & ఇండస్ట్రియల్/మాన్యుఫ్యాక్చరింగ్/ మెకానికల్ & ఆటోమొబైల్)/ సీఏ/ ఐసిడబ్ల్యుఏ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: పోస్టును అనుసరించి 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.200

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 21

వెబ్‌సైట్: www.bcplonline.co.in

ఎన్‌బిసిసి

ఎన్‌బిసిసి ఇండియా లిమిటెడ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది


మొత్తం ఖాళీలు: 94

పోస్టులు - ఖాళీలు: జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 1, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) 6, ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్) 5, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ (సివిల్ 10, ఎలక్ట్రికల్ 5), డిప్యూటీ మేనేజర్(లా) 2, అసిస్టెంట్ మేనేజర్(లా 2), సీనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్(సివిల్ 10, ఎలక్ట్రికల్ 3), అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్ఎం 2, రాజ భాష 2), జూనియర్ ఇంజనీర్(సివిల్ 40, ఎలక్ట్రికల్ 4)

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 26

వెబ్‌సైట్: www.nbccindia.com

సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?



ఎస్. రాజా చక్రధర్
సీనియర్ ఫ్యాకల్టీ

ఆధునిక భారతదేశ చరిత్ర

1. 'నాకు రక్తమివ్వండి. మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని ప్రకటించిన జాతీయోద్యమ నేత?
ఎ) భగత్‌సింగ్ బి) చంద్రశేఖర్ అజాద్
సి) సుభాష్ చంద్రబోస్ డి) ఖుదీరాంబోస్

2. 1897 జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించిన ప్రాంతం?
ఎ) కలకత్తా బి) కాన్పూర్ సి) ఢాకా డి) కటక్

3. సుభాష్ చంద్రబోస్ జన్మించిన భవనం నేడు చారిత్రక ప్రాధాన్యత పొందింది. దాని పేరు?
ఎ) ప్రగతి భవన్ బి) జానకీనాథ్ భవన్
సి) జననీ భవన్ డి) జాగృతి భవన్

4. ఐసిఎస్ ఉద్యోగాన్ని వదులుకొని సుభాష్ చంద్రబోస్ జాతీయోద్యమంలోకి ప్రవేశించిన సంవత్సరం?
ఎ) 1919 బి) 1920 సి) 1921 డి) 1922

5. సుభాష్ చంద్రబోస్ వ్యక్తిత్వంపై ప్రభావం చూసిన జాతీయోద్యమ నేత?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) చిత్తరంజన్ దాస్
సి) బిపిన్ చంద్రపాల్ డి) గాంధీజీ

6. గాంధీజీని జాతిపితగా అభివర్ణించిన జాతీయ నాయకుడు?
ఎ) గోపాలకృష్ణ గోఖలే బి) రవీంద్రనాథ్ ఠాగూర్
సి) సిఆర్.దాస్ డి) సుభాష్ చంద్రబోస్

7. సుభాష్ చంద్రబోస్ ఏ ఉద్యమం ద్వారా జాతీయోద్యమంలో ప్రవేశించారు?
ఎ) చంపారన్ సత్యాగ్రహం
బి) ఖిలాఫత్ ఉద్యమం
సి) సహాయనిరాకరణ ఉద్యమం
డి) ఉప్పు సత్యాగ్రహం

8. గాంధీజీ ఏ ఉద్యమంలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రను సుభాష్ చంద్రబోస్ నెపోలియన్స్ ఎల్బాదీవి నుంచి చేపట్టిన యాత్రతో పోల్చారు?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) ఉప్పు సత్యాగ్రహం సి) వ్యక్తి సత్యాగ్రహం
డి) క్విట్ ఇండియా ఉద్యమం

9. సుభాష్ చంద్రబోస్‌ను 'నేతాజీ' అని తొలిసారి పిలిచింది?
ఎ) గాంధీజీ బి) నెహ్రూ
సి) సి.ఆర్.దాస్ డి) బిపిన్ చంద్రపాల్

10. ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడిగా బోస్ 1938లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు?
ఎ) కలకత్తా బి) లక్నో
సి) బొంబాయి డి) హరిపురి

11. ప్రణాళిక సంఘాన్ని స్థాపించి, భారతదేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సూచించింది?
ఎ) గాంధీజీ
బి) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
సి) సుభాష్ చంద్రబోస్
డి) నెహ్రూ

12. గాంధీజీ బలపర్చిన భోగరాజు పట్టాభి సీతారామయ్యను బోస్ ఏ కాంగ్రెస్ సమావేశంలో ఓడించారు?
ఎ) త్రిపురి బి) హరిపురి
సి) కలకత్తా డి) లక్నో

13. సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' రాజకీయ పార్టీని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1937 బి) 1938 సి) 1939 డి) 1940



14. ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టేందుకు బోస్ గృహనిర్బంధం నుంచి తప్పించుకొని భారత్‌ను వదిలిన సంవత్సరం?
ఎ) 1939 బి) 1940 సి) 1941 డి) 1942

15. కాబూల్, మాస్కో మీదుగా బోస్ ఏ నగరానికి చేరుకొన్నాడు?
ఎ) బెర్లిన్ బి) పారిస్ సి) లిస్బన్ డి) జెనీవా

16. సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలోని రేడియో కేంద్రం ద్వారా భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు?
ఎ) రష్యా బి) ఫ్రాన్స్ సి) జర్మనీ డి) జపాన్

17. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి సాయం చేస్తామని బోస్‌కు హామీ ఇచ్చిన దేశం?
ఎ) జర్మనీ బి) జపాన్ సి) రష్యా డి) ఏదీకాదు

18. టోక్యోలో సుభాష్ చంద్రబోస్‌తో చర్చలు జరిపిన 'టోజో' ఏ పదవిలో ఉన్నారు?
ఎ) జపాన్ అధ్యక్షుడు బి) ప్రధాన మంత్రి
సి) సైన్యాధికారి డి) విదేశాంగ మంత్రి

19. 1943 నుంచి సుభాష్ చంద్రబోస్ ఏ దేశంలో తన సైనిక కార్యక్రమాలు ప్రారంభించారు?
ఎ) జర్మనీ బి) జపాన్
సి) సింగపూర్ డి) ఇండోనేషియా

20. 'భారత జాతీయ సైన్యం' ఏర్పాటుకు పునాది వేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్
బి) రాజ్‌బిహారీ బోస్
సి) ఖుదీరాంబోస్ డి) ఎవరూ కాదు

21. 1942లో టోక్యోలో ప్రవాస భారతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) కెప్టెన్ మోహన్‌సింగ్ బి) లాల్ హరిదయాళ్
సి) సుభాష్ చంద్రబోస్ డి) రాజ్‌బిహారీ బోస్

22. సుభాష్ చంద్రబోస్ 'అజాద్ హింద్ ఫౌజ్'ను ఎక్కడ వ్యవస్థీకరించారు?
ఎ) టోక్యో బి) బెర్లిన్ సి) సింగపూర్ డి) మాస్కో

జనరల్ స్టడీస్ - ఇండియన్ హిస్టరీ

23. అజాద్ హింద్ ఫౌజ్‌లోని మహిళ రెజిమెంట్‌కి గల పేరు?
ఎ) ఝాన్సీరాణి రెజిమెంట్
బి) దుర్గావతి రెజిమెంట్
సి) రాణీ అబ్బక్క రెజిమెంట్
డి) మహిళశక్తి రెజిమెంట్

24. భారత జాతికి సుభాష్ చంద్రబోస్ అందించిన నినాదాలు?
ఎ) జైహింద్ బి) చల్లో ఢిల్లీ సి) డూ ఆర్ డై డి) ఎ, బి

25. మొట్టమొదటి భారత ప్రభుత్వాన్ని నేతాజీ ఎక్కడ ఏర్పాటు చేశారు?
ఎ) టోక్యో బి) రంగూన్
సి) సింగపూర్ డి) మలేషియా

26. నేతాజీ ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వాన్ని గుర్తించిన తొలి దేశం?
ఎ) రష్యా బి) జర్మనీ సి) జపాన్ డి) ఏదీకాదు

27. 1943లో టోక్యోలో జరిగిన తూర్పు ఆసియా దేశాల సమావేశానికి సుభాష్ చంద్రబోస్ ఏ హోదాలో హాజరయ్యారు?
ఎ) భారత సైన్యాధినేత బి) విదేశాంగ ప్రతినిధి
సి) భారత ప్రభుత్వాధినేత డి) ఏదీకాదు

28. అజాద్ హింద్ ఫౌజ్ పాలన కిందకి వచ్చిన తొలి భారత భూభాగం?
ఎ) అండమాన్ నికోబార్ దీవులు బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) సిక్కిం

29. అండమాన్ నికోబార్ దీవులకు సుభాష్ చంద్రబోస్ పెట్టిన పేరు?
ఎ) స్వరాజ్ దీవులు బి) షాహీద్ దీవులు
సి) అజాదీ దీవులు డి) ఎ, బి

30. సుభాష్ చంద్రబోస్ నేతృత్వంలో జాతీయ సేనకు, బ్రిటీష్‌వారికి మధ్య ప్రత్యక్ష యుద్ధం జరిగిన సంవత్సరం?
ఎ) 1943 బి) 1944 సి) 1945 డి) 1946

31. బ్రిటీష్‌వారిని ఓడించి ఆజాంద్ హింద్‌ఫౌజ్ జాతీయ పతాకాన్ని ఎక్కడ ఎగురవేసింది?
ఎ) మౌఢక్ బి) మయన్మార్
సి) అండమాన్ దీవులు డి) ఏదీకాదు

32. ఆంగ్లేయుల నుంచి జాతీయ సైనం స్వాధీనం చేసుకొన్న ప్రాంతాలు?
ఎ) మౌఢక్ బి) కోహిమా సి) ఇంఫాల్ డి) పైవన్నీ

33. భారత జాతీయ సైన్యం సాగించిన సమరం ఆగిపోవడానికి కారణం?
ఎ) జపాన్‌పై అమెరికా అణుదాడి
బి) బ్రిటీషర్లు రంగూన్‌ను ఆక్రమించడం
సి) జపాన్ సైనికుల తిరోగమనం
డి) పైవన్నీ

34. తైవాన్ దీవుల్లో సుభాష్ చంద్రబోస్ ప్రయాణించే విమానం ప్రమాదానికి గురైన సంవత్సరం?
ఎ) 1945 ఆగస్టు 15 బి) 1946 ఆగస్టు 16
సి) 1946 ఆగస్టు 17 డి) 1946 ఆగస్టు 18

35. బ్రిటీషర్లకు బంధీలుగా చిక్కి ఎర్రకోటలో న్యాయ విచారణ ఎదుర్కొన్న జాతీయ సైన్యం ప్రతినిధులు?
ఎ) షాన్‌వాజ్‌ఖాన్ బి) కల్నల్ టి.కె.షెనగల్
సి) బి.ఎస్.ధిల్లాన్ డి) పైవారందరూ

36. భారత సైనికాధికారుల తరపున వాదించి, వారి విడుదలకు తోడ్పడినవారు?
ఎ) బల్లాభాయ్ దేశాయ్ బి) అసఫ్ అలీ
సి) తేజ్ బహదూర్ సప్రూ డి) పైవారందరూ

సమాధానాలు

1) సి	6) డి	11) సి	16) సి	23) ఎ	30) బి
2) డి	7) సి	12) ఎ	17) బి	24) డి	31) ఎ
3) బి	8) బి	13) సి	18) బి	25) సి	32) డి
4) ఎ	9) ఎ	14) సి	19) సి	26) సి	33) డి
5) బి	10) డి	15) ఎ	20) ఎ	27) సి	34) డి
			21) డి	28) ఎ	35) సి
			22) సి	29) డి	36) డి

JOBS ఉద్యోగాలు

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ - **గ్రౌండ్ డ్యూటీ** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 28 **కాంట్రాక్ట్ వ్యవధి:** అయిదేళ్లు
పోస్టులు - ఖాళీలు: మేనేజర్(ఫ్లయిట్ డిస్పాచ్) 14, మేనేజర్(ఆపరేషన్ ఎక్స్‌ప్యాట్ సెల్) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ డిస్పాచ్) 6, ఆఫీసర్ - కాక్ పిట్ 1, అసిస్టెంట్ టెక్నికల్ (లైబ్రరి) 1, డిప్యూటీ మేనేజర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సీనియర్ ఆఫీసర్(ఫ్లయిట్ సేఫ్టీ) 1, సింథటిక్ ఫ్లయిట్ (ఇన్‌స్ట్రక్టర్) 2, అసిస్టెంట్ ట్రైనింగ్ 1
వయసు: 21 ఏళ్లు
అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్(ఎంపిసి) / డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. అదనపు అర్హతల వివరాలకోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి
దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: The Chief of HR, Air India Express Limited, Airlines House, Durbar Hall Road, Near Gandhi Square, Kochi 682016
వెబ్‌సైట్: www.airindiaexpress.in

సిఇఐఎల్

సర్టిఫికేషన్ ఇంజనీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్(సిఇఐఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 23
పోస్టులు - ఖాళీలు: ఇంజనీర్స్(క్యూసీ/ క్యూఏ) 4, సీనియర్ ఇంజనీర్స్ (క్యూసీ/ క్యూఏ) 5, డిప్యూటీ మేనేజర్ (క్యూసీ/ క్యూఏ) 5, ఇంజనీర్ స్పెషలిస్ట్ 6, సీనియర్ ఇంజనీర్ స్పెషలిస్ట్ 2, ఆఫీసర్ 1
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(మెకానికల్/ ప్రొడక్షన్/ మెటలర్జికల్)/ఎంబిఏ(హెచ్‌ఆర్)/ పీజీ(పర్సనల్ మేనేజ్‌మెంట్ & లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 30 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వెబ్‌సైట్: www.ceil.co.in

ఎన్ఐసిఇడి

కోల్‌కతాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా & ఎంటరిక్ డిసీజెస్(ఎన్ఐసిఇడి)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 19
మెడికల్ ఎపిడెమియోలజిస్ట్(సైంటిస్ట్ సి)
ఖాళీలు: 1
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పబ్లిక్ హెల్త్ రీసెర్చ్ విభాగంలో ఆరేళ్ల అనుభవం ఉండాలి.
సీనియర్ రీసెర్చ్ ఫెలో(మెడికల్) **ఖాళీలు:** 12
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో(నాన్ మెడికల్) **ఖాళీలు:** 1
అర్హత: 60 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఫీల్డ్ కన్సల్టెంట్ / మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
డేటా మేనేజర్ **ఖాళీలు:** 1
అర్హత: (డిగ్రీ/ పీజీ)(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
అసిస్టెంట్ డేటా మేనేజర్/ డేటా సెక్రటరీ
ఖాళీలు: 1
అర్హత: డిగ్రీ(కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్) ఉత్తీర్ణత + కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో రెండేళ్ల అనుభవం ఉండాలి.
అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ / అకౌంటెంట్ **ఖాళీలు:** 2
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత విభాగంలో అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీ: సెప్టెంబరు 5
వేదిక: National Institute of Cholera & Enteric Diseases, (NICED II Building within ID & BG Hospital Campus), 57, Beliaghata Main Road, Kolkata - 700010
వెబ్‌సైట్: www.niced.org.in/

ఎన్‌సిఇఆర్‌టి - డిఇఇ

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డిఇఇ)- తాత్కాలిక ప్రాతిపదికన **జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో**ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు: 6**
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్/ మేథమెటిక్స్/ మేథమెటిక్స్ ఎడ్యుకేషన్/ ఇంగ్లీష్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 40 ఏళ్లలోపు ఉండాలి.
వేతనం: నెట్ అర్హత పొందిన అభ్యర్థులకు నెలకు రూ.16,000 కాగా నెట్ స్కోరు లేని అభ్యర్థులకు రూ.14000
ఇంటర్వ్యూ తేదీ: ఆగస్టు 29
వేదిక: Department of Elementary Education(DEE), 4th Floor, Room No. 415, G.B Pant Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi- 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుంటుపల్లి గుర్తింపునకు చర్యలు

కామవరపుకోట : శతాబ్దాల చరిత్ర కలిగిన గుంటుపల్లి బౌద్ధారామాలను ప్రపంచ పర్యాటక కేంద్రంగా గుర్తింపుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జాస్తి వీరాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటుపల్లి ఆరామాలకు సంబంధించి సమగ్ర సమాచారాన్ని ఐక్యరాజ్యసమితి విద్య, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో)కు పంపడం జరిగిందని వీరాంజనేయులు తెలిపారు. గుంటుపల్లి పర్యాటక కేంద్రంగా గుర్తించాలని ప్రధాని మోదీకి, కేంద్ర పర్యాటక మంత్రి మహేష్‌శర్మకు, కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ జనరల్‌కు అనేక పర్యాయాలు విజ్ఞప్తులు చేయడంతో కేంద్ర పురావస్తుశాఖ ఈ మేరకు చర్యలు చేపట్టిందని వీరాంజనేయులు తెలిపారు.

ఉద్యోగి స్వరం



వీఆర్‌ఏలకు పనికి తగిన వేతనం ఇవ్వాలి

కస్సే మహేష్,
మండల వీఆర్‌ఏ సంఘ ప్రతినిధి

వీఆర్‌ఏలకు పనికి తగిన వేతనం అందించాలి. రెవెన్యూ వ్యవస్థలో కిందిస్థాయిలో కష్టపడి పనిచేసే గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్‌ఏ)లను నాలుగో తరగతి ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి. మిగతా ఉద్యోగువలె సౌకర్యాలు కల్పించాలి. తెలంగాణాలో వీఆర్‌ఏలకు వేతన పెంపు చేశారు. అదే విధంగా ఇక్కడ కూడా పనికి తగ్గ వేతనం అందించి ఆదుకోవాలి. వీఆర్‌ఏలను మిగతా ఉద్యోగులవలె రెగ్యులరైజ్ చేయాలి. ప్రమోషన్ పర్సంటేజీ పెంపుదల నిర్వహించాలి

● కామవరపుకోట



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ గురువారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

బోయిగూడెం, బట్టువారిగూడెం, నందమూరుకాలనీ, నాగిరెడ్డిగూడెం, మారుతినగర్, పాతచింతలపూడి, సమ్మెటవారిగూడెం, గాంధీనగర్, వెంకట్రామాబాద్, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఆనందో బ్రహ్మ
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

పైప్‌లైన్ నిర్మాణం పూర్తయ్యేనా..?

● గ్రామస్థులకు తాగునీటి కష్టాలు

● పట్టించుకోని అధికారులు

చింతలపూడి : శివపురం గ్రామానికి తాగునీటి కోసం చేపట్టిన పైపులైన్ల పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించినా అధికారులు పట్టించుకోరా అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం యండపల్లి గ్రామం నుంచి పైపులైను ద్వారా మంచినీరు అందించడానికి రూ.80 లక్షలు మంజూరయ్యాయి. యేడాది కిందట పనులు ప్రారంభించి ఓవర్‌హెడ్ ట్యాంకు, షంపు నిర్మాణం పూర్తి చేశారు. అయితే మూడు కిలోమీటర్ల పొడవున పైపులైను వేయాల్సి ఉంది. ఈ పనులు ఆరునెలలుగా చేపట్టకుండా నిలిపివేశారు. 90 వేల లీటర్ల కెపాసిటీ గల ట్యాంకు నిర్మాణం పూర్తయినప్పటికీ పైపులైను నిర్మాణం పూర్తిచేయకపోవడం వలన తాగునీటి అవసరాలకు ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు.

యండపల్లి నుంచి నీరు మళ్లించడమే లక్ష్యం..

తమ్మిలేరు ఏటిగట్టున ఈ గ్రామం ఉన్నప్పటికీ గ్రామంలో మంచినీరు బోరు పడకపోవడంతో యండపల్లి గ్రామంలో బోరు వేసి పైపులైను ద్వారా నీరు మళ్లించడం ఈ పథకం ఉద్దేశం. అయితే పనులు నిలిచిపోవడంతో సుమారు 50 మంది గ్రామస్థులు మీకోసంలో కలెక్టర్‌కు తమ గోడును వెల్లడించారు. దీంతో కలెక్టర్ గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్‌ఈకి పనులు ప్రారంభించాలంటూ ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో కూడా పనులు నిలిచిపోవడంతో అధికారులపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది జరిగి నెలలు దాటుతున్న సమస్య పరిష్కారం కాలేదు. కలెక్టర్ ఆదేశాలను గౌరవించి పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



శివపురంలో నిర్మాణం పూర్తయిన వాటర్ ట్యాంక్

టంగుటూరిని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

చింతలపూడి : కాంగ్రెస్ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు 147వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి కార్యదర్శి థామస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1972 ఆగస్టు 23న ఒంగోలులో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు న్యాయవాదిగా పనిచేస్తూ గాంధీ పిలుపుతో స్వాతం త్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ, మరో 14 ప్రాజెక్టులు ఆయన హయాంలో ప్రారంభించారన్నారు. వెంకటేశ్వర యూనివర్శిటీ ఆయన హయాంలోనే ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో సుందరం, వేట వెంకన్న, చీకటి జగపతిరావు, ఎస్.మూర్తజా ఆలీ, తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరి జయంతి వేడుకను నిర్వహిస్తున్న దృశ్యం

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

లింగపాలెం : రసాయన ఎరువులు తగ్గించుకుని సేంద్రీయ ఎరువులు వాడటం వలన రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని చింతలపూడి సహాయ వ్యవసాయ సంచాలకులు పీజే బుజ్జిబాబు అన్నారు. కలరాయినగూడెం గ్రామంలో బుధవారం చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్ర మంలో భాగంగా రైతులకు అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ బుజ్జిబాబు రైతులు ఇష్టానుసారంగా మందులు వాడరాదని, అవసరం మేరకు మాత్రమే మందులు వాడితే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని అన్నారు. భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడి దిగుబడులు పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ గెద్దల సాగర్, లింగపాలెం వ్యవసాయాధికారి డి.రాధిక, ధర్మాజీగూడెం వ్యవసాయ విస్తరణ అధికారి జె. నరసింహరాజు, ఎంపీహెచ్‌ఈవోలు, టి. సురేష్, టి. నాగరాజు, రైతులు నందిగం శ్రీధర్ బాబు, నందిగం శ్రీకృష్ణవరప్రసాదు, మునునూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏడీఏ బుజ్జిబాబు

చింతలపూడి : రైతులు వ్యవసాయంలో వస్తున్న మార్పులు అవగాహన చేసుకుని సేద్యం చేపడితే అధిక దిగుబడులు సాధించుకోవచ్చని వ్యవసాయశాఖ సహాయసంచాలకులు పీజీ బుజ్జిబాబు అన్నారు. బుధవారం రాఘవాపురంలో చంద్రన్న రైతు క్షేత్రం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ప్రదర్శనలను నిర్వహించి రైతులు అనుసరించాల్సిన పద్ధతులను తెలియజేస్తామని, భూసార పరీక్షలను రైతులు విధిగా చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వి.ప్రదీప్‌కుమార్, నీటి సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ప్రాణాంతక వ్యాధులు దూరం

చింతలపూడి : మండలంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్‌లలో 15 ఏళ్లలోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశామని, ఇంకా మిగిలి ఉన్న, పాఠశాలలకు రాని విద్యార్థులకు అంగన్‌వాడీ సెం టర్లు, ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సూపర్‌వైజర్ ఎస్‌కే అబ్రార్‌హుస్సేన్ తల్లిదండ్రులకు సూచించారు. యర్రగుంటపల్లి పాఠశాలలో మిగిలిపోయిన కొందరు విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని, అది వారి పిల్లల ఆరోగ్య భద్రతకు పనిచేస్తుందని అన్నారు. ప్రత్యేకంగా కొన్ని అంగన్‌వాడీ సెంటర్‌లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అర్జునరావు, దావల్‌బీ, సునీత, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

లింగపాలెం : మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ధర్మాజీగూడెం ఎస్‌బీఐ పరిధిలో అధికారులు సోపానం ఇంటర్వ్యూలను నిర్వహించారు. ధర్మాజీగూడెం ఎస్‌బీఐ పరిధిలో ధర్మాజీగూడెం, మఠంగూడెం, కొణిజర్ల గ్రామాలకు చెందిన సుమారు 350 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు అభ్యర్థులు రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. ముందుగా అభ్యర్థులకు బయోమెట్రిక్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడంతో అభ్యర్థులు నానా అవస్థలు పడ్డారు. అభ్యర్థులు సమాయానికి హజరైనా సర్వర్ సమస్యతో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తింది. కార్యాలయ ప్రాంగణమంతా దరఖాస్తుదారులతో కిక్కిరిసిపోయింది. అధిక మొత్తంలో దరఖాస్తుదారులు ఒక్కసారిగా రావడంతో ఇంటర్వ్యూలు నిర్వహించే ట్యాబ్‌లు సరిగా పనిచేయకపోవడంతో అభ్యర్థులు తోపులాటలతో కొద్దిసేపు ఇంటర్వ్యూలు నిలుపుదల చేశారు. ఎట్టకేలకు సాయింత్రం నుంచి సర్వర్‌లు పనిచేయడంతో అభ్యర్థు లను క్యూ పద్ధతిలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణకుమారి, ధర్మాజీగూడెం ఎస్‌బీఐ సిబ్బంది ఆనంద్, జూనియర్ అసిస్టెంట్ అశోక్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

మట్టి విగ్రహాలనే వాడండి

చింతలపూడి : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలనే వినియోగించాలని యర్రగుంటపల్లి సర్పంచ్ ఎస్.వరలక్ష్మి విద్యార్థులకు సూచించారు. చింతలపూడి మండలం పంతంగులగూడెం గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన మట్టి విగ్రహాల ప్రదర్శనలో ఆమె పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గోపాలకృష్ణ మాట్లాడుతూ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసే విగ్రహాలు కాలుష్యాన్ని పెంచుతాయన్నారు. కార్యక్రమంలో బుల్లా శారదాదేవి, ఎంపీటీసీ తిరుపతిరావు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల పంపిణీ

కామవరపుకోట : పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని ఆదిత్య స్కూల్ విద్యార్థులు బుధవారం మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామస్థులు చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.విజయదుర్గ, కరస్పాండెంట్ కె.ప్రభాకర్‌రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసులపై అవగాహన ఉండాలి

చింతలపూడి : విద్యార్థులకు సివిల్ సర్వీసులపై హైస్కూల్ స్థాయి నుంచే అవగాహన ఉండాలని సివిల్ సర్వీసుకు ఎంపికైన గంధం నవీన్, నాగమధు విద్యార్థులకు సూచించారు. హాయగ్రీవ పాఠశాలలో బుధవారం సివిల్ సర్వీసు కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సర్వీసులకు అధికంగా ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులు వెళుతున్నారని, దక్షిణాది రాష్ట్రాల్లో దీనిపై హైస్కూలు స్థాయి నుంచి అవగాహన లేకపోవడంతో తక్కువ మంది సివిల్స్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఆరో తరగతి నుంచే దినపత్రికలు చదవడం, పుస్తక పఠనం చేయడం, సృజనాత్మక ఆలోచనలను పెంచుకోవడం చేయాలన్నారు. సదస్సులో ప్రిన్సిపాల్ శివకుమార్, డైరెక్టర్లు కృష్ణకిషోర్, ఉమామహేశ్వరరావులు పాల్గొన్నారు.

అర్హులకే ఉపాధి సోపానం రుణాలు

పెదవేగి : అర్హులైన అభ్యర్థులకే ప్రభుత్వం చేపట్టిన స్వయం ఉపాధి సోపానం ద్వారా రుణాలు అందిస్తామని పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య తెలిపారు. పెదవేగి మండలం చక్రాయగూడెం, ముండూరు, కె.కన్నాపురం గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ముండూరు యూనియన్ బ్యాంకు మేనేజర్ సురేష్‌బాబు అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించారు. ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అందులో అర్హులైన అభ్యర్థులను రుణాల మంజూరుకు పారదర్శక విధానంలో ఎంపిక చేస్తామని ఈ సందర్భంగా ఎంపీపీ బక్కయ్య చెప్పారు.

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో
అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9666154602

ఉద్యోగి స్వరం



ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట సమస్యలు పరిష్కరించాలి

రావి అరుణశివాజీ,
ఉపాధి హామీ ఉద్యోగి, రామారావుగూడెం

గ్రామాల్లో అన్ని ప్రభుత్వ పథకాలకు, శాఖలకు ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేసిన నేపథ్యంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పనిభారం పెరిగింది. ఒక్కొక్క గ్రామంలో 700 నుంచి 3 వేల మంది వరకు ఉపాధి కల్పించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనాన్ని దీంతోపాటు పనిచేసిన కాలంలోనే కాకుండా సంవత్సరమంతా జీతాలు అందించి ఆదుకోవాలి. వారి డిమాండ్లను సహృదయంతో పరిశీలించాలి.

● దెందులూరు


రామారావుగూడెంలో వ్యాక్సిన్ వేస్తున్న చిత్రం

రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీ

దెందులూరు : మండలంలోని పలు గ్రామాల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు తట్టు, పొంగు వ్యాధులు రాకుండా ఉచిత వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం రామారావుగూడెం, తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ, ఆరోగ్యకార్యకర్త, ఆశా, వాలంటీర్ల ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్‌ను అందజేశారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు : 9912392539
పెదపాడు : 9491555163
పెదవేగి : 9440614633

ప్రయోగాలతో ఆకట్టుకున్న విద్యార్థులు

● సమస్యల పరిష్కారానికి భావి శాస్త్రవేత్త సూచనలు, సలహాలు

పెదవేగి : పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, కాలుష్య నివారణ, మత్తుపదార్థాల వాడకంతో కలిగే అనారోగ్యం, అనర్థాలు, వాటినుంచి బయటపడే మార్గాల అన్వేషణపై భావిశాస్త్రవేత్తలు ఆలోచనలు చేస్తున్నారు. దీనికోసం పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సహకారంతో తమవంతు కృషిచేస్తున్నారు. ప్రయోగాలతో అనుకూల ఫలితాలను రాబట్టవచ్చని నిరూపిస్తున్నారు. చిన్ననాటినుంచే దేశ సమగ్రత, ఆరోగ్య భారతం వంటి అంశాల్లో ప్రయోగాలు చేస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులను ప్రయోగాలవైపు మళ్ళించడానికి ప్రభుత్వం తనవంతు కృషిని అందిస్తోంది. ఏటా ప్రదర్శనలను ఏర్పాటుచేసి, ఆసక్తి ఉన్న విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తోంది. పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయం(జేఎన్వీ)లో రెండురోజులపాటు జరిగిన క్లస్టర్ పోటీల్లో 8జిల్లాలు, కేంద్రపాలిత ప్రాంతం యానాం నుంచి వచ్చిన విద్యార్థులు వివిధ ప్రయోగాలతో అందరినీ ఆలోచింపచేశారు. పెరుగుతున్న మత్తుపదార్థాల వినియోగం,


ప్రయోగాన్ని వివరిస్తున్న విద్యార్థి

వాటి దుష్ఫలితాలు, పెరుగుతున్న భూతాపం, రసాయనిక ఎరువుల వాడకంతో కలిగే నష్టాలు, పచ్చదనం- పరిశుభ్రత, రీసైక్లింగ్, సేంద్రీయసాగుతో కలిగే లాభాలు వంటి అంశాలపై విద్యార్థులు తమదైన శైలిలో ప్రదర్శనల ద్వారా స్పందించారు. వీరి ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఓజోన్ పొరకు పొంచి ఉన్న ప్రమాదం



సూర్యరశ్మినుంచి జీవజాతులను పరిరక్షించే ప్రధాన రక్షణ కవచం ఓజోన్ పొర. అతి నీలలోహిత కిరణాలు భూమిపై పడకుండా ఈ ఓజోన్ పొర కాపాడుతుంది. కానీ నేడు ఈపొరకు ప్రమాదం వాటిల్లింది. దీనికి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఓజోన్ పొర దెబ్బతింటే భూతాపం పెరిగి, మానవ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. ఓజోన్ పొరను కాపాడడానికి కాలుష్య నివారణ చర్యలు తీసుకోవాలి. దీంతోపాటు పచ్చదనం పెరగాలి. దీనికోసం ఎవరికివారు కనీస స్థాయిలోనైనా చెట్లను పెంచాలి. వృక్ష సంరక్షణ సామాజిక బాధ్యతగా అందరూ భావించాలి. పెరిగే ప్రతి చెట్టును కాపాడాలి. చెట్లను కాపాడితే అవే మనల్ని కాపాడుతాయి. దీనికోసం ప్రతివ్యక్తి ప్రతినబూనాలి.

- వసంత, 10వ తరగతి, యానాం


పోతునూరు హైస్కూలులో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఆంధ్రకేసరికి ఘన నివాళి

దెందులూరు : ప్రతీ విద్యార్థి.. ఆదర్శవంతమైన నాయకుడు టంగుటూరు ప్రకాశం పంతులును అనుసరిస్తూ ఉన్నత వ్యక్తిత్వంతో ఎదగాలని దెందులూరు విజయనగేష్ డీఈడీ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. బుధవారం దెందులూరులోని విజయనగేష్ డీఈడీ కళాశాలలో దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రకాశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోతునూరు జడ్పీహైస్కూలులో సీనియర్ ఉపాధ్యాయులు తెర్లి అప్పారావు ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎంతో హుందాగా నీతినిజాయితీలతో పలు పదవులు నిర్వహించిన ప్రకాశం పంతులు నిత్యస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు, విద్యార్థులు పాల్గొన్నారు.


పోతునూరులో చంద్రన్నరైతు క్షేత్రంపై అవగాహన సదస్సు

పోతునూరులో చంద్రన్నరైతుక్షేత్రం

దెందులూరు : ప్రతీరైతు తమ పొలాల్లో భూసార పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ ఏడీ నరేంద్ర అన్నారు. బుధవారం మండలంలోని పోతునూరు గ్రామంలో సర్పంచ్ జక్కుల దాసు, విస్తరణ అధికారులు నాయుడు, షాబాజ్‌ల ఆధ్వర్యంలో చంద్రన్న రైతుక్షేత్రంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూ సార పరీక్షలు చేయించడం వల్ల ఏ భూమిలో ఏ పంట పండుతుంది, ఎంత మేర ఎరువులు వాడవచ్చో తెలుస్తుందన్నారు. అలాగే పొలంగట్లపై కంది, తదితర పంటలను వేసి రైతులు అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, మద్దతు ధర వంటివాటిపై దృష్టి సారించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌వోలు, రైతులు పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుదాం

పెదవేగి : పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయకులనే పూజిద్దామని విజ్ఞాన్ గ్లోబల్‌జెన్ స్కూల్ ప్రిన్సిపాల్ బీఎన్ఎస్.మణి తెలిపారు. పెదవేగి మండలం భోగాపురంలోని విజ్ఞాన్ స్కూల్‌లో మట్టి, పిండితో కూరగాయలు, తులసి, పూలమొక్కలతో కూడిన విత్తనాలను ఉంచి, విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మణి మాట్లాడుతూ వినాయక పూజ అనంతరం విగ్రహాన్ని కుండీలలో నిమజ్జనం చేస్తే అందులో ఉన్న విత్తనాలు మొలకెత్తి, ఇంటి ఆవరణలో ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తాయన్నారు. దీంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ఈ మట్టి వినాయక ప్రతిమలు దోహదపడతాయని ఆమె చెప్పారు. పాఠశాల మేనేజర్ బి. అప్పారావు మాట్లాడుతూ విగ్రహాల తయారీతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. 500వరకు మట్టి విగ్రహాలను తయారు చేశామని, వీటిని ఏలూరులోని శ్రీవేంకటేశ్వర స్వామి గుడిదగ్గర భక్తులకు గురువారం ఉచితంగా పంపిణీ చేస్తామని ఆయన వివరించారు.


శ్రీ సాయి హై స్కూల్లో మట్టి వినాయకులతో విద్యార్థులు

సాయినగర్ శ్రీసాయి హైస్కూల్‌లో కరస్పాండెంట్ బోయపాటి వెంకటేశ్వరరావు సమక్షంలో విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు. తయారు చేసిన విగ్రహాలను ప్రదర్శనగా ఉంచి, శివుడు, పార్వతి, కుమారస్వా మి, వినాయకుడు వేషధారణలతో విద్యార్థులు అలరించారు.


పెదపాడులో చంద్రన్న బీమా చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే


దెందులూరులో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

చంద్రన్న బీమాతో పేదలకు ధీమా..

● లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదపాడు : ఆపదలో ఉండి, వైద్యపరంగా ఆర్థికసాయం అవసరమైన వారికి, తోడ్పాటునందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న చంద్రన్న బీమా పేదలకు ఎంతగానో ఉపయోగపడుతోందని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు మండలంలో చంద్రన్న బీమా ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందిన 73 మంది లబ్ధిదారులకు 48 లక్షల రూపాయల చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ చంద్రన్న బీమా చేయించేలా తగు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరు శ్రావణి, జడ్పీటీసీ కూర పాటి మార్తమ్మ, టీడీపీ నాయకులు బొప్పన బాజ్జి, ఖండవల్లి జరహో, పొలుపర్తి కన్నారావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

దెందులూరు : రాష్ట్రం 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఇచ్చినమాటకు కట్టుబడి ప్రతీ హామీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పక్కాగా అమలు చేస్తున్నార ని, పేదలకు ఆదుకునేందుకు చంద్రన్న బీమాను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. బుధవారం దెందులూరు మండలంలోని సీతంపేట, దోసపాడు, గాలాయిగూడెం, దెందులూరు, పోతునూరు, సోమవరప్పాడు, జోగన్నపాలెం గ్రామాలకు చెందిన మొత్తం 22 మంది ఇటీవలకాలంలో మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాలకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఎంపీపీ సుశీల, జడ్పీటీసీ సక్కుకుమారి ఆధ్వర్యంలో ఏడు లక్షల 30 వేల రూపాయల నగదును చంద్రన్న బీమా లబ్ధిదారుల కుటుంబాలకు వెలుగుశాఖ ఏపీఎం దాసరి సునీత ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లుబాబు), జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్, ఎస్సీసెల్ నాయకులు పప్పల జనార్ధనరావు, ధూళిపాల నాగేంద్రవరప్రసాద్ ఉన్నారు.

ఆర్తులకు అండగా చంద్రన్న బీమా

పెదవేగి : కుటుంబానికి అండగా ఉండే యజమాని అకాల మరణంతో కుంగిపోయే కుటుంబాలను చంద్రన్న బీమా ఆదుకుంటుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రన్న బీమా సొమ్ము లబ్ధిదారులకు ప్రభాకర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ యాజమాని దుర్మణంతో ఎన్నో కుటుంబాలు ఆధారం కోల్పోయి, వీధిన పడుతున్నాయని ఆయన ఆవేదనగా చెప్పారు. అలాంటివారి పరిస్థితిని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చంద్రన్న బీమా పథకాన్ని ప్రారంభించారన్నారు.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జూలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

చెప్పగలరా? : నాలుగు

రొయ్య ధర పెరిగింది

పట్టుబడులు లేవు
రైతుకు ప్రయోజనం లేదు

భీమవరం: రొయ్యల ధరలు స్వల్పంగా పెరగడంతో రైతులకు ఆశాజనకంగా ఉంది. కౌంట్ ధర రూ.10 నుంచి రూ.40 వరకు పెరుగుదల ఉండడంతో రైతులకు లాభసాటిగా మారింది. ప్రస్తుతం రైతుల వద్ద పట్టుబడులకు రొయ్యలు లేవు. సుమారు 25శాతం లోపు చెరువుల్లో మాత్రమే రొయ్యలు ఉండడంతో ఉద్దేశపూర్వకంగానే ట్రేడర్లు, ఎగుమతిదారులు ధరలు పెంచారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. 12రోజుల నుంచి పెరిగిన ధరలు కొనసాగుతున్నాయి. రెండు రోజుల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నా ఆశాజనకంగానే ఉన్నాయి. ఈ నెల 10 నాటికి పెరిగిన ధరల్లోనే ఇప్పటికీ కొనసాగుతూ పైన చోటు చేసుకున్న మార్పులు అటు.. ఇటు జరిగాయి. ప్రస్తుతం పట్టుబడులు పడుతున్న వారికి ధరలు ఆశాజనకంగానే ఉన్నాయి.

కొంతకాలంగా వాతావరణంలో మార్పులతో రొయ్యలకు వైరస్ సోకింది. ఆకస్మికంగా ఎండ, తరువాత చల్లటి వాతావరణం, వానలతో ఉష్ణోగ్రత తగ్గిపోవడంతో వ్యాధులు సోకుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. తెల్లమచ్చల వ్యాధి, విబ్రియో వంటివి సోకిన కారణంగా గత పక్షం రోజుల్లో పట్టుబడులు వేగం అందుకున్నాయి.

పెరిగిన రొయ్యల ధరలు ఇలా..

25 కౌంట్	రూ.500 నుంచి రూ.520
30 కౌంట్	రూ.450 నుంచి రూ.470
40 కౌంట్	రూ.400 నుంచి రూ.425
50 కౌంట్	రూ.360 నుంచి రూ.375
60 కౌంట్	రూ.340
70 కౌంట్	రూ.305
80 కౌంట్	రూ.285 నుంచి రూ.300
90 కౌంట్	రూ.260
100 కౌంట్	రూ.245

దీనివల్ల కోట్లాది రూపాయలు విలువైన రొయ్యలను కౌంట్ పెరగకుండానే విక్రయించారు. దీనికి తోడు ధర కూడా తగ్గుముఖం పట్టడంతో అయినకాడికి పట్టుబడులు పట్టేశారు. చెరువులు ఖాళీ అయ్యాయి. కోట్లాది రూపాయల ఆదాయం తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ ఆశాజనకమైన ధరలు లభించడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం కొత్త సాగుకు కసరత్తు ఇప్పటికే ప్రారంభించారు. ఈనెల ఆఖరి నుంచి మొదలై వచ్చే నెలలో భారీగా రొయ్యపిల్లలను వేయటానికి రైతులు సిద్ధమవుతున్నారు. ఇందుకు చెరువులను సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం రొయ్యపిల్ల ధర కూడా అధికంగా 35పైసలు పలుకుతోంది. ఈ ధర కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. వచ్చే నెలకు కనీసం 25 వేల ఎకరాలలో సాగు కొత్తగా ఆరంభమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ట్రేడర్లు, ఎగుమతిదారుల వైఖరి కారణం

ప్రస్తుతం చెరువుల్లో రొయ్యలు లేవు. వాతావరణం కారణంగా పట్టుబడులు బాగా పెరిగాయి. ఫలితంగా చెరువులు ఖాళీ అయ్యాయి. దాదాపు 20 శాతం మించి చెరువుల్లో రొయ్యలు లేవు. ఇలాంటి తరుణంలో వారం, పది రోజులుగా రొయ్యల ధరలు పెరిగాయి. ఎక్కువ మంది రైతుల దగ్గర రొయ్యలు ఉన్నప్పుడు ఈ ధరలను తగ్గించి వేస్తున్నారు. ఈ విషయంలో ఎగుమతిదార్లు, ట్రేడర్లు ఉద్దేశపూర్వక వైఖరి అవలంబిస్తున్నారని భావిస్తున్నాం. ప్రభుత్వం ఇటువంటి పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రైతులను ఆదుకోవాలి.

వేగేశ్న సత్యనారాయణరాజు
రొయ్యరైతుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



ట్రాక్టర్ కింద చిక్కుకున్న మృతదేహాలు

ట్రాక్టర్ ఢీకొని ఇద్దరి మృతి

పెనుగొండ: పొట్టకూటికోసం కూలి పనులకు బయలుదేరిన ఇద్దరిని ట్రాక్టర్ ఢీకొనడంతో మృతి చెందారు. పెనుగొండ కెనాల్‌రోడ్డులో బెయిలీ వంతెన సమీపంలో బుధవారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో రామచంద్రరావు పేటకు చెందిన షేక్ బాబాజాన్ (42), చెరుకువాడకు చెందిన బొక్కా దుర్గాప్రసాద్(17) మృతి చెందారు. వారిద్దరూ రోజు కూలికి వెల్డింగ్ పని చేస్తారు. బుధవారం ఉదయం ఇద్దరు మోటార్ సైకిల్‌పై పనికి బయలుదేరారు. బొక్కా దుర్గాప్రసాద్ బైక్ నడుపుతుండగా బాబాజాన్ వెనుక కూర్చున్నాడు. లింగాల వీధి నుంచి కెనాల్ రోడ్డులో ఫ్లైఓవర్ వైపు వెళ్తున్న వారిని మార్టేరు వైపు వెళ్తున్న ఇటుకల లోడు ట్రాక్టరు ఢీకొట్టింది. సంఘటనాస్థలంలోనే ఇద్దరు ప్రాణాలు విడిచారు. ట్రాక్టరు ట్రాలీ కింద మృతదేహాలు ఇరుక్కుపోయాయి. పోలీసులు మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు బాబాజాన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దుర్గాప్రసాద్ అవివాహితుడు. వారిద్దరి రోజువారీ కూలిపైనే కుటుంబాలు ఆధారపడ్డాయి. ఈ సంఘటనపై పెనుగొండ ఎస్‌ఐ కిరణకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో 8.6 మి.మీ వర్షపాతం

ఏలూరు సిటీ: జిల్లాలో గత 24 గంటల్లో 8.6 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఉంగుటూరు మండలంలో 54.8, నల్లజర్ల 51.2, గోపాలపురం 44.2, దేవరపల్లి 45.4, ఏలూరు 24.2, దెందులూరు 18.6, నిడమర్రు 22.4, కాళ్ల 25, జంగారెడ్డిగూడెం 16.4, బుట్టాయిగూడెం 27, జీలుగుమిల్లి 4, కామవరపుకోట 4.2, ద్వారకాతిరుమల 2, చాగల్లు 16.2, నిడదవోలు 2.2, భీమడోలు 5.2, పెదవేగి 16.8, ఆకివీడు 9.2, ఉండి 4.2, మొగల్తూరు మండలంలో 8.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కల్తీ బాసు..!

బాసుమతిలో.. సేమ్యా బియ్యం
సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు
మోసపోతున్న ప్రజలు

పాలకొల్లు: సన్నటి పొడవైన బియ్యం.. చూడగానే చేతితో తాకాలనిపించే అందం.. పట్టుకుంటే జారిపోయే నునుపు. వండి వడ్డిస్తే ఘుమఘుమలాడే సువాసనలు.. నోరూరించే జిహ్వ చాపల్యం.. వెరసి బాసుమతి బియ్యం బిర్యానీ. దీనిని ఇష్టపడని వారెవరు ? జనంలోవున్న ఈ క్రేజీనే కల్తీదారులు చక్కగా సొమ్ము చేసుకుంటున్నారు. నాణ్యమైన బాసుమతి బియ్యంలో బియ్యాన్ని పోలిన సేమ్యా బియ్యం కలిపి చక్కగా మోసగిస్తున్నారు. ఈ బియ్యంతో చేసిన బిర్యానీలో మసాలాలు, పలావుకు సంబంధించిన సరకులు అన్నీ కలిపితే నోరూరించే బిర్యానీ తయారవుతుంది.

పలురకాల బాసుమతి బియ్యంలో నాలుగింట ఒక వంతు సేమ్యా బియ్యం కలుస్తున్నాయి. బిర్యాని తయారైన తరువాత అన్నం మెతుకులను నలిపిచూస్తే అది సేమ్యా పదార్ధంగా వెల్లడవుతున్నది. ఇటీవల బాసుమతి బియ్యం అతిసన్నగా ఉండటమే కాకుండా సుమారు ముప్పాతిక అంగుళం పొడవుతో మార్కెట్‌లోకి వస్తున్నాయి. అంత పొడవైన బియ్యం పండించడం సాధ్యం కాదనేది పరిశీలకుల మాట. అయితే బాసుమతి బియ్యం నాణ్యతను బట్టి రూ.120 నుంచి రూ. 160 ధర పలకడంతో కల్తీలకు తెరతీశారు. సేమ్యా బియ్యం తయారీకి కిలో రూ.30 నుంచి రూ.40 వరకు మాత్రమే ఖర్చు అవుతుందని వాటిని బాసుమతి బియ్యంలో కలపడం ద్వారా రెండు రెట్లు లాభం వస్తుందని తెలుస్తోంది. బిర్యాని సాకాహారమైనా, మాంసాహారమైనా వండిన తర్వాత సహజంగానే రుచి కనిపించడంతో వినియోగదారులు సేమ్యా మోసాన్ని గమనించలేకపోతున్నారు.

కల్తీ నిరోధక శాఖ అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహిస్తే నకిలీ బాసుమతి బియ్యం గుట్టు రట్టు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల జిల్లాలోని అనేక ప్రాంతాల్లో మొబైల్ పద్ధతిలో బిర్యాని విక్రయిస్తున్నారు. కొందరు అతి తక్కువ ధరకు ప్లేట్ బిర్యాని రూ.40, రూ.60, రూ.80 చొప్పున అమ్మకాలు జరుపుతున్నారు. కిలో బియ్యం రూ.100 పైబడి కొనుగోలు చేసి తక్కువ ధరకు బిర్యాని అందించడం సాధ్యంకాదు. కేవలం బాసుమతిని పోలిన నకిలీ బియ్యం ద్వారానే ఇది సాధ్యమని పరిశీలకులు చెబుతున్నారు. ఆరోగ్యంపైన ఇది ప్రభావం చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు.

నంధ్యాల పోరు.. బెట్టింగ్ జోరు

ఎన్నికల రోజు లక్షలాది రూపాయల పందాలు

భీమవరం క్రైం: కర్నూలు జిల్లా నంధ్యాల అసెంబ్లీ స్థానానికి బుధవారం జరిగిన ఎన్నికలపై బెట్టింగ్‌లు భారీ స్థాయిలో జరిగాయి. తమ పార్టీ గెలుస్తుందని ఒక వర్గం, లేదు తమ పార్టీయే గెలుస్తుందని మరో వర్గం ఎక్కడికక్కడ ధీమా వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజులుగా లక్షలు, కోట్లలో పందాలు కడుతున్నారు. ఏ గ్రామాల్లో చూసినా నంధ్యాల ఉపఎన్నికపై చర్చ చోటు చేసుకోవడం గమనార్హం. భీమవరం ప్రాంతంలో పందాలంటే కాలు దువ్వే జూదగాళ్లు ఎక్కువగా ఉండడంతో ఈ ప్రాంతంలో పందాల పై మంచి జోరు కొనసాగుతుంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో జరిగే కోడిపందాల ఎలా తరహాలో నంధ్యాల ఎన్నిక పందాలు సాగుతున్నాయి. కొందరు టీడీపీకి 10 వేలు ఓట్లు మెజార్టీ వస్తుందని, మరికొందరు 20 వేలు ఓట్ల మెజార్టీ వస్తుందని, మరి కొందరు 30 వేలు మెజార్టీ వస్తుందని పందెం కడుతున్నారు. మరోవైపు వైసీపీ వారు కూడా తమ పార్టీకి 20 వేల మెజార్టీ వస్తుందని, 30 వేలు పైన మెజారిటీ వస్తుందని పందెం కట్టడం గమనార్హం. అసలు ఉపఎన్నికల్లో ఏ పార్టీ నెగ్గుతుందా అన్న సందేహాలు ప్రతిఒక్కరిలో కనపడుతున్నాయి. భీమవరం చుట్టుపక్కల ప్రాంతాల్లో బుధవారం ఒక్కరోజే సుమారు రూ.30 నుంచి రూ.50లక్షల వరకు పం దాలు జరిగినట్లు సమాచారం. నంధ్యాల ఉపఎన్నికల్లో ఏ పార్టీ నెగ్గినా పందెం కట్టిన వారిలో సగం మంది వీధిన పడాల్సిందే.

'భోజనం' రోల్ మోడల్ పశ్చిమ

1 నుంచి కాగిత రహిత విధానంలో కార్యకలాపాలు
ప్రత్యేక యాప్‌లో విద్యార్థుల వివరాలు రోజూ అప్‌లోడ్

ఏలూరు అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకానికి పశ్చిమ గోదావరి జిల్లాను రోల్‌మోడల్‌గా పాఠశాల విద్యాశాఖ ఎంపిక చేసింది. సెప్టెంబరు 1 నుంచి భోజన పథకం అమలును కాగిత రహిత విధానంలో జిల్లాలో నిర్వహించి, జయాపజయాలను బేరీజు వేసుకుని తదుపరి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఇదే విధానాన్ని వర్తింపచేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు భోజన పథకం వినియోగించుకుంటున్న విద్యార్థుల వివరాలను సీఎస్ఈ ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌కు ఏరోజుకారోజు హెచ్‌ఎంలు వివరాలను అప్‌లోడ్ చేసేవారు. ఇక క్షేత్రస్థాయిలో ప్రతీ నెలా భోజన పథకం బిల్లులను హెచ్‌ఎంలు తయారుచేసి సంబంధిత మండల విద్యాధికారికి అందజేస్తే వాటిపై పరిశీలన జరిపి బిల్లుల చెల్లింపునకు ట్రెజరీకి పంపేవారు. అక్కడ ఎటువంటి కొర్రీలు లేకుండా ఉంటే బిల్లు మొత్తం సంబంధిత ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ బ్యాంకు ఖాతాకు జమ అయ్యేవి. సెప్టెంబరు 1వ తేదీ నుంచి జిల్లాలో అమలు కానున్న కాగిత రహిత విధానంలో ఇటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్న భోజనం తీసుకునే విద్యార్థుల వివరాలను స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏ రోజుకారోజు సీఎస్ఈ ప్రత్యేక యాప్‌కు అప్‌లోడ్ చేయాలి.

ప్రతీ నెలా చివరి రోజున పాఠశాలల వారీగా ఎంత మంది భోజన పథకాన్ని వినియోగించుకున్నది యాప్‌కు అందిన వివరాలు ద్వారా లెక్క తేల్చి సీఎస్ఈ నుంచే నేరుగా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీల బ్యాంకు ఖాతాలకు బిల్లు మొత్తాన్ని ఇక మీదట జమ చేయనున్నారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో భోజన పథకం బిల్లులను తయారు చేయాల్సిన బాధ్యతలు మండల విద్యాధికారులకు ఉండవు. దీంతో భోజన పథకం అమలు తీరుతెన్నులకు మాత్రమే ఎంఈవోలు పర్యవేక్షణా బాధ్యతలు నిర్వహిస్తారు. జిల్లాలో 3,324 పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలవుతుండగా వీటిలో ఐదు శాతం పాఠశాలలు (సుమారు 150) నుంచి రోజువారీ భోజన పథకం వినియోగించుకుంటున్న విద్యార్థుల వివరాలు ప్రత్యేక యాప్‌నకు అప్‌లోడ్ కావటం లేదు. ఇదే విషయాన్ని గమనించిన ఉన్నతాధికారులు సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలను పిలిపించుకుని వారి నుంచి వివరణ తీసుకున్నారు. ఇక మీదట ప్రతీ రోజూ భోజన పథకం ముగిసిన వెంటనే ఎంత మంది విద్యార్థులు వినియోగించుకున్నది వివరాలను తప్పనిసరిగా యాప్‌కు అప్‌లోడ్ చేస్తామని లిఖితపూర్వకంగా హామీ తీసుకున్నారు. బాధ్యతారాహిత్యంగా ఎవరైనా యాప్‌కు వివరాలు అప్‌లోడ్ చేయకపోతే సంబంధిత రోజుకు సంబంధించి బిల్లు మొత్తం ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీకి జమ చేయరు. ఈ తప్పిదానికి స్కూలు హెచ్‌ఎంలనే బాధ్యులుగా చేస్తారు. రాగల రెండు నెలల పాటు జిల్లాలో నూతన విధానంలో భోజన పథకం అమలును పర్యవేక్షించి ఆ తదుపరి ఇదే విధానాన్ని అన్ని జిల్లాలకు విస్తరిస్తారు. నూతన విధానం వల్ల భోజన పథకం నిర్వాహకులకు ఏ నెలకు ఆ నెల సకాలంలో బిల్లులను ఎటువంటి ఆటంకాలు, జాప్యం లేకుండా చెల్లించడానికి దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

కిరోసిన్ ఆవిరి?

డీలర్ల వద్ద లక్షా 20 వేల లీటర్ల మిగులు
ఆదేశాలు ఇవ్వని ప్రభుత్వం
తరుగుదల బాధ్యత ఎవరిది

తణుకు : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే నిత్యావసర సరుకుల్లో కిరోసిన్ ఉండేది. అందరికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడంతో జూన్ నుంచి రేషన్ దుకాణాల్లో కిరోసిన్ సరఫరా నిలిపివేశారు. దీంతో జిల్లావ్యాప్తంగా 48 మండలాల్లో జూన్ నాటికి ఆయా రేషన్ షాపుల వద్ద లక్షా 20 వేల లీటర్ల మిగులు ఉంది. దీనిని ఏం చేయాలనే దానిపై అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఫలితంగా నిల్వ వున్న కిరోసిన్‌ను ఏం చేయాలో అర్థం కాక డీలర్లు అయోమయంలో ఉన్నారు. కిరోసిన్ ఆవిరిరూపంలో తరిగిపోతూ ఉంటుంది. ఫలితంగా వందల లీటర్ల కిరోసిన్ ఉంటే నెలకు ఐదారు లీటర్ల వరకూ తరుగుదల కనిపిస్తోంది. అధికారుల లెక్కల్లో బాగానే ఉన్నా క్షేత్రస్థాయిలో వచ్చిన ఈ తరుగుదలకు ఎవరు బాధ్యులనేది డీలర్లు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నుంచి మాత్రం సమాచారం లేదు. మరోవైపు ఈ పోస్ యంత్రాలలో పంపిణీ చేసే సరుకుల జాబితాలో కిరోసిన్ ఆప్షన్‌ను తొలగించారు. దీనిపై డీఎస్‌వో సయ్యద్ యాసిన్‌ను వివరణ కోరగా.. జూన్‌లో మిగులు కిరోసిన్‌కు సంబంధించి పౌర సరఫరాల శాఖ కమిషనర్‌కు ఇప్పటికే లేఖ రాసినట్లు చెప్పారు. ఇప్పటివరకు ఎటువంటి సమాచారం రాలేదని.. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మేఘం.. మురిసెను..!







ఏలూరులో బుధవారం సాయంత్రం.. నాలుగు గంటలకు ఒక్కసారిగా ఆకాశంలో మేఘాలు అలుముకున్నాయి.. భారీ వర్షం కురుస్తుంది.. అనేలా కలిగేలా వాతావరణం మారిపోయింది... కానీ 6గంటలకు ఆకాశం నెమ్మదిగా ఎర్రగా మారి ఆహ్లాదకర వాతావరణం కను విందు చేసింది.

27 నుంచి భీమవరంలో సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్

బ్యాడ్మింటన్ టోర్నమెంట్

భీమవరం ఎడ్యుకేషన్ : భీమవరం కాస్మోపాలిటిన్ క్లబ్‌లో ఈనెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గోకరాజు రంగరాజు మెమోరియల్ 73వ సౌత్‌జోన్ ఇంటర్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు గోకరాజు రామరాజు తెలిపారు. బుధవారం కాస్మోపాలిటన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు టోర్నమెంట్ నిర్వహిస్తామని, ఈ టోర్నమెంట్‌ను ఆరు రాష్ట్రాల నుంచి బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొననున్నారన్నారు. సీనియర్స్ మెన్, ఉమెన్, జూనియర్స్ బాలురు, బాలికలు, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి 150మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఈనెల 27న ఎంపీ గోకరాజు గంగరాజు, ఎస్పీ రవిప్రకాష్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు), ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు, మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు)లు ముఖ్యఅతిధులుగా పాల్గొంటారని, ముగింపు కార్యక్రమానికి ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్‌లు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ సోమరాజు, టోర్నమెంట్ సెక్రటరీ సాయిరామరాజు, క్లబ్ సెక్రటరీ తటవర్తి కృష్ణబాబు, రాంపండు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఏపీజీఎల్ఐ సేవలు

రాష్ట్ర డైరెక్టర్ బీ.కన్నారావు



ఏపీజీఎల్ఐ బ్రోచర్‌ను విడుదల చేస్తున్న ఏపీజీఎల్ఐ రాష్ట్ర డైరెక్టర్ బి.కన్నారావు

ఏలూరు టూటౌన్ : ఏపీ ప్రభుత్వ జీవిత బీమా శాఖ(ఏపీజీఎల్ఐ) సేవలను ఆన్‌లైన్ చేశామని, రుణాల మంజూరు, క్లెయిమ్‌లు ఆన్‌లైన్‌లో సంబంధిత ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామని రాష్ట్ర డైరెక్టర్ బి.కన్నారావు తెలిపారు. ఏలూరులోని ఏపీజీఎల్ఐ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో కన్నారావు మాట్లాడారు. ఏపీజీఎల్ఐ సేవలను ఆన్‌లైన్ చేశామని, రుణాల మంజూరు, క్లెయిమ్‌లు ఆన్‌లైన్‌లో సంబంధిత ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామన్నారు. సెప్టెంబర్ 1 నుంచి పాలసీదారులకు ఆయా వివరాలు ఎస్ఎంఎస్ రూపంలో వస్తాయన్నారు. త్వరలో ఉద్యోగులెవరూ దరఖాస్తులు తీసుకుని ఆఫీసు చుట్టూ తిరిగే పని లేకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవడం, ఆన్‌లైన్‌లోనే ప్రీమియం చెల్లించడం వంటివి కూడా నిర్వహిస్తామన్నారు. ప్రతీ ఉద్యోగికి ఈ పాలసీ ఎంతో ముఖ్యమైందన్నారు. అకస్మాత్తుగా ఉద్యోగులు మరణించినప్పుడు ఆయా కుటుంబ సభ్యులకు చెల్లించిన ప్రీమియంతో సహా బోనస్ కలిపి చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఏపీజీఎల్ఐ కార్యాలయ సిబ్బందిపై ఆరోపణలు వచ్చాయని, వాటిలో వాస్తవం లేదన్నారు. ప్రతీ పని పారదర్శకంగా జరుగుతుందని, ఎవరైనా సిబ్బంది ఉద్యోగుల నుంచి ఏదైనా ఆశిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏపీజీఎల్ఐ పాలసీపై ఎక్కువ మంది ఉద్యోగులకు అవగాహన లేదని, అందుకు ప్రతీ జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగి ఈ పాలసీలో చేరాలన్నారు. మూల వేతనంలో 20 శాతం వరకు ఈ పాలసీకి ప్రీమియం చెల్లించవచ్చునన్నారు. కట్టిన ప్రీమియం, బోనస్‌లతో కలిపి 90 శాతం రుణాలు ఇస్తామని డైరెక్టర్ తెలిపారు. అతి తక్కువ వడ్డీతో, సరళతర ఈఎంఐలతో రుణాలు అందిస్తున్నామన్నారు.

డిప్యూటీ డైరెక్టర్ జాన్ రత్నం మాట్లాడుతూ జిల్లాలో 90వేల పాలసీలు కలిగి ఉన్నామన్నారు. జిల్లాలో 2016-17 సంవత్సరానికి 10 వేల 251మందికి 4.4 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేశామన్నారు. 702 మందికి 12 కోట్ల రూపాయలు క్లెయిమ్‌లు చెల్లించామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ సంఘ జిల్లా జేఏసీ అధ్యక్షుడు హరినాథ్, కార్యదర్శి చోడగిరి శ్రీనివాసరావు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్ సాబ్జీ, ఏపీటీఎఫ్-1938 జిల్లా అధ్యక్షుడు జి.కృష్ణ, సూపరింటెండెంట్లు టి.పార్ధసారథి, ఎం.నిరీక్షణరావు, సిబ్బంది పాల్గొన్నారు.





బాల్ బ్యాడ్మింటన్ పోటీ విజేతలతో నిర్వాహకులు, ముఖ్య అతిథులు..పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

క్రీడల ద్వారా ఉన్నత అవకాశాలు

ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్.. ముగిసిన రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

పాలకొల్లు అర్బన్ : క్రీడల ద్వారా ఎన్నో ఉన్నత అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వ విప్ అంగర రామ్మోహన్ అన్నారు. పాలకొల్లు కాస్మోకల్చరల్ క్లబ్‌లో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు, మహిళలు, పురుషులు జట్ల మధ్య మూడు రోజులుగా జరుగుతున్న పోటీలు బుధవారం ముగిశాయి. క్లబ్ అధ్యక్షుడు బుద్ధావతారం రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అంగర విజేతలకు బహుమతులు అందజేశారు.క్లబ్ కార్యదర్శి, ఏఎంసీ ఛైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ క్లబ్ ద్వారా ఎందరో క్రీడా కారులను తయారు చేస్తున్నామని,వారు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. జాయింట్ సెక్రటరీ డాక్టర్ కె.రఘురామరాజు, కార్యవర్గ సభ్యుడు కెవి.రామకృష్ణంరాజు, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి, వివి.సోమరాజు, ఒలింపిక్ అసోసియేషన్ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు అక్కిరాజు, తదితరులు పాల్గొన్నారు.

● **ఫైనల్స్ విజేతల వివరాలు..**

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఎ.అక్షిత విశాఖకు చెందిన ఆర్ఎస్ హాసినిపై 21-15, 21-10 పాయింట్లతో విజేతగా నిలిచింది. మెన్స్ సింగిల్స్‌లో విశాఖకు చెందిన కె.జగదీష్ గుంటూరుకు చెందిన కె.సాయిచరణ్‌పై 21-19, 21-11,ఉమెన్స్ డబుల్స్ విభాగంలో విజయనగరానికి చెందిన కె.ప్రీతి, పశ్చిమకు చెందిన ఎం.అర్చనలు తూర్పు గోదావరికి చెందిన ఎ.అక్షిత, సుధాకళ్యాణిలపై 11-21, 21-19, 21-17, మెన్స్ డబుల్స్ విభాగంలో విశాఖకు చెందిన కె.జగదీష్, నెల్లూరుకు చెందిన ఎస్‌కె.గౌస్‌లు విశాఖకు చెందిన బి.కిరణ్‌కుమార్, శ్రీకాకుళంకు చెందిన ఎ.వెంకటేష్‌లపై 21-15,22-20 పాయింట్లతో విజేతలుగా నిలిచారు.

● **జాతీయ స్థాయిలో ఆడాలన్నదే లక్ష్యం**

- ఆర్ఎస్.హాసిని, విశాఖపట్నం



రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో రన్నరప్‌గా నిలవడం గర్వంగా ఉంది. నేను విశాఖపట్నం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. జాతీయస్థాయి ఛాంపియన్ షిప్‌లో ఆడాలన్నదే నా కోరిక. ప్రభుత్వం సహకారం అందిస్తే మరింతగా రాణిస్తాను.

● **సైనా, సింధులే ఆదర్శం - ఎ.అక్షిత, రాజమండ్రి**



బ్యాడ్మింటన్ పోటీల్లో జాతీయస్థాయిలో నిలిచిన సైనా నెహ్వాల్, పివి.సింధు, గుప్తా జ్వాలా, సిరిల్ వర్మ వంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని పోటీల్లో తలపడి ఉమెన్స్ సింగిల్స్‌లో విజేతగా నిలిచాను. దీంతో నా తల్లిదండ్రుల ఆశయం నెరవేర్చినట్టే భావిస్తాను.

● **చాంపియన్‌షిప్ ఆడాలన్నదే నా కోరిక**

- ఎస్‌కె గౌస్, నెల్లూరు



ఈ పోటీల్లో డబుల్స్‌లో విన్నర్‌గా నిలవడం గర్వకారణంగా ఉంది. రాష్ట్రం తరపున మూడేళ్ళపాటు జూనియర్స్ విభాగంలో పాల్గొన్నాను. హైదరాబాద్‌లోని గోపిచంద్ అకాడమిలో శిక్షణ పొందుతున్నాను. వరల్డ్ ఛాంపియన్ షిప్‌లో ఆడాలన్నదే నా కోరిక.

● **ప్రభుత్వ ప్రోత్సాహం బాగుంది..**

- కె జగదీష్, విశాఖ



ఈ పోటీల్లో మెన్స్ డబుల్స్‌లో విన్నర్‌గా నిలవడం సంతోషంగా ఉంది. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవడమే నా లక్ష్యం.



మాజీ వైస్ ఎంపీపీ శ్రీవల్లి దేవి మృతి

ఆచంట: సిద్ధాంతం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ తమ్మినీడి ప్రసాద్ భార్య శ్రీవల్లిదేవి (56) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో రాజమండ్రి ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. తమ్మినీడి శ్రీవల్లిదేవి 2001-06 వరకు మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలుగా పని చేశారు. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు. తమ్మినీడి శ్రీవల్లిదేవి ఆకస్మిక మృతి పట్ల రాష్ట్ర మంత్రి పితాని సత్యనారాయణ, ఎంపీపీ మేకా పద్మకుమారి, ఏఎంసీ చైర్మన్ ఉప్పలపాటి సురేష్‌బాబు, ఆచంట సర్పంచ్ బీరా తిరుపతమ్మ, జడ్పీటీసీ బండి రామారావు, టీడీపీ మండల అధ్యక్షుడు కేతా మీరయ్య, సీనియర్ టీడీపీ నాయకుడు గొడవర్తి శ్రీరాములు తదితరులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో
అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9492167628

బక్క చిక్కుతున్న కాలువ గట్లు

● కాలువ గట్లపై చెత్త చెదారం డంపింగ్ ● పూడికపోతున్న ఏటి గట్లు

పోడూరు : గ్రామాల్లో సేకరించిన చెత్త చెదారాన్ని పంట కాలువలు, డ్రెయిన్లు పక్కన పోస్తున్నారు. దీంతో కాలువలు, డ్రెయిన్లు పూడిక పోతున్నాయి. కాలువ గట్లు, డ్రెయిన్ గట్లుపై చెత్త వేసినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. కొమ్ముచిక్కాలకు ఆనుకొని ఉన్న భగ్గేశ్వరం డ్రెయిన్ గట్టు పక్కన కుప్పలుగా పోసిన చెత్త డ్రెయిన్‌లోకి వెళ్లడంతో పూడిక పోయింది. ఈ దృశ్యం అందరికీ కళ్లకు కట్టినట్లు కన్పించినా అధికారు లకు మాత్రం కనిపించడం లేదు. మండలంలోని పోడూరు, పెనుమదం, రావిపాడు గ్రామాలు మీదుగా వెళ్లే చించినాడ కాలువ పరిస్థితి కూడా ఇదే విధంగా ఉంది. కాలువను ఆనుకుని ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో సేకరించిన చెత్త అంతా ఇక్కడకి తీసుకువచ్చి పోస్తున్నారు. చెత్త కాలువలోకి వెళ్లిపోవడంతో తాగునీరు కలుషితమై ప్రజలు రోగాలు బారీన పడుతున్నా ఇరిగేషన్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. పాలకులు, అధికారులు స్పందించి డ్రెయిన్, గట్లుపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


కొమ్ముచిక్కాలలో భగ్గేశ్వరం డ్రెయిన్ గట్టుపై కుప్పలుగా వేసిన చెత్తచెదారం

ఉద్యోగి స్వరం



కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలి

వై.రాఘవేంద్రరావు,
మండల వ్యవసాయాధికారి,పెనుగొండ

ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అమలు చేస్తోంది. ఉద్యోగులకు దీనికన్నా పాత పెన్షన్ విధానమే మేలు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను వెంటనే రద్దు చేయాలి. పీఆర్‌సీ బకాయిలు, డీఏ ఎరియర్స్ వెంటనే విడుదల చేయాలి. ప్రతీ వ్యవసాయాధికారి కార్యాలయానికి కంప్యూటర్, ప్రింటర్ మంజూరు చేయాలి. ప్రతీ రిపోర్టును ఆన్‌లైన్ పంపాలంటే ఇవి తప్పనిసరిగా ఉండాలి. ఎంపీఈవోల నియామకంతో సిబ్బంది కొరత తీరింది. వ్యవసాయశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

● పెనుగొండ

సేంద్రీయ ఎరువుల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాలి

ఆలమూరు (పెనుమంట్ర) : రైతులు తమ చేలకు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వాలని మండల వ్యవసాయాధికారిణి ఎం.జె.డి మాధురి అన్నారు. మండలంలోని ఆలమూరు, గరువు గ్రామాలలో బుధవారం నిర్వహించిన చంద్రన్న రైతు క్షేత్రం శిక్షణా కార్యక్రమంలో రైతు లతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. అనంతరం ఏవో మాధురి రైతులకు పలు సూచనలు చేశారు. సాగులో సేంద్రీయ ఎరువులు, వేప సంబంధమైన ఉత్పత్తులను వాడటం వలన సాగు ఖర్చులు బాగా తగ్గించుకోవచ్చునన్నారు. జింకు సల్ఫేట్, సూడోమోగాస్ అజో స్పెరిల్లమ్, పాస్ఫో బాక్టీరియా మందులను రైతులకు పంపిణీ చేశారు.

రాజీ దిశగా విగ్రహాల వివాదం

పెనుగొండ : జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపు వివాదం మంత్రి పితాని సత్యనారాయణ చొరవతో రాజీ దిశగా మళ్లింది. జాతీయ నాయకులందరినీ ఒకేచోట ప్రతిష్ఠించేలా ఒప్పందం కుదిరింది. పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్లో ఇటీవల భగత్‌సింగ్, అంబేద్కర్ విగ్రహాలను గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే పెట్టారు. సోమవారం ఉదయం అధికారులు స్పందించి విగ్రహాలను తొలగించంగా, మంగళవారం దళితులు మహార్యాలీ నిర్వహించారు. విగ్రహాల పునఃప్రతిష్ఠకు తీర్మానం చేయాలన్న డిమాండ్‌తో బుధవారం ఉదయం పంచాయతీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రికి నియోజకవర్గానికి చేరుకున్న పితాని సత్యనారాయణ బుధవారం ఉదయం వార్డు సభ్యులు, ఇరువర్గాల పెద్దలతో సమస్య పరిష్కారానికి కొమ్ముచిక్కాలలో చర్చలు నిర్వహించారు. ఇరు వర్గాలు ఒక అంగీకారానికి వచ్చినట్లు ప్రకటించాయి. మరో పక్క ఉదయం పది గంటలకు సర్పంచ్ యదాల ఆశాజ్యోతి అధ్యక్షతన పంచాయతీ అత్యవసర సమావేశం నిర్వహించారు. 11 గంటల వరకు ముగ్గురు వార్డు సభ్యులు మాత్రమే హాజరుకావడంతో కోరం సరిపోక సమావేశాన్ని వాయిదా వేశారు. కొమ్ముచిక్కాల నుంచి సభ్యులు పెనుగొండ చేరుకునేసరికే సమావేశం వాయిదా పడడంతో పంచాయతీలోనే ఇరువర్గాలు మరోసారి సమావేశమై గురువారం అత్యవసర సమావేశం నిర్వహించి తీర్మానం ఆమోదించేలా ఒక మాటపైకి వచ్చారు. ఇరువర్గాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం అన్ని విగ్రహాలను తొలగించి పంచాయతీ సూచించిన ప్రదేశంలో పునఃప్రతిష్ఠించాల్సి ఉంది. సమావేశంలో జడ్పీటీసీ రొంగల రవికుమార్, గ్రామ పెద్దలు గాజుల చినపుల్లారావు, పాశర్ల పోతురాజు, ఉపసర్పంచ్ నూలి ధీరజ్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, జిల్లా సమన్వయకర్త నన్నేటి పుష్పరాజ్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కనపాల పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి పలివెల పైడియ్య, ఆచంట నియోజకవర్గ అధ్యక్షుడు టి.శ్రీనివాస్, ముప్పిడి మోషే, కంకిపాటి కామేశ్వరరావు పాల్గొన్నారు.


గ్రామ పెద్దలతో చర్చలు నిర్వహిస్తున్న నల్లి రాజేష్


ఆంచటేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

ఆచంటేశ్వరుని గర్భాలయం మూత

ఆచంట: గర్భాలయం అభివృద్ధి పనులు నిమిత్తం ఆచంటేశ్వరుని ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. స్వయంభువుగా వెలుగొందుతున్న ఆచంటీశ్వరుని శివలింగాన్ని ఆనుకుని ఉన్న ప్రాంతమంతా పాడైపోయింది. ప్రాంగణం చుట్టూ గోడలకు పింగాళి టైల్స్ ఉన్నాయి. దేవాలయంలో ఇటువంటి టైల్స్ ఉండకూడదని, ఇవి కుండ పెంకులతో సమానమని శాస్త్రం చెబుతున్నందున వాటి స్థానంలో గ్రానైట్ రాయి వేయాలని ద్రాక్షారామం భీమేశ్వరస్వామి దేవస్థానం ఆలయ అర్చకులు దేవులపల్లి కృష్ణమూర్తి తెలిపారు. దీంతో వైజాగ్‌కు చెందిన దాత చిలుకూరి జగదీష్ సహకారంతో అభివృద్ధి చేయడానికి గర్భగుడిని తాత్కాలికంగా మూసివేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ గొడవర్తి కృష్ణభగవాన్, ఈవో దండు వెంకట కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్షేమమూర్తి మాస్టారు సేవలు అభినందనీయమైనవి

పోడూరు : విద్యార్థులకు ఆటపాటలు, క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించి విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు క్షేమమూర్తి అందించిన సేవలు అభినందనీయమని రావిపాడు సర్పంచ్ వాసా కోటగౌతమేశ్వరుడు అన్నారు. మండలంలోని రావిపాడు ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేసి బదిలీపై వెళుతున్న దాసరి క్షేమమూర్తి మాస్టారు దంపతులను బుధవారం సర్పంచ్ వాసా కోటగౌతమేశ్వరుడు, మాజీ ఎంపీపీ పెన్మెత్స రామభద్రరాజు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సభలో పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ పెన్మెత్స రామభద్రరాజు మాట్లాడుతూ ఎనిమిదేళ్ల పాటు ఇదే పాఠశాలలో క్షేమమూర్తి బాధ్యతగా పనిచేసి గ్రామస్థుల మన్ననలు, విద్యార్థుల ప్రేమానురాగాలు పొందరన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దిద్దే కమలాకర్, ఎంపీటీసీ శీలం శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రావి స్వర్ణసింగ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ నల్లి రామకృష్ణ, గ్రామ పెద్దలు పీతల ఈశ్వరరావు, జల్లి మురళీకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘపెద్దలు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయుడు డి.క్షేమమూర్తి దంపతులను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు


టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మేకా పద్మకుమారి

యువతకు ఆదర్శం టంగుటూరి

ఆచంట: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్య సాహసాలను యువత స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడవాలని ఎంపీపీ మేకా పద్మకుమారి అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆంధ్రకేసరి టంగుటూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి చిత్రపటానికి ఎంపీపీ పద్మకుమారి, ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశుసంపద అభివృద్ధికి కృషి

పోడూరు : గ్రామాల్లో పశు సంపదను పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పోడూరు ఐకేపీ మండల సమైక్య అధ్యక్షురాలు కొడమంచిలి మార్తెమ్మ అన్నారు. మండలంలోని పోడూరు, కవిటం, గ్రామాల్లోని 15 మంది రైతులకు ఊరూర పశుగ్రాసం పథకం కింద రూ.12వేల 500 చెక్కులను బుదవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు పచ్చిగడ్డి మేతను అందించేందుకు ఈ పథకం రైతులకు భరోసాగా ఉందన్నారు. ఎకరానికి రూ.25వేలు చొప్పున రైతులకు ప్రభుత్వం అందిస్తోందని, మొదటి విడతగా రూ.12వేల 500 అందిస్తున్నామని అన్నారు.


రైతులకు పశుగ్రాసం చెక్కులు పంపిణీ చేస్తున్న ఐకేపీ మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్తెమ్మ

సినిమా గైడ్

ఆచంట :	
కళ్యాణ చక్రవర్తి	లై
వల్లూరు :	
విజయకృష్ణ	జయ జానకి నాయక
పెనుగొండ :	
వినర్వా	డీజే



బధిర విద్యార్థులతో ఎంపీ తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే అంజిబాబు, తదితరులు

బదిర విద్యార్థులకు వినికిడి యంత్రాలు,యూనిఫాం పంపిణీ

భీమవరం టౌన్ : తిరుమల తిరుపతి దేవస్థానం మూగ, చెవుడు బాలలకు పాఠశాలలు స్థాపించి ఉచిత వసతి, భోజనం, విద్య కల్పించి వారికి తోడ్పాటును అందించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. బుధవారం శ్రీవెంకటేశ్వర బదిర పాఠశాలలో విద్యార్థులకు వినికిడి యంత్రాలు, యూనిఫాం అందించే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పాఠశాలలో డిజిటల్ క్లాసెస్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) మాట్లాడుతూ జిల్లా సర్వశిక్ష అభియాన్ ఇటువంటి కేంద్రాలలో నిధులను అందివ్వడం గొప్ప విషయమన్నారు. జిల్లా సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ టీటీడీ వారు కలెక్టర్ కాటంనేని భాస్కర్‌ను కోరారని, వెంటనే కలెక్టర్ సర్వశిక్ష అభియాన్ నిధుల ద్వారా వినికిడి యంత్రాలు అందించారన్నారు.



ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు :

రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

దొంగతనాలు అరికట్టేందుకు సహకరించండి

లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్

ప్రతీఒక్కరూ వినియోగించుకోండి

వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు



భీమవరంక్రైం : లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్ఎంఎస్) ఉపయోగాన్ని ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని, దానిపై అవగాహన పెంచుకుని తద్వారా ఫలితాలను పొందాలని భీమవరం వన్‌టౌన్ సీఐ డి.వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకుంటే పోలీస్ అధికారులు వెంటనే దానికి సంబంధిత కోడ్‌ను మొబైల్‌కు పంపుతారని చెప్పారు. ఇప్పటికే ఎల్‌హెచ్ఎంఎస్ ఉపయోగాలు, ఫలితాలపై ఇంటింటికి వెళ్ళి పోలీస్ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారని, దాన్ని ప్రతీఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని కోరారు. దొంగతనాలు అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రజలు సహకరిస్తే విజయవంతం చేయొచ్చని, ఇప్పటికే కొన్ని జిల్లాల్లో విజయవంతంగా ఎల్‌హెచ్ఎంఎస్ వినియోగం జరుగుతుందని చెప్పారు.దీన్ని వినియోగించుకుంటే పోలీస్ శాఖ నుంచి వారికి అనేక రకాల సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే కొన్నిచోట్ల ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరాలను అమర్చామని, అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ యాప్ వినియోగంపై ఎవరికైనా అనుమానాలుంటే తన నెంబర్ 94407 96632లో సంప్రదించాలని కోరారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఐఏఎల్ న్యాయవాదులు

న్యాయవాదులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలి

భీమవరంక్రైం : ఎన్నికల సమయంలో న్యాయవాదులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి మూడు ఏళ్ళు గడిచినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని,వాటిని తక్షణమే అమలు చేయకపోతే రాష్ట్రంలోని న్యాయవాదులతో ఆందోళన చేపడతామని ఐఏఎల్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఉపాధ్యక్షులు చెల్లబోయిన రంగారావు హెచ్చరించారు. బుధవారం స్థానిక స్నేహలా ఛాంబర్ కార్యాలయంలో విజయవాడలో జరిగే ఐఏఎల్ జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరించారు. ఈనెల 27న విజయవాడలో జరిగే జాతీయ సదస్సును న్యాయవాదులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులకు బీమీ పథకాలు ప్రవేశపెడతామని, ఇళ్ళస్థలాలు మంజూరు చేస్తామని అనేక హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. న్యాయవాదులందరికీ హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, మరణానంతరం ఇచ్చే డెత్ బెనిఫిట్‌ను రూ.3లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, జూనియర్ న్యాయవాదులకు వృత్తిలో నిలదొక్కుకునేందుకు స్టయిఫండ్ మంజూరు చేయాలని, నోటరీలను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఐఏఎల్ అధ్యక్షులు అద్దంకి రాజేష్, కార్యదర్శి భాస్కర్, కెనడీ, వైవీ ఆనంద్ తదితరులు ఉన్నారు.



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

భీమవరం టౌన్ : వాసవీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వీరమ్మ పార్కువద్ద ఉచిత విగ్రహాలను పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు నారాయణసురేష్ ప్రారంభించారు. పర్యావరణను పరిరక్షించాల్సిన భాద్యత అందరిపైన ఉందన్నారు. ప్లాస్టరాఫ్ ప్యారిస్ విగ్రహాలను వాడటం వల్ల పర్యావరణానికి నష్టమన్నారు. విగ్రహాలను అందించటానికి ముందుకు వచ్చిన టంగుటూరి వెంకట చలపతిరావు, కనగర్ల విజయరామకృష్ణ, పాపారావు, మంగారావులను అభినందించారు. రవి ప్రసాద్, శ్రీగోపాల రత్నం,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిషాసురమర్ధిని అమ్మవారికి బంగారం విరాళం

భీమవరం టౌన్ : భీమేశ్వరస్వామి ఆలయంలోని మహిషాసురమర్ధిని అమ్మవారికి తయారు చేయిస్తున్న బంగారు కిరీటానికి దాతలు బంగారం విరాళంగా అందించారు.పట్టణానికి చెందిన సుంకర పెద పోతురాజు, గౌరీమణి దంపతులు 4గ్రాముల బంగారం,ఆరేపల్లి నరసింహస్వామి, భాగ్యలక్ష్మి దంపతులు 4 గ్రాముల బంగారం ట్రస్టుబోర్డు చైర్మన్ ఇర్రింకి వెంకటేశ్వరనాయుడుకు అందజేశారు. దాతలు అమ్మవారికి పూజలు చేయించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.



పిండితో చేసిన విగ్రహం



తయారు చేసిన విగ్రహాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



మట్టి విగ్రహం

కాకతీయ స్కూల్‌లో ఎకో వినాయక ఎగ్జిబిషన్

పిండి, కూరగాయలు, మట్టి, పప్పుదినుసులతో

వినాయక ప్రతిమలు తయారీ

భీమవరం ఎడ్యుకేషన్ : వినాయకచవితి వేడుకలను పురస్కరించుకుని కాకతీయ మెరిట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎకో వినాయక ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారు చేసిన వినాయక విగ్రహాలు ఆకట్టుకున్నాయి. పర్యావరణాన్ని కాపాడాలి.. రసాయన పదార్థాలు ఉపయోగించకుండా వినాయక విగ్రహాలను తయారు చేయాలని సూచనలు తెలుపుతూ విద్యార్థులు పిండి పదార్థాలు, పప్పుదినుసులు, కూరగాయలు, మట్టితో తయారు చేసిన వివిధ రూపాలలో ఏర్పాటు చేసిన 650 వినాయక విగ్రహాలు ఎగ్జిబిషన్‌లో ఆకర్షణగా నిలిచాయి. పలువురు వాటిని ఆసక్తిగా తిలకించారు. శుక్రవారం వినాయక వేడుకల్లో విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పూజిస్తే పుణ్యంతో పాటు పర్యావరణాన్ని కాపాడుకోగలమని సాత్విక, తనూష, భరత్, పవన్, రూపాంజలి గాయత్రి, పావని, మానవి తదితర విద్యార్థినులు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అక్కినేని కృష్ణకిషోర్, ప్రిన్సిపాల్ హిమబిందు, డైరెక్టర్ దొరబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

భీమవరం ఎడ్యుకేషన్ :విద్యాలయాలపై భౌతిక దాడులు అరికట్టాలని, యాజమాన్యాలకు రక్షణగా చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఏపీ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ భీమవరం జోన్ యాజమాన్యాల ఆధ్వర్యంలో బంద్ పాటిస్తున్నట్లు జోన్ అధ్యక్షుడు అక్కినేని కృష్ణకిషోర్ బుధవారం తెలిపారు. బంద్‌కు పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, డీఈడీ కళాశాలలు మద్దతు ఇచ్చి బంద్ పాటిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే ఇంజనీరింగ్ కళాశాలలో ట్రస్ట్ విద్యాసంస్థలను కూడా మద్దతు కోరుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం బంద్ పాటించి కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ కలిపి ఏలూరులో జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొంటామన్నారు. జిల్లా తరుపున అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్, ఈడీఈవోలకు చట్టం తీసుకురావాలంటూ వినతిపత్రాలను అందిస్తామన్నారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి కట్రెడ్డి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న జయంత్యుత్సవ కమిటీ సభ్యులు

ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు

భీమవరం అర్బన్ : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు పట్టణంలో జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రెండురోజులుగా ప్రకాశం పంతులు జీవితంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.విజేతలకు బుధవారం బహుమతులు అందచేశారు. పట్టణంలోని క్విట్ ఇండియా స్థూపం వద్ద నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కె.రంగరాజు మాట్లాడుతూ ప్రకాశం పంతులుగారి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జెడ్‌ఆర్‌యూసీ సభ్యుడు అరసవల్లి సుబ్రమణ్యం, గంటా త్రిమూర్తులు, వాసు మాట్లాడుతూ పట్టణంలో ప్రకాశం విగ్రహం లేకపోవడం శోచనీయమన్నారు. రంగసాయి మాట్లడుతూ త్వరలోని ప్రకాశం పంతులు విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, జె.హెరాల్డ్ కుమార్, నందమూరి రాజేష, ఈపి శేషు, యలమంచిలి శ్రీనివాస్, నసీమా బేగం, చిరంజీవి, షబీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో ...

భీమవరం ఎడ్యుకేషన్ : టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాలలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులని అన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా సేవలందించారన్నారు. ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ ప్రకాశం జీవితంలోని ప్రతీ ఘట్టం పోరాటమేనని, బ్రిటీష్ వారి తుపాకీలకు ఎదురొడ్డి ఆంధ్రకేసరిగా బిరుదు పొందారన్నారు. ఇటువంటి మహనీయుల ఆశయాల కనుగుణంగా విద్యార్థులు నడవాలన్నారు. వైస్‌ప్రిన్సిపాల్ కె.సురేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

భీమవరంక్రైం :తన భర్త అదనపు కట్నం తీసుకురమ్మని కొద్దికాలంగా వేధిస్తున్నాడంటూ 18వ వార్డుకు చెందిన ఎండి ఆరీఫాసుల్తానా బేగమ్ ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. తాడేపల్లిగూడేనికి చెందిన కరీముల్లాఖాన్‌తో 2008లో ఆమెకు వివాహమైంది.వివాహ సమయంలో కొంతనగదు ఇచ్చి భారీగా వివాహం చేశారు. ఇటీవల అదనపు కట్నం తీసుకురమ్మని మానసికంగా, శారీరకంగా వేధిస్తుండటంతో ఆమె పుట్టింటికి వచ్చి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

రేషన్ డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : సబ్‌కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ

భీమవరం రూరల్ : నిత్యవసర సరుకుల పంపిణీలో రేషన్ డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సబ్‌కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ సూచించారు. జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో బుధవారం భీమవరం మండలం ఆహార సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమిత్‌కుమార్ గాంధీ మాట్లాడుతూ డీలర్లు సరుకుల పంపిణీ వద్ద సరుకుల వివరాలు తప్పనిసరిగా బోర్డులో నమోదు చేసి ఉంచాలని తెలిపారు. డీలర్లకు పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో డివిజన్ ఆహార సలహా సంఘం అధికారి సుబ్బరాజు, మండలస్థాయి అధికారి రాజ్‌కిషోర్, డీలర్లు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో
అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985422278
9985411559

ఉద్యోగి స్వరం



పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలి

దావీదు, పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు

ఉపాధ్యాయుల పీఆర్సీ బకాయిలను ఇప్పటి వరకు చెల్లించలేదు. ప్రభుత్వం వెంటనే చెల్లించే ఏర్పాట్లు చేయాలి. ఈ మధ్యనే బదిలీ అయిన ఉపాధ్యాయులు ఇంకా పాత ప్రదేశాల నుంచి రిలీవ్ కాలేదు. వారు రిలీవ్ అవ్వడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు వెంటనే చేయాలి. ఏకీకృత సర్వీస్ నిబంధనలతో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి. ప్రాథమిక స్కూల్‌లో మెయింటెనెన్స్ గ్రాంట్లు సరిపోవడం లేదు. దీంతో ఉపాధ్యాయులకు పాఠశాల మెయింటెనెన్స్‌కు భారంగా మారుతోంది.సరిపడగా గ్రాంట్లు ఏర్పాటు చేయాలి. వీటన్నింటి పైన ప్రభుత్వం దృష్టి పెడితే ఉపాధ్యాయులకు మేలు చేసినట్లు అవుతుంది.

భీమవరం అర్బన్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్

అన్నపూర్ణ	జయజానకీ నాయక
పద్మాలయ కాంప్లెక్స్ :	ఆనందోబ్రహ్మ , లై గ్రీన్‌కార్డులు
నటరాజ్	నేనేరాజు నేనే మంత్రి
కిషోర్ హబ్	ఫిదా, నేనేరాజు నేనే మంత్రి
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	జయజానకీ నాయక ,లై
గీతా మల్టీప్లెక్స్ :	నేనేరాజు నేనే మంత్రి , జయజానకీ నాయక, లై , ఆనందోబ్రహ్మ

మద్యం షాపులు వద్దంటూ మహిళల ఆందోళన

షాపులు మూయకపోతే దేనికైనా సిద్ధం

రెండుగంటల పాటు నాచువారి సెంటర్‌లో ఉద్రిక్తత

ఆందోళనకారులతో ఎక్సైజ్ సీఐ చర్చలు

భీమవరం క్రైం : భీమవరం పట్టణంలోని గునుపూడి వెళ్ళే రహదారిలో నాచువారి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన మూడు మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలని, లేని పక్షంలో దేనికైనా సిద్ధమంటూ ఆ ప్రాంత మహిళలు, స్థానికులు పెద్దఎత్తున బుధవారం ఆందోళనకు దిగారు. ఉదయం నుంచి రోడ్డుపై బైఠాయించి వాహనాలను అడ్డుకున్నారు. మద్యం దుకాణాలు ఏర్పాటు చేయొద్దంటూ చాలాసార్లు చెప్పినప్పటికీ వినకుండా దుకాణాలను ఏర్పాటు చేయడం ఏమిటంటూ వారు బైఠాయించారు. పంచారామక్షేత్రం సోమేశ్వర దేవాలయం, అలాగే ఎన్నో గ్రామాల ప్రజలు వెళ్ళే రహదారిలో మద్యం షాపులను వరుసగా ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమంటూ వారు ప్రశ్నించారు.ఎంతోమంది భక్తులు పూజల కోసం వస్తుంటారని, బ్రాహ్మణులు ఉండే ఈ ప్రాంతంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ఉదయం నుంచి వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు అక్కడే బస్సులు ఎక్కుతారని, ఆ ప్రాంతంలో బ్రాందీషాపులు ఉండటం వల్ల మందుబాబులు మద్యం మత్తులో ఏదైనా చేస్తే ఎవరు సమాధానం చెబుతారంటూ ప్రశ్నించారు. రెండు గంటల సేపు రహదారికి అడ్డంగా కూర్చుని వాహనాలను నిలుపుదల చేశారు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ సీఐ బలరామరాజు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. మద్యం దుకాణాలు ఏర్పాటు విషయంలో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తే అక్కడ నుంచి షాపు తొలగించాలన్న నిబంధన ఉందని వెంటనే షాపులను తీయించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. అయితే కొద్ది సమయం ఇవ్వాలని, వారు షాపులను మార్చుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. సీఐ బలరామరాజు హామీతో ఆందోళనకారులు ఆందోళన విరమించారు.ధర్నాలో న్యాయవాది కొప్పినీడి శ్రీనివాస్, కౌన్సిలర్ నందమూరి ఆంజనేయులు, భూసారపు సాయిసత్యనారాయణ, తోరం వెంకటేశ్వరరావు, రెడ్డి సత్యనారాయణ, పెద్దఎత్తున మహిళలు, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నాచువారి సెంటర్‌లో మద్యం షాపు తొలగించాలంటూ ఆందోళన చేస్తున్న మహిళలు



ఉపాధిసోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో జగదాంబ

ఉపాధి సోపానం ఇంటర్వ్యూలకు 207 మంది

వీరవాసరం : స్వయం ఉపాధిపోపానం ద్వారా రుణం కోసం ధరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్క్రీనింగ్ కం సెలక్షన్ కమిటీ కొణితివాడ భారతీయ స్టేట్‌బ్యాంక్ పరిధిలో ధరఖాస్తు చేసుకున్న 207మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలు చేశారు.వీరినుండి బయోమెట్రిక్ హాజరు తీసుకున్నారు. స్క్రీనింగ్ కమిటీలో జడ్పీటీసీ మానుకొండ ప్రదీప్, సర్పంచ్ యరకరాజు వెంకట సుబ్రహ్మణ్యంరాజు, పాలా వెంకటేశ్వరావు, ఎంపీడీవో జగదాంబ, బ్యాంక్ మేనేజర్ పాల్గొన్నారు. షెడ్యూల్ ప్రకారం 24న కొప్పర్రు అంధ్రాబ్యాంక్, 28, 29 తేదీలలో కెనరాబ్యాంక్ వేండ్ర, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, మత్స్యపురిశాఖల పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.

27న కేజీఆర్‌ఎల్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవం

భీమవరం ఎడ్యుకేషన్ : వచ్చేనెల 27వ తేదీన కేజీఆర్ ఎల్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ టూరిజం అధారిటీ నిర్వహణ సారథ్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పలు రకాల పోటీలను నిర్వహించతలపెట్టినట్లు కళాశాల చైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు) అన్నారు. బుధవారం కళాశాలలో అభివృద్ధి ఆయుధం-సుస్థిర పర్యాటకం అనే నినాదంతో ఉన్న బ్రోచర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా నరసాపురం సబ్‌కలెక్టర్ సుమిత్ కుమార్‌గాంధీ పాల్గొని కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మెంటే మనోహర్, కోశాధికారి గన్నాబత్తుల వెంకట శ్రీనివాసరావు పాలకవర్గ సభ్యులు వబిలిశెట్టి కనకరాజు, మెరగాని అప్పారావు, మెంటే సోమేశ్వరరావు, ఆరేటి ప్రకాష్, విశ్వనాధరాజు, నల్లం వీరాస్వామి, డాక్టర్ యిర్రింకి సూర్యారావు, తోట జగదీష్, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ సూర్యనారాయణరాజు, వైస్‌ప్రిన్సిపాల్స్ డాక్టర్ సాయిదుర్గాప్రసాద్, డాక్టర్ మెంటే త్రినాధ్, ప్రభాకరరావు, డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

భీమవరం అర్బన్ : జిల్లాలో అగ్రిగోల్డ్ రాష్ట్రవ్యాప్త బాధితుల చైతన్యయాత్రను, 26న ఏలూరు కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ నెక్కంటి సుబ్బారావు పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ బాధిత సంఘం, అగ్రిగోల్డ్ పరివార్ ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి ఆయన చైతన్యయాత్ర వాల్‌పోస్టర్‌ను బుధవారం పట్టణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధిత సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్త చైతన్యయాత్ర గురువారం జిల్లాలో ప్రవేశిస్తుందని 9 గంటలకు తణుకు, 12 గంటలకు పాలకొల్లు, 2గంటలకు భీమవరం వస్తుందన్నారు. 26న కలెక్టరేట్ వద్ద అగ్రిగోల్డ్ బాధితుల నిరసన జరుగుతుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో బాధితుల ఆక్రందనలపై వామపక్షాలు,రాజకీయ పార్టీల, దళిత సంఘాల నాయకులు ప్రసంగిస్తారన్నారు. బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు కావడం లేదని, నిరాశ, నిస్పృహలతో బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల కోసం జరిగే ఈ యాత్రలో ప్రజలు పాల్గొని బాధితులకు సంఘీభావం ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎం.సీతారామ్‌ప్రసాద్, ఏజెంట్స్ అసోసియేషన్ సభ్యులు గోపాలకృష్ణ, కేవీ ప్రసాద్, ఎం.పల్లప్ప, భాస్కరరావు, వైవీ కృష్ణ, వై.నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జాబితాలను పరిశీలిస్తున్న అధికారుల బృందం

గృహనిర్మాణ లబ్ధిదారుల

గుర్తింపునకు గ్రామసభ

వీరవాసరం : 2016 సంవత్సరంలో నిర్వహించిన పల్స్ సర్వే ప్రకారం గృహనిర్మాణాల కోసం వచ్చిన దరఖాస్తుదారుల నుంచి అర్హులను ఎంపిక చేయటానికి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. వీరవాసరం మండలం నుంచి 7,538 కుటుంబాలు ఇంటి నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తు చేయగా వాటిలో వీరవాసరం పంచాయతీ పరిధిలో సుమారు 1500 కుటుంబాలు ఉన్నాయని గృహ నిర్మాణశాఖ అధికారులు తెలియజేశారు. గ్రామసభలో సర్పంచ్ పీతల విక్టోరియా మహారాణి, ఎంపీడీవో జగదాంబ, హౌసింగ్ డీఈఈ రమణ, ఏఈ పీటర్, గ్రామ కార్యదర్శి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

గ్రామసభ నిర్వహణపై భిన్నాభిప్రాయాలు

దరఖాస్తుదారుల పరిశీలనకు ముందస్తుగా సమాచారం ఉన్నా వీరవాసరం గ్రామ పంచాయతీ గ్రామసభ ప్రారంభానికి ముందు మైకు ద్వారా గ్రామంలో ప్రచారం చేయటం పలు విమర్శలకు దారితీసింది.గ్రామసభ నిర్వహణకు సంబంధించి పదిరోజులు ముందుగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులలో సమాచారం ఇవ్వాలి. అలాగే పంచాయతీ సభ్యులకు సమాచారం పంపాలి. అలాకాకుండా ఏకపక్ష నిర్ణయంతో అధికారులు వ్యవహరించారంటూ పలువురు పంచాయతీ సభ్యులు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు.



కొణితివాడలో చంద్రన్న రైతు క్షేత్రం ప్రారంభిస్తున్న సర్పంచ్ చినబాబు, ఏఎంసీ డైరెక్టర్ గొలగాని

సాగు పద్ధతులు ప్రోత్సహించేందుకు చంద్రన్న రైతు క్షేత్రాలు

కొణితివాడ(వీరవాసరం): సాగులో ఆధునిక పద్దతులు, సాంకేతిక సాగును ప్రోత్సహించటానికే రైతులు కోసం చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారని కొణితివాడ సర్పంచ్ చినబాబు అన్నారు. ప్రతీ గ్రామంలోనూ 25 ఎకరాల విస్తీర్ణంలో చంద్రన్న రైతు క్షేత్రం ఏర్పాటు చేసి వ్యవసాయం లాభసాటిగా చేసే విధానాలను దిగుబడి పెంపునకు రావల్సిన సూచనలను అందిస్తామన్నారు. బుధవారం మండలంలోని కొణితివాడలో చంద్రన్న రైతుక్షేత్రాన్ని సర్పంచ్ చినబాబు ప్రారంభించారు. వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ రైతులను ప్రోత్సహించటానికి ప్రభుత్వపరంగా ఈ రైతుక్షేత్రాలు ఏర్పాటు అవుతున్నాయనారు. ఈ క్షేత్రాలలో రైతులకు సబ్సిడీపై యంత్రసామాగ్రి జింక్‌సల్ఫేట్ తదితర ఎరువులను సబ్సిడీపై అందజేస్తారన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలతో సాగుచేసి అదిక దిగుబడిని సాధించాలని ఆకాంక్షించారు.ఎంఎసీ డైరెక్టర్ గొలగాని సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు నర్సింహరాజు, ఏడీఏ శ్రీనివాసరావు, ఏవోలు రాజశేఖర్, జయవాసుకి, ఎంపీఈవో ఆదిరెడ్డి ప్రసాద్, రామకృష్ణ, మోహన,చంద్రిక, భూలక్ష్మీ రైతులు, పాల్గొన్నారు.

వీరవాసరం డిగ్రీ కళాశాలలో

టంగుటూరి జయంతి వేడుకలు

వీరవాసరం: ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని బుధవారం వీరవాసరం డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వి రంగారావు పూలమాల వేసి అంజలి ఘటించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకున్న వ్యక్తి ప్రకాశం పంతులు అని విద్యార్థులు టంగుటూరి జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలని కోరారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని తెలుగువారిలో రగిలించిన వ్యక్తి అని నివాళులర్పించారు.గీతాకుమారి, సోమయ్య, నాగమణి, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రకాశం చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ రంగారావు

కమ్మిన కారుమబ్బులు

ద్వారకాతిరుమల : వర్షాకాలం అయినా సక్రమంగా వర్షాలు పడటం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఉదయం నుంచి ఎండ తీవ్రత స్థాయిలో ఉన్నప్పటికీ ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులతో కారుమబ్బులు కమ్మేశాయి... అనంతరం ద్వారకా తిరుమలలో భారీ వర్షం పడింది.



ఆంధ్రజ్యోతి
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో
అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9505347531
8247356499

ఉద్యోగి స్వరం



పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలి

సి.హెచ్.జగన్మోహనరావు,
జిల్లా యూటీఎఫ్ సహాయ ఉపాధ్యక్షుడు

ఉపాధ్యాయులకు కామన్ సర్వీస్ రూల్స్ వెంటనే అమలు పర్చాలి. 2010 పీఆర్‌సీ బకాయిలు విడుదల చేయాలి. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. 2017 సంవత్సరం నుంచి డీఏ బకాయిలు విడుదల చేయాలి. నూతన పింఛన్ విధానాన్ని రద్దు పరిచి పాత విధానాన్ని కొనసాగించాలి. ఉద్యోగులకు హెల్త్‌కార్డులు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

● ద్వారకా తిరుమల

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	17.00	26.00
50 కేజీల బస్తా..		
	850	1300

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :	
త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకి నాయకా
యర్నగూడెం :	
నల్లజర్ల :	
శ్రీనివాస	లై
అనంతపల్లి :	
అన్నపూర్ణ	లై



విద్యార్థినులకు మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న దృశ్యం



దేవరపల్లిలో మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న దాతలు

మట్టి ప్రతిమలనే వాడండి..

స్వచ్ఛందంగా వినాయకుడి మట్టి ప్రతిమల పంపిణీ

దేవరపల్లి : దేవరపల్లికి చెందిన పురోహితులు పెదసనగంటి సాయినాథ్ శర్మ, శశికాంత్ శర్మ వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన ప్రతిమలను వాడవద్దని, మట్టి ప్రతిమలే శ్రేయస్కరమని పేర్కొన్నారు. మట్టి ప్రతిమలను, పత్రిని కలిపి చెరువుల్లో, నదుల్లో కలపడం వల్ల నీరు శుద్ధి అవ్వడమే కాకుండా జలచరాలకు ఎటువంటి ఆపద వాటిల్లదన్నారు. కార్యక్రమంలో నారాయణమ్మ, కుక్కల నాగేంద్ర, యాగంటి సాయిబాబు, వెలగా శ్రీను, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

యర్నగూడెంలో : వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ శ్రీకాకుళపు నర్సింహరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శనీయమని, అటువంటి సంప్రదాయాలను విడనాడవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కమలంపూడి వెంకట సత్యనారాయణ, రవీంద్ర, అచ్యుతరావు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్లలో : రసాయనాలతో తయారు చేసిన వినాయకుడి ప్రతిమలు వాడవద్దని, వాటి వల్ల నీటి కాలుష్యం తలెత్తుతోందని నల్లజర్ల ఎస్‌ఆర్‌కే కళాశాల చైర్మన్ కంఠమణి నారాయణ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం 500మంది కళాశాల విద్యార్థులకు మట్టి వినాయకుడి ప్రతిమలను ఉచితంగా అందించారు. వినాయకుడి ఉత్సవాల్లో యువత తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లోతుగా ఉండే నీటి కాల్వలు, చెరువుల్లో దిగరాదని పేర్కొన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మాత్రమే పూజలు చేయాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వసుంధర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

దేవరపల్లి : ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బందపురం, కురుకూరు, సంగాయిగూడెం, సాగ్ నగర్, యాదవోలు గ్రామాల్లో రూ.కోటి, ఎస్‌డీసీ నిధులతో నిర్మిస్తున్న 5 వాటర్ ట్యాంకులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. గ్రామాలకు తాగు నీరు అందించాలనే ఉద్దేశంతో మంచినీటి ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. అనంతరం చిన్నాయిగూడెం ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో హైస్కూల్ వద్ద కుట్టు మిషన్లను ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. అలాగే యాదవోలు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. మండలంలోని రామన్నపాలెం వద్ద అంబేద్కర్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వృద్ధుల ఆశ్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆశ్రమానికి అవసరమైన సౌకర్యాలు తమ వంతు కల్పిస్తామన్నారు. ఆశ్రమ నిర్వాహకురాలు శ్యామలాకుమారిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ గుడె వెంకటేశ్వరరావు, మెంబర్ వెంకట సుబ్బారావు, ట్రస్టీ గిడుతూరి అప్పారావు, జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి, ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనరసింహరావు, ఏఎంసీ డైరెక్టర్ ముమ్మారెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.



యాదవోలులో ట్యాంక్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పేద కుటుంబానికి చిరంజీవి ఫ్యాన్స్ సాయం

గోపాలపురం : చిరు, పవన్, రామ్‌చరణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు పోసిన గణపతి ఆధ్వర్యంలో తగరం ప్రసాద్ కుటుంబానికి 25కేజీల బియ్యం, రూ.1116 నగదు అందజేశారు. ప్రసాద్ ఇటీవల ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో ఈ సాయం చేశామన్నారు. కార్యక్రమంలో వంగా జగపతి, వెంకటరమణ, కూచిమంచి నరేష్, రాయల్ సోమరాజు, సురేష్, పులపాకల శ్రీను, రాజు, పాల్గొన్నారు.

తెలుగు యువత మండల కార్యదర్శిగా బాబి



గోపాలపురం : తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శిగా జగన్నాథపురం గ్రామానికి చెందిన దిన పసుమర్తి బాబి ఎంపికయ్యారు. నియామక పత్రాన్ని టీడీపీ మండలాధ్యక్షుడు మేర్ని సుధాకర్ నుంచి బుధవారం అందుకున్నట్టు బాబి తెలిపారు. పార్టీ అభివృద్ధే తన ధ్యేయమని గ్రామీణ ప్రాంతాల నుంచి టీడీపీని బలోపేతం చేసేందుకు శక్తి వంచనలేకుండా పనిచేస్తానన్నారు. బాబి యూత్ ఏర్పాటు చేసి జగన్నాథపురంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

దళిత క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

గోపాలపురం : దళిత క్రైస్తవులపై దాడులను అరికట్టాలని, ఎస్సీలుగా గుర్తించి సంఘంలో సముచిత స్థానం కల్పించాలని యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ గాబ్రియేల్ అన్నారు. మండలంలోని వెంకటాయపాలెంలో దానియేలు చర్చి వద్ద బుధవారం యూపీఏ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో బిషప్ మాలికీ, నల్లజర్ల మండలాధ్యక్షుడు రెవరెండ్ జేస్, పాస్టర్ ఎం.సాల్మన్‌రాజు, సంపత్ కుమార్, డేవిడ్ రాజు,బాబూరావు, లివెనియా, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పీఎంపీ,ఆర్‌ఎంపీల సంఘం హర్షం

నల్లజర్ల : పీఎంపీలను ఆర్‌ఎంపీలకు గుర్తింపునివ్వడం పట్ల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. హర్షం వ్యక్తం చేసిన వారిలో మండలాధ్యక్షుడు బోడిగడ్ల సీతారాములు, సింగదాసు సింహచలం, నల్లజర్ల బాపిరాజు ఉన్నారు.

దేవరపల్లిలో : పీఎంపీ, ఆర్‌ఎంపీలకు గుర్తింపును ఇవ్వడం పట్ల అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మామిడిపల్లి వెంకట్రావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ప్రసాద్, గంగాధరం, బుజ్జిబాబు హర్షం వ్యక్తం చేశారు.

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

ద్వారకా తిరుమల : వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ ఐ.వీర్రాజు తెలిపారు. అలాగే వినాయక చవితి వేడుకల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలవరం కుడికాల్వలో విగ్రహాలను నిమజ్జనం చేయరాదని తెలిపారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఉత్సవాలు నిర్వహించే చోట తప్పనిసరిగా ఇసుక, డ్రమ్ములతో నీరును అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.

గ్రంథాలయ స్వర్ణోత్సవాలకు శ్రీకారం

నల్లజర్ల : ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ సంస్థ ఏర్పడి నవంబర్ నాటికి 50ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు చేసేందుకు శాఖ గ్రంథాలయాలకు ఉత్తర్వులు పంపినట్టు నల్లజర్ల శాఖ గ్రంథాలయ నిర్వాహకురాలు రమణ పేర్కొన్నారు. విద్యా శాఖ గ్రంథాలయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అవార్డులు అందిస్తారని పేర్కొన్నారు.

స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

నల్లజర్ల : మండల పరిషత్ కార్యాలయంలో స్వయం ఉపాధి సోపానం 2017-18 సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. బుధవారం పోతవరం బ్యాంకుల పరిధిలో ఉన్న గ్రామాలైన చీపురుగూడెం, కవులూరు, పోతినీడుపాలెం, సుబ్బరాయపాలెం, పోతవరం గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీవో టి.వి.సత్యనారాయణ తెలిపారు. మొత్తం 145మందికి రుణాలు ఇచ్చేందుకు ఎంపిక చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్, నల్లజర్ల సర్పంచ్ యలమాటి శ్రీనివాసరావు, షేక్ మీరా సాహెబ్,ఎస్సీ సభ్యులు పోశయ్య, కాపు సభ్యుడు పులి బాలాజీ పాల్గొన్నారు.

తిరుమలంపాలెంలో చంద్రన్న రైతు క్షేత్రం

ద్వారకా తిరుమల : సాగులో ఎరువుల వినియోగం అవసరం మేరకే వినియోగించాలని మండల వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ తెలిపారు. మండలంలోని తిరుమలంపాలెం గ్రామంలో చంద్రన్న రైతుక్షేత్రంలో రైతులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు.ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కృష్ణాజీ మాట్లాడుతూ వరిలో కలుపు యాజమాన్యం, తెగుళ్ల నివారణ, తదితర అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి రజనీ నెహ్రూ, ఏఈవోలు ఎ.సిద్ధయ్య, లోకేష్, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

3న బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘ భారీ సభ

ద్వారకా తిరుమల : రాజకీయాలకతీతంగా సెప్టెంబరు 3న భారీ బహిరంగ సభ నిర్వహించడానికి తీర్మానించినట్టు బీసీ, ఎస్సీ, ఎస్టీల సంఘ నాయకులు తెలిపారు. యాదవ కల్యాణ మండపంలో బుధవారం జరిగిన సమావేశంలో పలు కార్యక్రమాలపై తీర్మానాలు చేశారు.కార్యక్రమంలో కూరాకుల బుజ్జి, పాకనాటి శ్రీను, తేలు బుజ్జి, చింతా వెంకట్రావు, బుసనబోయిన సత్యనారాయణ, జుత్తిగ శ్రీను, కూనపాము రామారావు, మద్దాల వెంకటేశ్వరరావు, కె.వెంకన్న ఉన్నారు.

టంగుటూరి ఆదర్శనీయులు

ద్వారకా తిరుమల : స్వయం కృషితో మహోన్నత శిఖరాలను అధిరోహించిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనీయులని దేవస్థానం ఓరియంటల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి.వేణునాథ్ అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ప్రకాశంపంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంగ్లేయులను ఎదురించి పోరాడిన వ్యక్తి ప్రకాశం పంతులని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న హెచ్ఎం

31 సంచార జాతుల స్వాతంత్ర్య దినోత్సవం

జంగారెడ్డిగూడెం టౌన్ : భారతదేశ విముక్తి సంచార జాతుల 65వ స్వాంతంత్ర్య దినోత్సవాన్ని పాలకొల్లులో ఈనెల 31న నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెండ్రా వీరన్న తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ రోజు వరకు సంచార జాతులు తిండి, ఇల్లు, దుస్తులు వంటివి లేక కలువ ప్రక్కన డ్రెయినేజీల పక్కన, ఊరు చివర బిక్షాటన చేస్తున్నారన్నారు. ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సంచార జాతుల కమిషన్ ఇచ్చిన రిపోర్టును ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజాన పండు, మల్లవరపు సత్యనారాయణ, చిట్రోజు తాతాజీ, రాంబాబు, వెంకటేశ్వరరావు, కలపాల రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్వదేశాగమనము/విదేశీయానం, వివాహ వార్షికోత్సవం, షష్టిపూర్తి, నోటీసులు, శ్రద్ధాంజలి ప్రకటనల కోసం సంప్రదించండి.
9000677496

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా చేరాలనుకుంటున్నారా... పత్రిక అందుకోవడంలో అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985411557
9985421438

'ప్రైవేటు'కు దీటుగా సర్కారు బడి..!

ఆదర్శంగా నిలుస్తున్న శ్రీనివాసపురం ఎంపీపీ మెయిన్ పాఠశాల



ఏకరూప దుస్తులతో విద్యార్థులు

ఒకప్పుడు పట్టుమని 20 మంది విద్యార్థులు ఉండే వారు కాదు. సర్కారు బడికి సదుపాయాలు లేవనే భావనకు ఈ పాఠశాలే నిదర్శనం. కూర్చునేందుకు కుర్చీ ఉండదు, విద్యార్థులకు సదుపాయాలు ఉండేవి కావు. ఈ క్రమంలో ఈ బడిముఖం చూసేందుకు విద్యార్థులు కానీ తల్లిదండ్రులు కానీ కంగారు పడేవారు. ఇంతటి దారుణ పరిస్థితుల్లో ఉండే ఈ పాఠశాల నేడు అన్ని మౌలిక సదుపాయాలతో అధిక సంఖ్యలో విద్యార్థులతో కళకళలాడుతుంది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పోటీ పడుతుంది. నాణ్యమైన విద్యను అందిస్తున్నారనే ప్రసంశల జల్లును తల్లితండ్రులు కురిపిస్తున్నారు. దీనికి కారణం ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పంగం శ్రీనివాస్.

జంగారెడ్డిగూడెం మండలంలోని శ్రీనివాసపురం ఎంపీపీ మెయిన్ పాఠశాల దినదినాభివృద్ధి చెందుతుంది. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా వసతులను కల్పించడంతో విద్యార్థులు రెట్టించిన ఉత్సాహంతో విద్యను అభ్యసిస్తున్నారు. 2012వ సంవత్సరంలో ఈ పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి చదువుకునే వారు 20 మంది విద్యార్థులు మాత్రమే. ఆ సమయంలో చెట్ల క్రిందే పాఠాలు, కూర్చునేందుకు కుర్చీలు ఉండేవి కావు...తాగేందుకు తాగునీటి సదుపాయం, మరుగుదొడ్డి ఇతరేత్ర ఎటువంటి సదుపాయాలు ఉండేవా కావు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 76 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలను ఒకసారి పరిశీలిస్తే ఇది ప్రభుత్వ పాఠశాలేనా అనిపించేట్టు అక్కడ సదుపాయాలు ఆహ్వానం పలుకుతుంటాయి. అలాగే స్కూల్ సంబందించి కార్యక్రమాలు కానీ, ప్రభుత్వ, విద్యార్థులకు అవగాహన వంటి కార్యక్రమాలు ఎంతో వినూత్న పద్ధతిలో జరుపుతూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

- జంగారెడ్డిగూడెం

● దాతలు...గ్రామస్థుల సహకారం

ప్రధానోపాధ్యాయుడిగా పంగం శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి దాతల సహకారం.. గ్రామస్థుల ప్రోత్సాహంతో ఆయన ముందుకు నడిచారు. ఇప్పుడు పాఠశాలలో లేని సదుపాయం అంటూ కన్పించదు. విద్య పరంగా, మౌలిక వసతుల పరంగా దాతలు సహకరించారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పుడు ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపే గ్రామంలోని తల్లితండ్రుల వద్దకు వెళ్ళి మాకో అవకాశం ఇవ్వండి... మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించండంటూ గడపగడకు తిరుగుతూ విద్యార్థుల సంఖ్యను పెంచారు. తల్లితండ్రులకు ఇచ్చిన హామీ ప్రకారం పాఠశాలల్లో చేర్పించిన విద్యార్థులకు మంచి విద్యాబోధన, క్రమశిక్షణ అలవర్చడంలో సఫలీకృతమయ్యారు. అలాగే ప్రతీ వేసవిలో మైకు, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. సంక్రాంతి, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు, ఆంగ్ల బోధన, కంప్యూటర్ విద్య, కార్తీక వనభోజనాలు, స్వచ్ఛభారత్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఆటలు, పాటలు ఇలా అన్ని రకాలుగా విద్యార్థులకు కావల్సింది అందిస్తూ మంచి విద్యను అందిస్తూ వచ్చారు.

ఓఎన్‌జీసీ వారి సహకారంతో విద్యార్థులందరికీ బెంచీలు, డెస్కులు ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా దాతల నుంచి విరాళాలు సేకరించి విద్యార్థులందరికీ యూనీఫారంలు, టై, బెల్ట్‌లు, షూ, ఐడెంటీ కార్డులు, స్కూల్ బ్యాగ్‌లు, నోటు పుస్తకాలు ప్రతీ సంవత్సరం విద్యార్థులకు అందిస్తున్నారు.

దాతలను సన్మానిస్తున్న దృశ్యం (ఫైల్ ఫొటో) →





అందరి సహకారం వల్లే పాఠశాల అభివృద్ధి

మా పాఠశాలలో అన్ని మౌళిక సదుపాయాలు వచ్చి విద్యార్థుల సంఖ్య పెరిగిందంటే ఆ ఘనతంతా దాతలు, గ్రామస్థులదే. పాఠశాలలో చిన్న సమస్య ఉందని గ్రామపెద్దలు, గ్రామస్థులు, దాతల దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే వారి స్పందించి వాటిని సమకూర్చే వారు. ప్రతీ సంవత్సరం కూడా దాతలు చేస్తున్న కృషి వల్లే ఈ రోజు పాఠశాల ఇంతటి అభివృద్దిని సాధించగల్గింది.

- పంగం శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు

ఉద్యోగి స్వరం



గిరిజన ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు అందించాలి

బి.బాలకృష్ణ, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి

"ఏజెన్సీలోని ఐటీడీఏ పరిధిలో ఉన్న 5 మండలాల గిరిజన పాఠశాల ఉపాధ్యాయులకు ట్యాబ్‌లను అందించాలి. పాఠశాలకు హాజరైన వెంటనే ట్యాబ్ ద్వారా బయోమెట్రిక్ వేయడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ట్యాబ్ లేకపోవడంతో 5 నుంచి 10 కిలో మీటర్లు ఇతర పాఠశాలకు వెళ్ళి బయోమెట్రిక్ వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు స్థానికంగా ఉన్న ఎంఈవో కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసే సౌకర్యం కల్పించాలి."

● కుక్కునూరు

ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

జంగారెడ్డిగూడెం టౌన్ : స్వాతంత్ర్య సమర యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతి వేడుకలను గాయత్రి ప్రాంతీయ బ్రాహ్మణ సేవా సమాఖ్య ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కనుపర్తి లక్ష్మి ధనకుమార్, తిప్పాభట్ల రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారి చొక్కా చూపించి గుండెల మీద కాల్చుకో అని చూపిన ధైర్యశాలి టంగుటూరి జాతి గర్వించదగ్గ మహానుబావుడని కొనియాడారు. అలాగే చింతలపూడి నియోజకవర్గ బ్రాహ్మణ కార్పొరేషన్ కో-ఆర్డినేటర్ కొప్పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ టంగుటూరికి భారతరత్న ఇవ్వాలని ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వేమూరి శ్రీనివాస్, మల్లాది శ్రీను, కోడూరి ఆంజనేయ శర్మ, సత్యనారాయణ, తుట్టగుంట మధుకుమార్, సత్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.



టంగుటూరి జయంతి కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రి ప్రాంతీయ బ్రాహ్మణ సేవా సమాఖ్య సభ్యులు

26న ఉచిత మెగా వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం : పేరంపేట ఎంపీపీ పాఠశాలలో ఈనెల 26న మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు సగ్గుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేరంపేట అరుధంతి ధర్మ ప్రచార సమితి, జంగారెడ్డిగూడెం రోటరీ సంయుక్త నిర్వహణలో 26వ తేదీ ఉదయం 9నుంచి 3 గంటల వరకు పేరంపేట ఎంపీపీ స్కూల్‌లో ఏలూరు ఆశ్రమ ఆస్పత్రి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్గనైజర్ చిటికెన రాంబాబు మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, గుండె, జనరల్‌తోపాటు స్త్రీల వైద్యనిపుణులతో కూడా వైద్య సేవలు అందిస్తామన్నారు.



కమిషనర్‌ను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు

కమిషనర్ వెంకటేశ్వరరావుకు సత్కారం

జంగారెడ్డిగూడెం : పట్టణాభివృద్ధిని సాధిస్తూ నిస్వార్ధంగా ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్న నగరపంచాయతీ కమిషనర్ పనితీరు అభినందనీయమని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొప్పాక శ్రీనివాస్ అన్నారు. బుధవారం నగర పంచాయతీ కార్యాలయంలో ఉత్తమ సేవ అవార్డు గ్రహీత కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వరరావును బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పర్వతం రాధాకృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు, తిప్పాభట్ల రామకృష్ణ, మల్లాది శ్రీను, చాట్రాతి యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	అనబెలా
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై



మధ్యాహ్న భోజన పథకానికి గ్యాస్ పొయ్యిని అందిస్తున్న రోటరీ సభ్యులు

గ్యాస్ పొయ్యి అందజేత

జంగారెడ్డిగూడెం టౌన్ : పాఠశాలల్లో విద్యార్థి భవిష్యత్ నిర్మాణమవుతుందని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ కెఎల్ఎన్ ధనకుమార్ అన్నారు. బుధవారం పేరంపేట రోడ్డులో నిర్మించిన పోలవరం నిర్వాసిత ప్రాంతం రామయ్యపేట, పైడిపాక ఎంపీపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి ఏనుగుతాటి విజయకుమారి ఆర్థిక సాయంతో రోటరీ ఆధ్వర్యంలో గ్యాస్ పొయ్యిని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలల ఎదుగుదలకు, ఆనందకరమైన ఆరోగ్యవంతమైన పరిస్థితులు అవసరమన్నారు. రోటరీ అధ్యక్షుడు చల్లారి మాణిక్యాలరావు మాట్లాడుతూ రామయ్యపేట, పైడిపాక పాఠశాల్లో కనీస వసతుల కల్పనకు రోటరీ కృషి చేస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయుడు బిరుదుగడ్డ అశిబాబు మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి రేషన్ మంజూరు చేసిందన్నారు. వంట నిర్వహణకు రోటరీ గ్యాస్ పొయ్యిని అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి జవ్వాజి ఉమా, తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016



ఉద్యోగి స్వరం



గ్రామాల్లో రెవెన్యూ కార్యాలయాలు నిర్మించాలి

ఎస్‌కె.కమాల్, వీఆర్వోల సంఘం కొవ్వూరు డివిజన్ అసోసియేట్ ప్రెసిడెంట్

గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ కార్యాలయాలు నిర్మించి రికార్డులు భద్రత కల్పించాలి. కార్యాలయాలు నిర్మించడం వల్ల వీఆర్వోలు గ్రామ స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అవకాశం ఉంటుంది. రెవెన్యూయేతర పనులు తగ్గించి వీఆర్వోలు పడుతున్న పని ఒత్తిడి తగ్గించాలన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలకు అవసరమైన స్టేషనరీ ప్రభుత్వమే పంపిణీ చేయాలి. అర్హత గల వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పించాలి.

● కొవ్వూరు

ప్రకాశం పంతులు ఆదర్శం కావాలి : ఆర్డీవో

కొవ్వూరు టౌన్ : టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆర్డీవో బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జయంతి సందర్భంగా స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి ఆర్డీవో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి సేవలు అభినందనీయమన్నారు. మద్రాసు సైమన్ కమిషన్‌లో ఆంధ్రకేశరిగా బిరుదు పొందారన్నారు. ప్రత్యేకాంధ్ర సమయంలో నిర్ణయాత్మక పాత్ర పోషించారన్నారు. టంగుటూరి ఆశయాలను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో ఎల్.దేవకిదేవి, డిప్యూటీ తహసీల్దార్ ఎండీ మక్సూద్‌ఆలీ, లాల్ అహ్మద్, ఏఎస్‌వో జె.ఆనందబాబు, సివిల్ సప్లయ్స్ డీటీ కమల్‌సుందర్, కె.రవి విక్రమ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోష్పాద క్షేత్రంలో.. ఆంధ్రప్రదేశ్‌కు మొట్టమొదటి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయమని సెన్సార్‌బోర్డు సభ్యుడు టీఎన్‌వీ.రమణమూర్తి అన్నారు. క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి మందిరంలో శ్రీగాయత్రి లక్ష్మీగణపతి జిల్లా పురోహిత సంఘం ఆత్మీయ హితకారిణి సమాజం, జిల్లా బ్రాహ్మణ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి వేడుకలు నిర్వహించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యామిజాల నర్శింహమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని టంగుటూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో న్యాయవాది టీఎన్‌వీ.రమణమూర్తి, బ్రాహ్మణ కార్పొరేషన్ సమన్వయకర్త వారణాసి హనుమంతశర్మ, గాయత్రి లక్ష్మీ గణపతి జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు బి.సుబ్రహ్మణ్యశర్మ, పిల్లలమర్రి మురళీ కృష్ణ, సుబ్బారావు, అనిల్‌కుమార్, సలాది సందీప్‌కుమార్, రాము, తదితరులు పాల్గొన్నారు.





టంగుటూరి చిత్ర పటానికి పూల మాలలు వేస్తున్న ఆర్డీవో... గోష్పాద క్షేత్రంలో టంగుటూరి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రైవేటు పాఠశాలలకు రక్షణ కల్పించాలి

కొవ్వూరు : ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ఉపాధ్యాయు లకు రక్షణ కల్పించాలని కొవ్వూరు జోన్ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. బుధవారం ఏడు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాల ల యాజమాన్యం కొవ్వూరు జోన్ అధ్యక్షుడు కేజీఎం రాజు ఆధ్వర్యంలో నందమూరు రోడ్డు బుద్ధుడి విగ్రహం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం వద్ద ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి రక్షణ కల్పించాలని కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీవో బి.శ్రీనివాసరావుకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు వలియవీడు నెల్సన్ ఆంటోని మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపొందించాలన్నారు. గురువారం ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహిస్తూ కలెక్టర్‌కు వినితిపత్రాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కొవ్వూరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దాతల సహకారంతో మునిసిపాలిటీకి ట్రాక్టర్‌ల కొనుగోలు



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రాధారాణి

కొవ్వూరు టౌన్ : దాతల సహకారంతో పట్టణాన్ని ఆహ్లాదకరంగా సుందరీకరిస్తున్నట్టు మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. బుధవారం పురపాలక సంఘానికి దాతలు అందించిన ట్రాక్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురపాలక సంఘానికి దాతల సహకారం రూ.10.50లక్షలతో 3 ట్రాక్టర్‌లను ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల మునిసిపాలిటీకి నెలకు రూ.2 లక్షలు ఖర్చు ఆదా అవుతుందన్నారు. పట్టణంలో ప్రభుత్వ ప్రహారి గోడలను రంగులు వేయించడం టోల్‌గేట్ వద్ద నుంచి గామన్ బ్రిడ్జి వరకు రోడ్డుపై డివైడర్‌పై మొక్కలు నాటడం, 6వ వార్డులో కోడూరి భాస్కరరావు కుటుంబ సభ్యుల సహకారంతో పార్కు ఏర్పాటు చేశామన్నారు. దాతలందించిన రూ.6 లక్షలతో 3వేల ట్రీగార్డులను కొనుగోలు చేస్తున్నామన్నారు. రూ.4.50 లక్షలతో 23వార్డుల్లో మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత చేపడతామన్నారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కమిషనర్ నాగేంద్రకుమార్, కౌన్సిలర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ పైప్‌లైన్ భద్రతపై అవగాహన

మద్దూరు(కొవ్వూరు) : గ్యాస్ పైప్‌లైన్‌ల పై ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ చీపుళ్ల దమయంతి అన్నారు. మండలంలోని మద్దూరులో బుధవారం రాత్రి తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురానికి చెందిన గొర్రెల రాము బృందం గెయిల్ ఇండియా పైప్ లైన్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పైపులైన్‌పై అమర్చిన యంత్రాలు సరిహద్దు స్తంభాలు హెచ్చరిక బోర్డులను పాడు చేయరాదన్నారు. పైపులైన్‌పై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించారు. గొర్రెల రాము, కృష్ణ, శ్రీనివాస్ బృందం బుర్రకథ రూపంలో ప్రయోజనాత్మక ప్రదర్శన అందించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రెడ్ కలర్ డే



కొవ్వూరు : పట్టణంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పాఠశాలలో రెడ్ కలర్ డే నిర్వహించారు. బుధవారం పాఠశాల కరస్పాండెంట్ ఏఎస్ రవీంద్ర ఆధ్వర్యంలో పాఠశాలను రెడ్ కలర్ వస్త్రాలు బెలూన్‌లతో అలంకరించారు. విద్యార్థులకు రెడ్‌కలర్ ఫ్లవర్స్, వస్తువులు పై పెయింటింగ్ పోటీలు ఏర్పాటు చేశారు. ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులచే రెడ్ కలర్ డే వేడుకలు నిర్వహించారు. వీటి వల్ల విద్యార్థులకు సులభ రీతిలో బోధన అందించవచ్చునన్నారు.

నేడు సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు : మునిసిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ బ్యాంకులకు సంబంధించి గురువారం స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. వివిధ కార్పొరేషన్‌లో రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు జిరాక్స్, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

కొవ్వూరు మండలంలో..

కొవ్వూరు : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని ఆరికరేవుల, కుమారదేవం, చిడిపి గ్రామాలకు చెందిన 439మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో ఎ.రాము తెలిపారు. ఉదయం 9గంటలకు ఆరికరేవుల బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఇంటర్వ్యూలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

● మునిసిపల్ షాపుల వేలం

కొవ్వూరు టౌన్ : పట్టణంలో ఖాళీగా ఉన్న మునిసిపల్ షాపులకు బుధవారం బహిరంగ వేలం నిర్వహించారు. స్థానిక ఈజీకే రోడ్డులోని మునిసిపల్ కాంప్లెక్స్‌లో ఇటీవల ఖాళీ అయిన షాపు నెంబర్-1కు కమిషనర్ చాంబర్‌లో బహిరంగ వేలం పాట నిర్వహించారు. పాటలో హెచ్చుపాటదారుడు కె.ఉమాదేవి రూ.1350కు షాపును దక్కించుకున్నారు. పాట సొమ్ముతో పాటు 18శాతం సర్వీస్ ట్యాక్స్ ప్రతీ నెలా లీజు సొమ్ము చెల్లించాలని లేనిపక్షంలో శాఖా పరంగా చర్యలు తీసుకుంటామని ఆర్ఐ సర్వేశ్వరరావు తెలిపారు.

● సంస్కృత పాఠశాలకు కంప్యూటర్ అందజేత

కొవ్వూరు : ఎల్‌ఐసీ డైమెండ్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు సహకరిస్తున్నట్టు కొవ్వూరు ఎల్‌ఐసీ బ్రాంచి మేనేజర్ కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం స్థానిక మావులేటి సోమరాజు సంస్కృత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రధానోపాధ్యాయులకు డైమండ్ జూబ్లీ ఫండ్ ద్వారా కంప్యూటర్, ప్రింటర్‌ను అందించారు.ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంస్థను ఏర్పాటు చేసి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్థానికంగా ఉన్న పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

● సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

వాడపల్లి(కొవ్వూరు) : చంద్రన్న రైతు క్షేత్రం ద్వారా రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి కె.వేణు గోపాలకృష్ణ తెలిపారు. వాడపల్లిలో సర్పంచ్ గెల్లా సుబ్బారావు అధ్యక్షతన బుధవారం చంద్రన్న శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ వరి సాగులో ముఖ్యంగా ప్రతీ రైతు ప్రతీ రోజూ క్షేత్ర సందర్శన చేయాలన్నారు. వరి విత్తనాలు విత్తన శుద్ధి చేయాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులు ఆఖరి దమ్ములో మాత్రమే వాడాలని పై పాటుగా వేయకూడదన్నారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న జీవ ఎరువులు వినియోగించాలన్నారు. 50శాతం రాయితీపై బాటరీ స్ప్రేయర్లు వ్యవసాయాధికారి కార్యాలయంలో అందిస్తున్నామన్నారు. ఈనెల 29, 30 తేదీల్లో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాస సత్యనారాయణ, శివరామకృష్ణ, టి.శ్రీనివాస రావు, మానికిరెడ్డి రాధాకృష్ణ, ఆత్మ బీటీఎం జగదీశ్వరి, ఏఈవో ఎం.శ్రీనివాస్, ఎంపీఈవోలు దీప్తి, నవీన, సురేష్ పాల్గొన్నారు.

● 287 మందికి సోపానం ఇంటర్వ్యూలు

కొవ్వూరు : స్వయం ఉపాధి సోపానం పథకం ద్వారా వివిధ కార్పొరేషన్‌ల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు సద్వినియోగించుకోవాలని చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. బుధవారం మునిసిపల్ చాంబర్‌లో సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ అనంతబెహ్రా లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ రాధారాణి, కమిషనర్ టి.నాగేంద్రకుమార్, కమిటీ సభ్యులు మురుకొండ రమేష్, నాయుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎ.రాము ఆధ్వర్యంలో పశివేదల బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు వేములూరు, పశివేదలకు చెందిన 287 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :	
గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి
చాగల్లు :	
వెంకటకృష్ణ	జయ జానకి నాయక
వెంకట్రామా	లై

ప్రకాశం పంతులుకు భారతరత్న ఇవ్వాలి

జయంతి వేడుకల్లో బ్రాహ్మణ సంఘం నాయకులు

తాళ్ళపూడి : తూటాలకు ఎదురొడ్డి నిలిచిన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుకు భారతరత్న బిరుదును ప్రకటించాలని బ్రాహ్మణ సంఘం జిల్లా కోశాధికారి కూచిభొట్ల ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మండల సంఘం అధ్యక్షుడు కల్లూరి మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో ప్రకాశం పంతులు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అర్చకసంఘం ఉపాధ్యక్షుడు జంద్యాల గంగాధరశర్మ, మండల కమిటీ అధ్యక్షుడు రుద్రాభట్ల సత్యనారాయణ, పురాణ ఉపన్యాసకులు పరస రాధాకృష్ణ, కేశిరాజు రవి చంద్రకుమార్, హెచ్‌వీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

సైమన్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేస్తూ బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా టంగుటూరి ప్రకాశం పంతులు నిలిచిపోయారని తహసీల్దారు పెంటపాటి శ్రీనివాసరావు అన్నారు. ఆయన జయంతి వేడుకను స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు పెంటపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీటీ నాగలక్ష్మి, ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.





తాళ్ళపూడి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రకాశంపంతులు జయంతి వేడుకను జరుపుకున్న బ్రాహ్మణులు, తహసీల్దారు కార్యాలయంలో ప్రకాశం పంతులు జయంతివేడుకను జరుపుకున్న రెవెన్యూ అధికారులు

ప్రకాశం పంతులుకు ఘన నివాళి

ఉండ్రాజవరం : సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు ప్రకాశం పంతులు అని బ్రాహ్మణ సేవా సమితి గౌరవాధ్యక్షుడు వై.భాస్కరరావు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని పురస్కరించుకుని ఉండ్రాజవరం బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలుల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, సంఘ నాయకులు వైవీ ఆర్‌కె మూర్తి, డి.సుధాకర్, ఎం.వెంకటరమణ, వి.సత్యకృష్ణ, రాపాక వెంకట్రామయ్య, అంజి, రామ్మూర్తి, ఆకెళ్ల శ్రీనివాస్, కృష్ణ, బి.శ్రీరామపవన్ పాల్గొన్నారు.



చాగల్లు సెంటర్‌లో నిరసన ర్యాలీ చేస్తున్న జైపూర్ సుగర్ కంపెనీ కార్మికులు

కుటుంబాలతో రోడ్డెక్కిన కార్మికులు

వేతనాలు తక్షణమే చెల్లించాలంటూ నిరసన, ర్యాలీ

చాగల్లు : జైపూర్ సుగర్ కంపెనీ చెల్లించాల్సిన వేతనాలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ కార్మికులు కుటుంబాలతో సహా రోడ్డెక్కారు. చాగల్లులో ఎనిమిదో రోజు దీక్షలో భాగంగా బుధవారం ఫ్యాక్టరీ కార్మికులు కుటుంబ సమేతంగా మెయిన్ రోడ్డుపై నిరసన ర్యాలీ నిర్వహించారు. సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ ఎం.మెరికమ్మను కలిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఫ్యాక్టరీని వెంటనే ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. స్థానిక ఐఎంఎల్ డిపో కార్మికులు, రైతు సంఘం నాయకులు ఫ్యాక్టరీ కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. కార్మిక సంఘం నాయకులు నీరుకొండ కృష్ణారావు, ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ కార్మికుల కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి వేతనాలు విడుదల చేయాలని కోరారు.

18 గ్రామాల్లో ఎలుకల మందు పంపిణీ

పెరవలి : మండలంలో గల 18 గ్రామాల్లో రైతులకు బుధవారం వ్యవసాయశాఖ సిబ్బంది ఎలుకల మందు పంపిణీ చేశారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలానికి గాను సుమారు మూడున్నర టన్నుల నూకలు, 34 కేజీల నూనె, 34 కేజీల మందును కలిపి 18 గ్రామాలకు చెందిన రైతులకు అందించినట్టు మండల వ్యవసా యాధికారి పి.చంద్రశేఖర్ తెలిపారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

పెరవలి : నల్లాకులవారిపాలెం మాజీ సర్పంచ్ నల్లాకుల చినపద్దయ్య 14వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో గల ఆయన విగ్రహానికి కుటుంబీకులు, గ్రామస్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీను, వాసు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి : ఏపీఎం

పెరవలి : మహిళల ఆర్థికాభివృద్ధికే ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశ పెట్టిందని ఏపీఎం ఆలపాటి రామకృష అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డ్వాక్రా యానిమేటర్ల నెలవారి సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్వాక్రా గ్రూపుల లావాదేవీలను నెల నెల జరిగే సమావేశాల వివరాలను సభ్యులు ట్యాబ్‌లలో ఆన్‌లైన్ చే యాలన్నారు. ఏపీఎం అనిత, విజయ్, మండల సమాఖ్య లీడర్లు, సీసీలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

400 మందికి సోపానం ఇంటర్వ్యూలు

ఉండ్రాజవరం : సోపాన రుణాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆంధ్రాబ్యాంక్ పరిధిలోని తాడిపర్రు, వెలగదుర్రు , ఉండ్రాజవరం గ్రామాలకు చెందిన నిరుద్యోగులు 400 మంది దరఖాస్తులు పరిశీలించి ఇంట ర్వ్యూలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బి.ఉదయ్, డీటీ శ్యామ్‌ప్రసాద్, అధికారులు ఎన్.రవికిషోర్, టి. రాజకుమార్, జి.వాణి చంద్రమణి పాల్గొన్నారు.

నేడు సోపానం ఇంటర్వ్యూలు

చాగల్లు : స్వయం ఉపాధి సోపానం పథకంలో భాగంగా చాగల్లు ఆంధ్రాబ్యాంకు పరిధిలో దరఖాస్తు చేస్తుకున్న అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో కే.పురుషోత్తమరావు తెలిపారు. బ్యాంకు పరిధిలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు తప్పక హాజరుకావాలని అన్నారు.

గీత కార్మిక సంఘం సభ్యులుగా గుర్తించాలి

చాగల్లు : కల్లుగీత కార్మిక సొసైటీలో సభ్యత్వం లేకుండా గీత వృత్తి చేసుకుంటున్న కార్మికులకు కూడా సొసైటీలో సభ్యత్వం కల్పించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని గీత కార్మిక సంఘం సమావేశంలో కోరారు. బుధవారం జరిగిన సంఘ సభ్యుల సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జుజ్జవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని కోరారు. మండల కౌలు రైతు సంఘం అధ్యక్షుడు కంకటాల బుద్దుడు మాట్లాడుతూ గీత కార్మికుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని అన్నారు. సమావేశంలో కండిబోయిన రామనాథం మురళీకృష్ణ దానరాజు, గూడూరి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

అధికంగా ఎరువులు వాడొద్దు : ఏవో

ఉండ్రాజవరం : రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయాధికారి ఎ.మేరీకిరణ్ చెప్పారు. చంద్రన్న రైతు క్షేత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం తాడిపర్రులో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. రైతులు ఒక ప్రణాళికాబద్ధంగా సాగు చేయాలన్నారు. పొలంలో భూసారాన్ని బట్టి ఎరువు మోతాదులు ఎంత వరకు వేయాలో తెలుసుకోవాలన్నారు. సేంద్రీయ ఎరువులపై రైతులు ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సురేష్, మాసరమ్మ, రైతులు పాల్గొన్నారు.

మంచినీటి పథకాలు పరిశీలన

ఉండ్రాజవరం : గ్రామాల్లో రక్షిత మంచినీటి ట్యాంక్‌లు వారానికి ఒకసారి శుభ్రం చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్య సూర్యనారాయణరాజు తెలిపారు. మోర్త, ఉండ్రాజవరం, పాలంగి, కె.సావరం గ్రామాల్లో ఆయన పర్యటించి మంచినీటి పథకాలు, ఇతర అంశాలపై పరిశీలించారు. రక్షిత మంచినీటి పథకాల్లో విధిగా క్లోరినేషన్ చేయాలన్నారు. ప్రతీ రోజూ గ్రామంలో నాలుగు చోట్ల మంచినీటి పథకాల్లో నీరును పరీక్షించామన్నారు.



కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంను కలిసిన రఫీ యుల్లాబేగ్

ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం

ప్రాజాస్వామ్య ఉల్లంఘన

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బేగ్

కొవ్వూరు : ముద్రగడ పాదయాత్రను అడ్డుకోవడం ప్రజా స్వామ్య ఉల్లంఘన అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.రఫీయుల్లాబేగ్ అన్నారు. బుధవారం తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలో కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బేగ్ ఆధ్వర్యంలో కలిశారు. బేగ్ మాట్లాడుతూ ముద్రగడను నిర్భంధించడంపై అధికార పార్టీకి నంద్యాల ఉపఎన్నికల్లో ప్రభావం తప్పకుండా కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అమర్‌జహాబేగ్ మహ్మద్ మాట్లాడుతూ తన జాతి కోసం పోరాడటానికి ముందుకు వస్తున్న ముద్రగడను నిర్భంధించడం బాధాకరమన్నారు. పద్మనాభం మాట్లాడుతూ బీసీలకున్న హక్కులకు ఎటువంటి భంగం కలగంకుండా కాపులను బీసీల్లో చేర్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఏపీసీసీ సెక్రటరీ గెడ్డం సాయిబాబా, నాయకులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలైన దిగుబడులు

అన్నదేవరపేట(తాళ్ళపూడి) : చంద్రన్న రైతుక్షేత్రం ద్వారా మేలైన యాజమాన్య పద్ధతులను అనుసరించి ఆదాయం పెంచేలా రైతులతో వ్యయసాయం చేయిస్తామని ఏఓ రత్నప్రభ అన్నారు. బుధవారం అన్నదేవరపేట సొసైటీ ఆవరణలో చంద్రన్న రైతుక్షేత్రం సమావేశం నిర్వహించారు. ఒకే ప్రాంతంలో 25 ఎకరాలు, 25 మంది రైతులు మినుము సాగు చేస్తే ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు రైతులకు అందించడానికి కృషి చేస్తామన్నారు. ఈనెల 29, 30 తేదీల్లో సామూహిక ఎలుకల నివారణా కార్యక్రమం నిర్వహిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు సతీష్‌కుమార్, శ్యాంప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

చవితికి అంతా సిద్ధం

తాళ్ళపూడి : వినాయక చవితి వేడకలకు మండలంలో ఆయా కమిటీని ర్వాహకులు సర్వం సిద్ధం చేస్తున్నారు. భారీ విగ్రహాలను కొనుగోలు చేసి విగ్రహాలను ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. భారీ చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ప్రధాన దేవాలయాల్లో వినాయక విగ్రహాలను నిలబెట్టడానికి సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో చిరుదుకాణాలు వెలిశాయి. రకరకాల రంగుల ప్లాస్టిక్ పూల దండలు, పువ్వుల దండలు, పాలవెల్లి, వివిధ రకాల పండ్లు మార్కెట్‌లో అమ్మకాలకు సిద్ధం చేశారు. పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన జనంతో మార్కెట్ కిటకిటలాడింది. చవితిని తొమ్మిది రోజులు జరుపుకోవడానికి సౌండ్ సిస్టమ్‌లతో గ్రామాలు హోరెత్తనున్నాయి.



చినుకు పడితే.. చింతే!!

జాతీయ రహదారిపై నిలిచిపోతున్న వాన నీరు

పెరవలి : పెరవలిలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాలు నీటితో మునిగిపోయాయి. పెరవలి ఆంజనేయస్వామి సెంటర్ వద్ద జాతీయ రహదారిపై కొంత ప్రదేశం పల్లంగా ఉండడంతో భారీగా వర్షపు నీరు నిల్వ ఉండిపోయింది. అధికారులు స్పందించి కనీసం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఉద్యోగి స్వరం



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఐ.రాజగోపాల్, ఏపీటీఎఫ్, సూర్యారావుపాలెం

ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ నిబంధనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయడం మంచి పరిణామం.ఈ నిబంధనల్లో మునిసిపల్ అధ్యాపకులను, ఐసీడీఎస్ ఉపాధ్యాయులను చేర్చాలి. కేటగిరి మూడుకి చెందిన ఉపాధ్యాయులను విద్యార్హతలను బట్టి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలి. గతంలో రూ. 398లతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి. మధ్యాహ్నం భోజన పథకం ఉపాధ్యాయులకు భారం కాకుండా ఉండాలి.ఈ మేరకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి.

ఉండ్రాజవరం

మేం సిద్ధమయ్యా.. గణేశా!!


గణేష్ చౌక్‌లో ముస్తాబు

నిడదవోలు : చవితి సందడి వచ్చేసింది.. ఊరూవాడా ఉత్సవ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గణపతిని ప్రతిష్ఠించేందుకు మండపాలు సిద్ధం చేస్తున్నారు. నిడదవోలు పట్టణంలో ప్రతీ ఏడాది భారీగా విగ్రహాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగానే పలు చోట్ల చలువ పందిళ్లు వేస్తారు. ఈ ఏడాది శుక్రవారం వినాయక చవితి సందర్భంగా ఇప్పటికే పందిళ్ళు సిద్ధమయ్యాయి. భారీ సెట్టింగ్‌లవో వేడుకలకు సిద్ధం చేశారు. పట్టణంలో ఎక్కడ చూసిన వినాయక చవితి సందడే నెలకొంది. గణేష్ చౌక్ సెంటర్‌లోని శ్రీ పూజా గణపతి కుమారస్వామి ఆలయంలో 96వ వినాయకచవితి ఉత్సవాలకు నిర్వాహకులు కారింకి సాయిబాబా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఈ ప్రాంతం అంతా విద్యుద్దీప అలంకరణతో ముస్తాబైంది. అదే విధంగా పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్‌లో ఉన్న వినాయకుని ఆలయంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని వినాయకుని ఆలయం వద్ద గాంధీనగర్‌లోని వినాయకుని ఆలయాల వద్ద భారీగా ఏర్పాట్లు చేశారు. గణపతి విగ్రహాలను తెచ్చే పనిలో పడ్డారు. ఒకరికొకరు పోటీగా గణపతులను ప్రతిష్ఠించనున్నారు. అంతే కాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో వెలసిన గణపతి ఉత్సవ కమిటీ ఉత్సవ పందిళ్లలోను గణపతి నవరాత్రుల హడావుడి ప్రారంభమైంది.


నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎస్‌ఐ సతీష్



మాట్లాడుతున్న సీనియర్ అధ్యాపకుడు పురుషోత్తం

చిరస్మరణీయుడు 'టంగుటూరి'

నిడదవోలు : చిరస్మరణీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. నిడదవోలు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం టంగుటూరి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగాన్ని, దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పట్టణ ఎస్ఐ జి.సతీష్ మాట్లాడుతూ మహానుభావుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. అదే విధంగా పట్టణ శాఖా గ్రంథాలయం, ఎస్వీ ఆర్కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన జయంతిని నిర్వహించారు. బ్రిటీష్ హయాంలో ఎన్నో కష్టాలెదుర్కొని ఉన్నత విద్యనభ్యసించి యువతలో ధైర్యం నింపిన వ్యక్తి టంగుటూరి అని ప్రభుత్వ వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకట్రావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు,ప్రసాద్, గాలి రాఘవయ్య,కుందుల ప్రభాకరం, పివిఎస్‌డి రాజేష్, ఎన్.రాజశేఖర్, గ్రంథాలయ అధికారి కుందుల వీరభద్రరావు, అధ్యాపకులు ఎస్.పురుషోత్తం,జె.విజయలక్ష్మి,ఎం.కామేశ్వరరావు, జి.ప్రకాశం బాబు,టి.శ్రీనివా సరావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాలేజీ బస్ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

శెట్టిపేట (నిడదవోలు రూరల్) : ప్రైవేటు కళాశాలకు చెందిన బస్సు సైకిలిస్టును ఢీకొనడంతో తీవ్ర తీవ్రగాయాల పాలయ్యాడు.తాడేపల్లిగూడెంలోని ఒక ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సు విద్యార్థులను ఇంటికి తీసుకువస్తున్న సమయంలో శెట్టిపేటలో అదే గ్రామానికి చెందిన సైకిలిస్ట్ త్రిమూర్తులును ఢీకొంది. అతన్ని నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి తరలించారు.దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని నిడదవోలు పోలీసులు తెలిపారు.

మెదడు వాపు నివారణ మాత్రలు పంపిణీ

కోరుమామిడి (నిడదవోలు రూరల్) : ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని వాకర్స్ క్లబ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సర్వేశ్వరరావు,ఆరుగొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. కోరుమామిడి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం మెదడువాపు నివారణకు బెల్లడోనా మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కుమార్, యోగా గురువు పొడుగు నరేష్,హెచ్ఎం రోజమణి పాల్గొన్నారు.


హర్షం వ్యక్తం చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

పీఎంపీ,ఆర్ఎంపీలకు చట్టబద్ధతపై హర్షం

తిమ్మరాజుపాలెం (నిడదవోలు రూరల్) : పీఎంపీలు ,ఆర్ఎంపీలను ప్రభుత్వం గుర్తించి చట్టబద్ధత హక్కులు కల్పించడం పట్ల చాగల్లు, నిడదవోలు మండల పీఎంపీలు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తిమ్మరాజుపాలెంలో సంఘ అధ్యక్షుడు ప్రసాదరావు క్లినిక్ సెంటర్‌లో కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.

నేడు సమిశ్రగూడెంలో సోపానం ఇంటర్వ్యూలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : స్వయం ఉపాధి సోపాన రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో అబ్బిలి ఆంజనేయులు తెలిపారు. ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పురుషోత్తపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు దరఖాస్తుదారులందరూ హాజరుకావాలని సూచించారు.ఎంపికైన లబ్ధిదారులు రెండు ఖాతాలు ప్రారంభించేందుకు అవసరమైన డేటాతో హాజరుకావాలని తెలిపారు.నిరుద్యోగ యువత ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నిడదవోలు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులనే కార్పొరేషన్ రుణాలకు ఎంపిక చేస్తామని మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు.నిడదవోలు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్లకు సంబంధించి దరఖాస్తుదారులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని నిరుద్యోగులు తమ కాళ్ళపై తాము నిలబడాలన్నారు. పట్టణంలోని 28 వార్డుల్లో దరఖాస్తుదారులు హాజరయ్యారు. గురువారం ఇండియన్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

1102 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు

నిడదవోలు : విద్యార్థుల కంటిచూపుపై అశ్రద్ధ చేయవద్దని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మట్టపర్తి రాజేంద్రప్రసాద్ అన్నారు.పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజేశ్వరి రామకృష్ణన్ నేత్ర వైద్యశాల సహకారంతో బుధవారం పట్టణంలోని డొక్కా సీతమ్మ మునిసిపల్ హైస్కూల్, జడ్పీ బాలికోన్నత పాఠశాల, మునిసిపల్ హైస్కూల్ నెం.3 లో సుమారు 1102 మంది విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేశారు. 92 విద్యార్థుల్లో దృష్టి లోపాలను గుర్తించి ఉచితంగా కళ్ళజోళ్ళను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవా కో ఆర్డినేటర్ రంగా వెంకటేశ్వరరావు,పి.సత్యనారాయణరాజు,బండి రామ్‌గోపాల్,రాజేంద్ర కుమార్ జైన్,ముజీద్ (మున్నా) పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	ఆనందోబ్రహ్మ
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక

తెగుళ్ళు దాడిచేస్తున్నా.. కంగారు పడవద్దు!

- వరి సాగులో ఎండాకు తెగులు
- నివారణకు మందులివే
- 'పొలంబడి'లో ఏవో సత్యనారాయణ

జీడిగుంట (నిడదవోలు రూరల్) : వాతావరణంలో వచ్చే అకాలమార్పులతో పైరును తెగుళ్ళు ఆశిస్తాయని రైతులు తొందరపడి పురుగుమందులు పిచికారీ చేయవద్దని మండల వ్యవసాయాధికారి గుత్తుల సత్యనారాయణ రైతులకు సూచించారు.మండలంలోని జీడిగుంట వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మండలంలో 16 వేల ఎకరాల్లో ఖరీఫ్ సాగు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం 30 నుంచి 40 రోజుల వయసులో పైరు ఉందన్నారు.గత పది రోజులుగా ఆకాశంలో మబ్బులు, చిరుజల్లులు కారణంగా వాతావరణం ఉక్కబోతగా ఉంటుంది.దాంతో పైరుపై ఎండాకు తెగులు ఉధృతిగా కనబడుతుందన్నారు. ఇది బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు.ఆకు అంచు నుంచి పసుపురంగు లేదా ఉదారంగు మచ్చలు ఏర్పడి ఎండిపోతూ కనిపిస్తుందని తెలిపారు. ఇది వర్షపు జల్లులు పడుతున్న కొద్దీ ఉధృతమవుతుందన్నారు. దీని నివారణకు మందుల్లేవని చెప్పారు. తెగులు నివారణకు నత్రజని ఎరువులు వేయడం తాత్కాలికంగా నిలిపి తెగులు ఆశించిన పొలంలో నీటిని పలుమార్లు మురుగుకాలువల ద్వారా బయటకు పంపివేయాలన్నారు. ఈ సమయంలో పొటాష్‌తో పాటు కొద్ది మోతాదులో యూరియా వేయా లన్నారు.వర్షం కురవని సమయంలో తెగులు ఉధృతి దాని కదే తగ్గుతుందని తెలిపారు.మండలంలో అక్కడక్కడా కాండం తొలిచే పురుగు ఆశించి పైరు మువ్వలు పడిపోతున్నాయని తెలిపారు.దీని నివారణకు ఎకరం పైరుకు కెల్దాన్ 50 ఎస్పీ పౌడర్ 400గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ఎస్‌కె రసూల్,ఎంపీఈవో కె దుర్గాదేవి, రైతులు పాల్గొన్నారు.


జీడిగుంటలో పొలంబడి, ఎండాకు తెగులుపై వివరిస్తున్న వ్యవసాయాధికారి సత్యనారాయణ

నేడు డీసీసీబీ ఇంటర్వ్యూలు

నరసాపురం టౌన్ : పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో గురువారం డీసీసీబీ బ్యాంకుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు కమిషనర్ రమణ తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యాలయానికి హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు మట్టి విగ్రహాలు పంపిణీ

నరసాపురం : వినాయక చవితిని పురస్కరించుకుని పండుగ చేసుకునే భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో అదరణ ట్రస్టు అధ్వర్యంలో విగ్రహాలను పంపిణీ చేయనున్నట్టు నిర్వాహకులు భగవాన్ తెలిపారు. ఆర్యవైశ్య అధ్వర్యంలో రామాలయం వద్ద విగ్రహాలను అందించనున్నట్టు సంఘం అధ్యక్షుడు అత్మూరి నరసయ్య తెలిపారు.

20 ట్రాక్టర్లు మంజూరు

నరసాపురం టౌన్ : రైతు రథం పథకం కింద దరఖాస్తు చేస్తున్న రైతులకు పెద్ద ట్రాక్టర్లు మంజూరైనట్టు ఏడీఈ డాక్టర్ సుబ్బారావు తెలిపారు. నరసాపురం మండలానికి 8, యలమంచిలికి 8, మొగల్తూరు మండలానికి 4 చొప్పున యూనిట్లు మంజూరయ్యాయన్నారు. వీటిని ప్రజాప్రతినిధుల సమక్షంలో లబ్ధిదారులకు అందిస్తామని ఏవో తెలిపారు.

నరసాపురంలో భారీ వర్షం

నరసాపురం : పట్టణంలోని బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు గంట పాటు కురిసిన వర్షానికి డ్రెయిన్లు పొంగిపొర్లాయి. ఉదయం నుంచి భానుడు భగభగమనడంతో ప్రజలు వేడికి తల్లడిల్లిపోయారు. అయితే సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లపడి భారీ వర్షం కురవడంతో ప్రజలు సేదదీరారు. వర్షానికి మెయిన్‌రోడ్, స్టీమర్ రోడ్‌ల్లో మోకాలు లోతు నీరు నిలిచింది. గంట పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



నీట మునిగిన స్టీమర్ రోడ్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	నేనే రాజు నేనే మంత్రి

తీరంలో చవితి సందడి

పోటాపోటీగా ఏర్పాట్లు

నేడు విగ్రహాలు తీసుకొచ్చేందుకు ముహూర్తాలు



కోవెల వీధిలో ఏర్పాటు చేసిన పందిరి

నరసాపురం :
తీరంలో వినాయక చవితి సందడి మొదలైంది. సోమవారంతో అమవాస్య వెళ్లిపోవడంతో చవితి వేడుకలకు కమిటీలు ముహూర్తాలు పెట్టిస్తున్నారు. ఇప్పటికే కొన్ని కూడళ్లల్లో పందిర్ల ఏర్పాటు చకచక సాగిపోతోంది. పోటాపోటీగా పందీర్లు వేస్తున్నారు. విద్యుత్ లైటింగ్, అలంకరణ పనులు కూడా మొదలుపెట్టారు. పండుగకు ఇంక ఒక రోజు మాత్రమే సమయం ఉంది. దీంతో గురువారం విగ్రహాలు తీసుకొచ్చేందుకు ముహూర్తాలు కూడా పెట్టిస్తున్నారు. ఏటా స్టీమర్‌రోడ్ కూరగాయవర్తక సంఘం అధ్వర్యంలో చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ఈసారి కూడా ఈ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పందిర నిర్మాణం కూడా చేపట్టారు. ఎమ్మెల్యే మాధవనాయుడు పాత నివాసం వద్ద కూడా ఈసారి వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. శ్రీహరిపేట, పొన్నపల్లి, పీచుపాలెం, అంకానివారిపాలెం, ఎన్టీఆర్ కాలనీ, రుస్తుంబాద, రాయపేట, వైఎస్సార్‌కాలనీ, లాకుపేట, చినమామిడిపల్లి, మండలంలోని సీతారాంపురం, లక్ష్మణేశ్వరం, తూర్పుతాళ్ళు,పసలదీవి, చామకూరిపాలెం, చిట్టవరం, మల్లవరం గ్రామాల్లో కూడా పెద్ద ఎత్తున్న పందిర్లు వేస్తున్నారు. మరోవైపు స్కూల్ విద్యార్థులు డీబ్బీలు చేతపట్టి వినాయక ఉత్సవాలకు చందాలు వసూలు చేసే పనిలో పడ్డారు.



ఉత్సవాలకు వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న కమిటీ సభ్యులు

టంగుటూరిని నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలి



టంగుటూరి ప్రకాశం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకుడు బండారు ప్రతాప్‌నాయుడు

నరసాపురం టౌన్ : మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు దివంగత టంగుటూరి ప్రకాశంపంతుల్ని నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని టీడీపీ నాయకుడు బండారు ప్రతాప్‌నాయుడు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జి మురళీధర్, అత్మరాజు, ఎం.రాంప్రసాద్, కత్తల సత్యనారాయణ, పి.త్రిమూర్తులు, పి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ హైస్కూల్‌లో.. పట్టణంలోని లెనిన్ హైస్కూల్‌లో టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్‌లో చిత్రపటానికి హెచ్‌ఎం చమర్తి గీతాబాల, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీజీబీఎస్ మహిళ కళాశాలలో... పట్టణంలోని బీజీబీఎస్ మహిళ కళాశాలలో టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అమ్మాజీ, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టంగుటూరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వరాజ్యరామం వీధిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, టి.లక్ష్మీనారాయణ, ఎ.నళిని, డాక్టర్ రాజ్యలక్ష్మి, పీఎస్ఎన్ మూర్తి, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో.... టంగుటూరి చిత్రపటానికి చైర్‌పర్సన్ రత్నమాల పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతుల్ని ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమణ, కౌన్సిలర్లు నాగజ్యోతి, అబిదా సుల్తానా, గోరు సత్తిబాబు, అర్‌వో శివాజీ,బద్రి పాల్గొన్నారు.

వైఎన్ కళాశాలలో... పట్టణంలోని వైఎన్ కళాశాలలో టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు రెడ్డప్ప ధవేజీ, ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, డాక్టర్ డి వెంకటేశ్వరావు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్ కార్యాలయంలో.. టంగుటూరి చిత్రపటానికి ఏవో రాధిక పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాగప్రసాద్, దుర్గా, భార్గవ్, సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో...తహసీల్దార్ కార్యాలయంలో టంగుటూరి చిత్రపటానికి తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో డీటీ ఝాన్సీ, ఆర్ఐ శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.



టంగుటూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ రత్నమాల



శిక్షణ తరగతుల్లో సర్టిఫికెట్లు పొందిన టీడీపీ నాయకులు

శిక్షణకు తరలిన టీడీపీ నాయకులు

నరసాపురం టౌన్ : రెండు రోజులుగా తణుకులో నిర్వహిస్తున్న టీడీపీ శిక్షణ తరగతులకు పట్టణం నుంచి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు తరలివెళ్లారు. ఈ శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం డైరెక్టర్ వెంకటరాజు సర్టిఫికెట్లను అందజేశారు. పార్టీ బలోపేతం, క్రమశిక్షణ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం, బూత్ కమిటీల ఏర్పాటు, నాయకత్వ లక్షణాలు తదితర విషయాలపై పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా, కొల్లు పెద్దిరాజు, కాగితపు వెంకటేశ్వరావు, మల్లాడి మూర్తి, రావి వీరాస్వామి, వలవల నాని, బెజవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక దిగుబడులు సాధించాలి : ఏవో

కొప్పర్రు (నరసాపురం అర్బన్) : వ్యవసాయంలో యాంత్రీకరణను అందిపుచ్చుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని ఏవో అబ్దుల్ రహీం అన్నారు. మండలంలోని కొప్పర్రు, నవరసపురం గ్రామాల్లో బుధవారం వ్యవసాయ శాఖ నిర్వహించిన చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధునిక యాంత్రీకరణ ద్వారా దిగుబడి పెరగడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. కొప్పర్రులో రైతులు మాట్లాడుతూ మురుగు, పంట కాల్వల నిర్వహణ మెరుగుపరిస్తే పంట దిగుబడులు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. వీటిని గట్లపై నాటడం ద్వారా చేలను ఆశించే పురుగు నేరుగా పొలంలోకి రాకుండా కంది చెట్లవైపు మళ్లుతాయని వ్యవసాయాధికారి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ యజ్జు పురుషోత్తం, సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి బాబా, అందే ఉదయభాస్కర్, బులిసత్యం, సింహాచలం, సంద్రాద్రి, ఏడుకొండలు, ఏఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



కొప్పర్రులో మాట్లాడుతున్న వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం



మట్టి గణపతే.. మహా గణపతి..

పట్టణంలోని ఆదిత్య స్కూల్‌లో బుధవారం పర్యావరణ స్నేహపూరిత వినాయక చవితి వేడుకల్ని నిర్వహించారు. పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు వారి చేత మట్టి వినాయక ప్రతిమలను తయారు చేయించారు.

- నరసాపురం టౌన్



మీ ఓటు.. మాకే వేయాలమ్మా..

మీ ఓటు మాకే వేయాలమ్మా.. అంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నది ఎవరో చూశారా.. ఇంకెవరు.. మన ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు.. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఇలా ప్రచారం చేశారు.

- నరసాపురం టౌన్

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో
అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985422116

ఉద్యోగి స్వరం



బయోమెట్రిక్‌తో వెతలు

కొల్లాబత్తుల సూర్యకుమార్, టీచర్, పాలకొల్లు

‘ బయోమెట్రిక్ హాజరు విధానంతో ఇబ్బందులు పడుతున్నాం. తరచూ సాంకేతిక లోపాలతో యంత్రాలు పనిచేయక ఇతర పాఠశాలలో ఉండే యంత్రంలో వేలిముంద్రలు వేస్తున్నాం. దీనితో సమయం వృథా అవుతోంది. బయోమెట్రిక్ యంత్రాలు సరిగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. పాఠశాలలో ఇన్వర్టరు, ఇంటర్‌నెట్ సుదపాయం పూర్తిస్థాయిలో కల్పించి బయోమెట్రిక్ మిషన్లుకు సాంకేతిక లోపాలు లేకుండా చూడాలి. ’

● పాలకొల్లు అర్బన్

విద్యార్థులకు ప్లేట్లు వితరణ

పాలకొల్లు టౌన్: ఎంఎంకెఎన్ఎం హైస్కూల్ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పాలకొల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు భోజనం ప్లేట్లు క్లబ్ అధ్యక్షుడు దేవత రవికుమార్ ఆధ్వర్యంలో అందజేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు	: 99854 11548
పాలకొల్లు అర్బన్	: 97053 46813
పాలకొల్లు టౌన్	: 9966374187
పాలకొల్లు రూరల్	: 92485 25459
యలమంచిలి	: 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	లై
శ్రీనివాస మినీ	నిన్నుకోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	ఆనందో బ్రహ్మా
మారుతి	జయ జానకి నాయక

మొక్కలు నాటారు.. రక్షణ మరిచారు...



పడిపోయిన ట్రీ గార్డు

పాలకొల్లు రూరల్: స్వచ్ఛమేవ జయతే కార్యక్రమం ఏర్పాటుచేసి అత్యంత ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటేందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు విశేషంగా కృషిచేశారు. సుమారు 6 నెలలుపాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టారు. సుమారు రెండు సంవత్సరాలు క్రితం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా పాలకొల్లు పట్టణంలోని 31వ వార్డుల్లోను, మండలంలోని 27 గ్రామాలు, యలమంచిలి మండలంలో 31 గ్రామాల్లోను, పోడూరు మండలంలోని 8 గ్రామాల్లో సుమారు 1 లక్ష 20 వేల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా విద్యార్థులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని విజయవంతం చేశారు. మొక్కల రక్షణ కోసం ఎమ్మెల్యే నిమ్మల పారిశ్రామిక వేత్తలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు తదితరులతో మాట్లాడి ట్రీ గార్డులు ఏర్పాటు చేశారు. అయితే

నేలకూలుతున్న ట్రీ గార్డులు
పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

కొన్నాళ్ళుగా మొక్కల పెంపకంపై స్థానిక సంస్థలు, పురపాలక సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తమ పరిధిలోని మొక్కలను పెంచేందుకు ఆయా గ్రామాల పంచాయతీల్లోని సిబ్బంది, పురపాలక సిబ్బంది బాధ్యత వహించాలని ఎమ్మెల్యే అనేకసార్లు చెబుతూ వస్తున్నప్పటికీ సిబ్బంది నిర్లక్ష్యం మాత్రం కొనసాగుతూనే ఉంది. నియోజకవర్గంలో అనేక చోట్ల మొక్కలకు ఏర్పాటుచేసిన ట్రీ గార్డులు పడిపోవడం, ట్రీ గార్డు ఉన్నప్పటికీ మొక్కలు ఎండిపోవడం వంటివి జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. దీంతో లక్ష్యం నెరవేరడంలేదు. ఇప్పటికైనా ఆయా పంచాయతీ, పురపాలక సిబ్బంది దృష్టిసారించి మొక్కలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సాహస యోధుడు ప్రకాశం



గురుకుల్ విద్యాలయలో విద్యార్థులు ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పాలకొల్లు: స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురెళ్ళి తన గుండెను చూపి ‘దమ్ముంటే నన్ను కాల్చండ’న్న సాహస యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులని ఛైర్మన్ గొర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ గణేశ్వర్ మహాపాత్ర ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఛైర్మన్ గొర్ల శ్రీనివాస్ భారత దేశానికి టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రశాకం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిఎన్నార్ డిగ్రీ కళాశాల ఆవరణలో..

స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నాగమణి ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి మాట్లాడుతూ అంకితభావంతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఆంధ్రరాష్ట్రానికి మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలందించారని నివాళులర్పించారు. ప్రతి విద్యార్థీ ప్రకాశం పంతులును ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో ఉన్నత

జయంతి వేడుకల్లో వక్తలు

స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు కేఎస్వీ రంగారావు, అద్యాపకులు ఎన్‌డిఆర్ మేరీమోజెస్, విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకాశం పంతులు జీవిత విశేషాలను గేయ రూపంలో ఆలపించారు.

ఆంధ్రకేసరికి భారత రత్న ఇవ్వాలి

పాలకొల్లు అర్బన్: తెలుగువాడి గొప్పదనాన్ని ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన మహనీయుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుకు భారత రత్న ఇవ్వాలని శ్రీగాయత్రి జిల్లా బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు బుద్దవరపు సుబ్బారావు అన్నారు. స్థానిక శ్రీక్షీరారామ బ్రహ్మణ సేవా సంఘం, ఆంధ్రకేసరి యువసేన సంయుక్తంగా బుధవారం స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో నిర్వహించిన ఆంధ్రకేసరి జయంతి వేడుకల్లో సుబ్బారావు ముఖ్య వక్తగా ప్రసంగించారు. స్థానిక సంఘం అధ్యక్షుడు సోమంచి శ్రీనివాస శాస్త్రి, కార్యదర్శి హోతా హరినారాయణ మాట్లాడుతూ తెలుగు జాతికి మార్గదర్శకుడు ఆంధ్రకేసరి అని పేర్కొన్నారు. కార్యక్రమానికి సిహెచ్ రెడ్డప్ప ధవేజీ సంచాలకునిగా వ్యవహరించారు. విశిష్ట అతిథిగా సీఐ రజనీకుమార్, పట్టణ సంఘ నాయకులు, జిల్లా నాయకులు, శ్రీగాయత్రి పురోహిత సంఘం సభ్యులు, శ్రీక్షీరారామబ్రాహ్మణ సంఘం కార్యవర్గ సభ్యులు, రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆంధ్రకేసరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ జయప్రకాశం అధ్యక్షత వహించి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు



ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శ్రీ క్షీరా రామా బ్రాహ్మణ సంఘ సభ్యులు

స్వాతంత్ర్య పోరాటంలో నిర్వహించిన పాత్ర మరపురానిదన్నారు. ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్రానికి విశేషమైన సేవలందించారని అన్నారు. ముందుగా టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

పాలకొల్లు టౌన్: ఆంధ్రరాష్ట్ర తొలిముఖ్యమంత్రి, ఆంధ్రకేశరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో బుధవారం జరిగాయి. డివిజన్ అధ్యక్షుడు బిహెచ్ వెంకటేష్ వడయర్, కార్యదర్శి చిన్నిమిల్లి గణపతిరావు ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ, కోరుకొండ సుబ్బారావు, జిఎస్ఎన్ ఆర్ట్స్ రవి, వరదా శేషు, కె పుల్లారావు, కె సూర్యనారాయణ, భవాని శంకర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి



భోజనాలను పరిశీలిస్తున్న జడ్పీటీసీ విజయలక్ష్మి తదితరులు

పాలకొల్లు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి భోజన ఏజెన్సీలకు సూచించారు. బుధవారం మండలంలోని దిగమర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం

జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి

అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందరూ మధ్య, పేద తరగతుల పిల్లలే చదువుతున్నారని వీరికి పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయిలు వెచ్చిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతోపాటు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, సైకిళ్ళు, మధ్యాహ్న భోజన పథకం వంటివి అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. భోజన పథకం అమలు పట్ల విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘రైతు రథం’ సద్వినియోగం చేసుకోవాలి

పాలకొల్లు రూరల్: రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రథం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి సుజాత బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ పథకం ద్వారా రైతులకు నాలుగు చక్రాల ట్రాక్టరు రూ. 2లక్షలు, రెండు చక్రాల ట్రాక్టర్లుకు రూ. 1.50లక్షలు సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. కావాల్సినవారు పాలకొల్లులోని తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

వరిధనంలో చంద్రన్న రైతు క్షేత్రం

పాలకొల్లు రూరల్: వాతావరణంలో వస్తున్న మార్పులకనుగుణంగా పంటపై తెగుళ్ళు విజృంభించే ప్రమాదం ఉందని, అందువల్ల రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి తెగుళ్ళను నివారించుకోవాలని ఎడిఎ ఎల్‌బివి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని వరిధనం గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమం జరిగింది. 90 శాతం సబ్సిడీపై జీవ సిలీంద్ర నాసిని, పూర్తి సబ్సిడీపై జింక్‌సల్ఫేట్‌ను అందజేశారు.



రైతులకు బ్యాటరీ స్ప్రైయర్స్ మిషన్లు అందజేస్తున్న దృశ్యం

కొబ్బరి రైతులు సంకల్పంలో సభ్యులుగా చేరితే చేయూత

యలమంచిలి: కొబ్బరి రైతులు సంకల్పం కోకోనట్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీలో సభ్యులుగా చేరితే కంపెనీ చేయూత నిస్తుందని రాహుల్ సేవా సంస్థ చైర్మన్ జోగాడ ఉమామహేశ్వరరావు రైతుల కు సూచించారు. బుధవారం మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన కొబ్బరి రైతుల సమావేశానికి ఆయన అధ్య క్షత వహించి మాట్లాడుతూ 'సంకల్పం'లో సభ్యులైన కొబ్బరి రైతు లకు 50 శాతం సబ్సిడీపై బ్యాటరీ స్ప్రేయర్లు అందజేయడం జరుగు తుందన్నారు. రూ. 4250లు విలువైన బ్యాటరీ స్ప్రేయర్లు 50శాతం సబ్సిడీతో మండల వ్యవసాయాధికారి డి జాన్సన్ చేతులమీదుగా నలుగురు కొబ్బరి రైతులకు అందజేశారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

మొగల్తూరు : వ్యవసాయాధికారులు సూచనలు పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని మండల ఇన్‌చార్జ్ వ్యవసా యాధికారి రహీమ్ కోరారు. మొగల్తూరు పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారులు సూచనలు పాటించి సార్వాలో దిగు బడులు సాధిలంచాలని, ఇందుకు తమ సిబ్బంది నిరంతరం అందుబా టులో ఉంటూ సూచనలు, సలహాలు అందిస్తామన్నారు. చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమంలో వరిసాగులో పాటించవలసిన మెలకువ లను తెలిపితే గుర్తించిన 25 మంది రైతులకు ఉచితంగా జింక్, ఎరు వులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కత్తిమండ ముత్యాల రావు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, సర్పంచ్ కలిదిండి స్వర్ణ, ఉప సర్పంచ్ కుమార్ బాబు, రైతులు ఇంజేటి కుటుంబరావు, గుండు రాజా, పువ్వాడ శేషగిరి, గుత్తుల గాంధీ ఏఈవో జోషిలా, సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

యలమంచిలి: మండలంలోని మేడపాడు గ్రామంలో చిలుకూరి రామాంజనేయులు పొలం వద్ద చంద్రన్న రైతు క్షేత్రాన్ని మండల వ్యవసాయధికారి డి జాన్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎఒ జాన్స న్ మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు అసవరం మేరకే ఎరు వులు, పురుగు మందులు వాడాలని సూచించారు. తక్కువ పెట్టుబ డులతో ఎక్కువ లాభాలు సాధించేందుకు రైతులకు తగు సూచనలు చేశారు. అనంతరం సమీప పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె ప్రవీణ్, నీటిసంఘం డైరెక్టర్లు గాది వరదరాజు, కుక్కల కృష్ణయ్య, జన్మభూమి కమిటీ సభ్యుడు కుక్కల సూరయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉప్పుటేరులో వేటకు వెళ్ళిన యువకుడి మృతి

మొగల్తూరు : ఉప్పుటేరులో వేటకు వెళ్ళిన వ్యక్తి శవమై తేలాడు. మొగల్తూరు పోలీసులు కథనం ప్రకారం ముత్యాలపల్లి పంచాయతీ శివాలయం సమీపంలో వెస్ట్ కుక్కులేరు ఉప్పుటేరుగట్టుపై నివాసం ఉంటున్న ఏనాది సామాజిక వర్గానికి చెందిన మర్రి పెద్దిరాజు(25) గత శనివారం రాత్రి సమయంలో ఉప్పుటేరులో వేటాడేందుకు దిగాడు. అయితే అప్పటి నుంచి పెద్దిరాజు ఆచూకీ కనబడకపోవ డంతో కుటుంబ సభ్యులు గాలించారు. బుధవారం మోడి వద్ద వెస్ట్ కుక్కులేరు ఉప్పుటేరులో శవమై కనిపించడంతో మృతుడి తల్లి లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. పెద్దిరాజుకు వరుసకు బావమరిది అయిన కోటేశ్వరరావు (8) అనే బాలుడు కూడా ఇదే సమయంలో ఉప్పుటేరులో ఆదివారం మృత్యువై తేలిన విషయం పాఠకులకు విది తమే. తమకు అవగాహన లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ఖననం చేశామని ఫిర్యాదురాలు పేర్కొంది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు మొగల్తూరు ఏఎస్ఐ వై.నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చవితి పూజలకు గణనాథులు సిద్ధం

మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలంటున్న సేవా సంస్థలు



వినాయక చవితికి సిద్ధం చేస్తున్న వినాయకుని విగ్రహాలు

పాలకొల్లు అర్బన్: వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శిల్పులు గణనాథుల విగ్రహాలను తయారు చేస్తున్నారు. వర్ధనం రోడ్డులో లయన్స్ నగర్‌లో శిల్పి ఇంటి ప్రసాద్ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో వివిధ సైజుల్లో వినాయక విగ్రహా లను తయారు చేస్తున్నారు. అదే విధంగా భీమవరం రోడ్డు ఎల్ఆర్‌పేటలో రాజస్తానీ కళాకారులు విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇక్కడ గత 20 ఏళ్ళుగా బవర్‌లాల్ రమేష్, సాన్‌కీ అనే తండ్రీ కొడుకులు గణనాథుని విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేస్తున్నారు. తాము 200 విగ్రహాలను తయారు చేస్తున్నామని, ప్రస్తుతం 65 మంది ఉత్సవాల నిర్వాహకులు ఆర్డర్లు ఇచ్చారని సాన్‌కీ తెలిపారు. ఎక్కువ మొత్తంలో విగ్రహాలను తయారు చేయడం వల్ల తమకు ఆర్థికంగా నష్టం వస్తుందని, తమ వద్ద 2 నుంచి 12 అడుగుల వినాయక విగ్రహాలు ఉన్నాయని, విగ్రహాల సైజుని బట్టి, రంగులను బట్టి ధర ఉంటుందని, 12 అడుగుల విగ్రహం రూ. 14 వేలు వరకూ ఉంటుందని, చిన్న విగ్రహాలకు సైజుని బట్టి అడుగు ఎత్తు విగ్రహానికి రూ. 1000ల నుంచి 1500ల వరకూ ఉంటుందని తెలిపారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది 60శాతం విగ్రహాలను తయారు చేయడం నిలిపివేశామని, ఇందుకు కారణం ఉత్సవాల నిర్వా హకులు మట్టి విగ్రహాలను విని యోగించాలని పలువురు భావిస్తు న్నారని సాన్‌కీ తెలిపారు. అదే విధంగా పట్టణంలోని అయ్యప్పస్వా మి గుడి సమీపంలో కొందరు హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన పెద్దపెద్ద గణనాధుల విగ్రహాలను అమ్ముతున్నారు.

మట్టి విగ్రహాలకే ప్రాధాన్యం

వాతావరణాన్ని దెబ్బతీస్తున్న ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కెమికల్ కలిపిన రంగులు వినియోగించే వినాయక విగ్రహాల వల్ల వాతా వరణంతో పాటు జల కాలుష్యం కూడా అవుతుంది. అందువల్ల మట్టి విగ్రహాలనే వినియోగించాలని పలు సేవా సంస్థలు విజ్ఞప్తి చేస్తున్నాయి. స్వామి వివేకానందసేవా సమితి, రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, సమరత సేవా ఫౌండేషన్ వంటి సంస్థలు ఇప్పటికే వినాయకుని మట్టి విగ్రహాలనుమాత్రమే వినియోగించాలని ప్రచారం చేస్తున్నాయి. మట్టి విగ్రహాలను స్థానిక వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ విప్ అంగర రామమోహన్ ద్వారా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు సంఘ అధ్యక్షుడు బిహెచ్ వెంకటేశ్ వడయార్ తెలిపారు. అదే విధంగా పలు సేవా సంస్థలు కూడా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నాయి.



ఎకో ఫ్రెండ్లీ వినాయక చతుర్థి కార్యక్రమంలో చిన్నారులు

ఆదిత్య స్కూల్‌లో ఎకో ఫ్రెండ్లీ వినాయక చతుర్థి వేడుకలు

పాలకొల్లు: స్థానిక ఆదిత్య స్కూల్‌లో ఎకో ఫ్రెండ్లీ వినాయక వేడుకలు ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎస్వీ రాఘవరెడ్డి అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులు మట్టి వినాయక ప్రతిమలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచే చిన్నారులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలిపేందుకు ఎకో ఫ్రెండ్లీ వినాయక చతుర్థిని నిర్వహించామని దీనిలో బాగా మట్టి వినాయకుడు, పువ్వుల వినాయకుడు, బియ్యం వినాయకుడు, పత్ర వినాయకుడు తదితర 27 రకాల వినాయక ప్రతిమలను చేసి ప్రదర్శించామన్నారు. ఇటువంటి ప్రతిమలను చవితికి వినియోగిస్తే పర్యావరణం, నీరు కలుషితం కావన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్. అయ్యపరాజు, చిన్నారులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపు పట్ల హర్షం

మొగల్తూరు : గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల మండల పీఎంపీ అసోసియేషన్ హర్షం ప్రకటించింది. మొగల్తూరులోని కేంద్ర మాజీ మంత్రి యు.వి కృష్ణంరాజు నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్య క్షుడు కేఎస్‌పీఎన్ ముక్తేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ వి.పి. శ్రీనివాస ప్రసాద్‌లు విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ వైద్యులు ఇకపై భయాందోళనలు విడనాడి స్వేచ్ఛగా వైద్య వృత్తి కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వం విడు దల చేసిన జీవోకు అనుగుణంగా త్వరలో అందరికి శిక్షణ తరగతులు నిర్వహించాలని వారు కోరారు. తమ ఉపాధికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రుణపడి ఉంటామని భవిష్యత్‌లో ఆయన విజయానికి పూర్తి మద్దతు ఇస్తామన్నారు. జీవో విడుదలకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి కామినేని శ్రీనివాస్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై తాము 108, 104ల్లో కూడా స్వచ్ఛందంగా తమ సేవలు అందిస్తామన్నారు. సమావేశంలో వైద్యులు జీఎస్ఎస్ఎన్ శాస్త్రి, ఏవీఎల్ నర్సింహరావు, పిప్పళ్ళ ఆదినారాయణ, సలీం, నంబాల శ్రీను, అయ్యలూరి బాపిరాజు, సీహెచ్‌వీపీ ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న పీఎంపీ ప్రతినిధులు

'సమరత సేవా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు'

మొగల్తూరు : సమరత సేవా ఫౌండేషన్ ద్వారా భజన మండలి, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మౌలిక సదుపాయాలు కల్పిం చేందుకు కృషి చేస్తున్నామని ఆ సంస్థ ప్రతి నిధి జగన్నాథం కిషోర్ తెలిపారు. మండల స్థాయి సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక వనమల్లిఖార్జుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. మండలంలోని 17 గ్రామాల్లోనూ ఆధ్యా త్మిక, సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఉప సర్పంచ్ కలిదిండి కుమార్ బాబు, ఆరోగ్య కమిటీ చైర్మన్ రాయుడు లక్ష్మణరావు, పొన్న పల్లి త్రినాథ్ ఉడయార్, కొత్తపల్లి గోవింద్, తిరుమాని మహలక్ష్మీరావు, కొపనాతి ఏడుకొం డలు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

పాలకొల్లు రూరల్: కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని భగ్గేశ్వరంలో బుధవారం జరిగింది. భగ్గేశ్వరంనకు చెందిన కోటి నాగేశ్వరరావుకు వరుసకు మేనకోడలైన వాసా అరుణాదేవితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. ఇటీవల కాలంలో అరుణాదేవి అనారోగ్యం పాలైంది. అరుణాదేవి అత్తగారైన పెద్దింట్లమ్మ పిల్లలను కొట్టిందనే ఆవేదనతో వాగ్వివాదానికి దిగింది. ఈ నేపథ్యంలో అరుణాదేవి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు సమా చారం. పెద్దింట్లమ్మ మంటలను ఆర్పేందుకు ప్రయత్నించగా ఆమెకు కూడా గాయాలయ్యాయి. పెద్దింట్లమ్మను మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అరుణాదేవి మృతి చెందడంతో తహసీల్దార్ దాసి రాజు, వీఆర్వో యడ్ల వెంకట్రావు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. అరుణాదేవి తల్లి మల్లమాంబ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ బి. కృష్ణకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముత్యాలపల్లిలో ప్రకాశం పంతులు జయంతి

మొగల్తూరు : ముత్యాలపల్లి ఉన్నత పాఠశాలలో టంగు టూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకను బుధవారం నిర్వ హించారు. పాఠశాలలోని ప్రకాశం విగ్రహనికి ప్రధానోపాధ్యా యురాలు బాల నాగమణి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాశం పంతులు, రాష్ట్రా నికి దేశానికి అందించిన సేవలు వివరించి నేటి విద్యార్థులు జాతీయ నాయకులను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాగిడిరాంబాబు, ఉపాధ్యాయులు దొంగ చింతయ్య, పంపన నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోసం చేసిన వారిపై కేసు

టి.నర్సాపురం : అధిక ధర కల్పిస్తామని మిర్చి పంటను తీసుకొని వెళ్లి మోసగించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.నాగేంద్రప్రసాద్ బుధవారం విలేకరులకు తెలిపారు. మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన లింగాల సుబ్రహ్మణ్యం, అతని స్నేహితుడు ఆకుల నాగ ప్రశాంత్‌లు మిర్చితోటను 2016 డిసెంబర్‌లో వేశారు. లింగపాలెం మండలం మటంగూడెంకు చెందిన గంటా జగన్‌మోహన్‌రావు, ఘంటా సాయికృష్ణ, ఘంటా శివ వీరి వద్దకు వచ్చి మిర్చి పంటకు మంచి ధర కల్పిస్తామని నమ్మించి రూ.6 లక్షలు విలువ గల మిర్చి పంటను తీసుకు వెళ్లారు. ఇప్పటివరకు డబ్బులు ఇవ్వకపోగా ఏం చేసుకుంటారో చేసుకోండని బెదిరించారు. సుబ్రహ్మణ్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఉద్యోగి స్వరం



జీవో నెం.3 ప్రకారం పదోన్నతులు ఇవ్వాలి

జలగం రాంబాబు, ఏటీఏ రాష్ట్ర అధ్యక్షుడు

"ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకటించిన విధంగా జీవో నెం.3 ప్రకారం ఏజెన్సీలోని ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి. ఏకీకృత సర్వీస్ రూల్స్‌లో గిరిజన ఉపాధ్యాయులను కూడా చేర్చాలి. జిల్లా పరిషత్ పాఠశాలలు మాదిరిగానే ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీలో స్పెషల్ డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. 2017 వేసవిలో కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద నిర్వహించిన ప్రత్యేక శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సెలవులను మంజూరు చేయాలి."

● బుట్టాయగూడెం

గ్రామాన్ని పట్టించుకోరా...?

● మురికికూపంలా డోకలవారి వీధి

● వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు



ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

పోలవరం : కొత్త పట్టిసం గ్రామ ప్రజలు అపరిశుభ్ర వాతావరణంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గూటాల పంచాయతీ కొత్త పట్టిసం గ్రామం డోకలవారి వీధి మురుగు నీటి చెరువుగా మారింది. వీధిలో నివసిస్తున్న కుటుంబాలు తమ గృహాలకు వెళ్లాలంటే నిల్వ ఉన్న మురుగునీటి లోంచి నడిచివెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మురుగునీరు విషపు దోమలు, పందులకు ఆవాసంగా మారింది. చుట్టుపక్కల నివాసం ఉండేవారు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. రెండు నెలలుగా ప్రతీ కుటుంబంలో ఎవరో ఒకరు జ్వరాల బారిన పడుతూనే ఉన్నారు. ఇప్పటికీ ఆ రోడ్డు చుట్టూ ఉన్న మూడు కుటుంబాల సభ్యులు జ్వరాలతో మూలుగుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో తమ పరిస్థితి ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని బుధవారం మహిళలంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. వారంతా మాట్లాడుతూ రెండు రోజుల్లోగా రోడ్డుకు డ్రెయిన్లు ఏర్పాటు చేసి మురుగునీరు బయటకు వెళ్లేలా చర్యలు చేపట్టి గ్రావెల్ వేయాలని లేకపోతే విషజ్వరాలతో పాటు డయేరియా వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయాన్నే పిల్లలను పాఠశాలకు పంపడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఆందోళన వ్యక్తం చేసిన వారిలో సూరెడ్డి జయరాధిక, భాను, అప్పారావు, చొక్కాకుల ప్రమీల, రొంగల సతీష్ తదితరులు ఉన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి విజయదత్తును వివరణ కోరగా డోకలవారి వీధిని సీపీ రోడ్డు వేయడానికి నిధులు మంజూరయ్యాయని, డ్రెయిన్లు పూడిక విషయంలో స్థానికులు సహకరించడం లేదని అన్నారు. తాత్కాలికంగా డ్రెయిన్లు తవ్వించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.



జ్వరంతో బాధపడుతున్న బాలుడు రోహిత్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఏ కమలాకరశర్మ

జీవ ఎరువుల వాడకాన్ని పెంచండి

బుట్టాయగూడెం : రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి రైతులు జీవ ఎరువుల వాడకాలను పెంచాలని కేఆర్‌పురం డివిజన్ ఏడీఏ డాక్టర్ కె.కమలాకరశర్మ అన్నారు. బుధవారం మండలంలోని రెడ్డిగణపవరంలో నిర్వహించిన చంద్రన్న రైతు క్షేత్రం శిక్షణా తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జీవన ఎరువులను ప్రోత్సహించడంలో భాగంగా 90 శాతం సబ్సిడీపై ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు.

పొగడ్తలకే పరిమితమైన పార్లమెంటరీ కమిటీ

బుట్టాయగూడెం : పోలవరం ప్రాజెక్టు పట్ల పార్లమెంటరీ కమిటీ గొప్పలు పోతోందని, పొగడ్తలకు ఇచ్చిన ప్రాధాన్యతను నిర్వాసితుల సమస్యలకు ఇవ్వకపోవడం దారుణమని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంతెన సీతారామ్ అన్నారు. బుధవారం ప్రజాసంఘాల కార్యాలయంలో మడిమి దుర్గారావు అధ్యక్షతన నిర్వహించిన డివిజన్‌స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన పార్లమెంటరీ కమిటీ బృందానికి నిర్వాసిత గిరిజనుల సమస్యలు కానరాకపోవడం బాధకరమన్నారు.

పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయండి

బుట్టాయగూడెం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన ముంపునకు గురవుచున్న తమకు ఆర్‌అండ్‌ఆర్, ఇళ్ల నిర్మాణంలో తీరని అన్యాయం జరిగిందని, తమరే న్యాయం చేయాలని ఎంపీటీసీ మిడియం వెంకటస్వామి, చుండ్రు బాబూరావు, కాకి కృష్ణ, బొరగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొండ్రుకోట, తూటిగుంట, కొరుటూరు గ్రామాలకు చెందిన గిరిజన నిర్వాసితులు బుధవారం ఐటీడీఏలో జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో పి.కోటేశ్వరావుకు వినతి పత్రాన్ని అందజేవారు. ఐటీడీఏలో బుధవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో జేసీని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ముంపునకు గురవుచున్న 17 గ్రామాలలో అర్హులైనవారి జాబితాను 2006లో నిర్వహించిన గ్రామసభల ద్వారా రెవెన్యూ అధికారులు గుర్తించి పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రచురించారని జేసీ దృష్టికి తెచ్చారు. నష్టపరిహారం వచ్చే సమ యంలో గ్రామసభలో ఆమోదం పొందిన తీర్మానాలకు విరుద్ధంగా చాలా మందిని జాబితా నుంచి తొలగించారని, కొత్తగా చేర్చినవారి విషయమై గ్రామసభలో చర్చ కూడా జరగలేదని అన్నారు. ఆడపిల్లలకు పెళ్లిళ్లయినా కాకపోయినా 2005 నుంచి గ్రామంలోనే ఉంటున్న ప్రతీ ఆడపిల్లకు నష్టపరిహారాన్ని అందజేయాలని వినతిలో కోరారు. ఎస్.ఎస్.ఎ. డేటా ప్రకారం 2006 సభలో ఆమోదించిన తీర్మానం ప్రకారం ఆడపిల్లలు ప్రతీ ఒక్కరికి రూ.6.83 లక్షలు, కుటుంబ యజమానికి రూ.7.11 లక్షల రూపాయలను అందజేయాలని కోరారు. రెవెన్యూ అధికారులు 3300 కుటుంబాలను తొలగించగా అందులో 2600 గిరిజన కుటుంబాలు ఉన్నాయని, వందలాది మంది గిరిజనులు నష్టపోతున్నారని జేసీకి తెలిపారు. గ్రీవెన్స్‌లో మొత్తం 76 వినతులు వచ్చాయి. వినతులపై జేసీ స్పందిస్తూ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు.



జేసీ కోటేశ్వరావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న గిరిజనులు

'మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ'

జీలుగుమిల్లి: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మట్టితో చేసిన వినాయకుని ప్రతిమలకు పూజలు నిర్వహించాలని హింధూ ధర్మ సంరక్షణ సమితి జిల్లా ప్రచార కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ అన్నారు. భారతీ సేవా సమితి ఆధ్వర్యంలో వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో విద్యార్థులు బుధవారం మట్టి గణపతి ప్రతిమలను తయారు చేశారు. సమీపంలో దొరికే జిగురు మట్టిని విద్యార్థులు సేకరించి చిట్టి గణపతులను సామూహికంగా తయారు చేశారు. ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన రవి కుమార్ మాట్లాడుతూ రంగులు, రసాయనాలతో తయారు చేసిన గణపతి విగ్రహాలను ఉత్సవాల్లో వాడటం వలన పర్యావరణం కలుషితమవుతుందన్నారు. పాఠశాలలో పలువురు విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసేందుకు పోటీ పడ్డారు. రంగు రంగుల రసాయనాలతో చేసిన వినాయక విగ్రహాల్ని కొనుగోలు చేయడానికి బదులు సొంతంగా మట్టితో తయారు చేసిన వినాయకుడిని పూజింటం వలన సంతోషం కలుగుతుందని చిన్నారులు చెబుతున్నారు.



మట్టి గణపతిని సామూహికంగా తయారు చేస్తున్న విద్యార్థులు

భూములకు సరిహద్దులు చూపండి

బుట్టాయగూడెం : ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో ముంపు మండలాల నిర్వాసితులకు భూమికి భూమిని ఇచ్చినా ఇంత వరకు సరిహద్దులు చూపలేదని, వెంటనే ఇచ్చిన భూములకు సరిహద్దులు చూపాలని కోరుతూ బుధవారం ఆదివాసీ కొండరెడ్డి సంఘం, అల్లూరి ప్రగతిశీల ప్రజాస్వామ్య యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఏలేరుపాడు మండలం కాకిసునూరు, టేకుపల్లి, పేరంటాలపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసిత గిరిజనులు తహసీల్దార్ చిన్నికృష్ణకు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అంతకముందు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నడపాల సోమరాజు, వెన్నెల గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివాదస్పద భూములు పరిశీలించిన ఆర్డీవో

జీలుగుమిల్లి: మండలంలో ఇటీవల భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎస్.లవన్న మండలంలో లక్ష్మీపురంలో వివాదంలో ఉన్న జామాయిల్ తోట నరికిన భూమిని బుధవారం పరిశీలించారు. అనంతరం జీలుగుమిల్లిలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీకి కేటాయించిన స్థలం విషయమై ఆయన ఆరా తీశారు. సంబంధిత భూముల రికార్డులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఆర్.ఐ ఎం.జ్యోతి, వీఆర్వో నాగేశ్వరావు ఉన్నారు.



ప్రకాశం జయంతి వేడుకల్లో పాల్గొన్న మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ మేఘలాదేవి

టంగుటూరి యువతకు ఆదర్శం

కొయ్యలగూడెం : ముఖ్యమంత్రిగా ఉన్నా సామాన్య జీవితం గడిపిన వ్యక్తి టం గుటూరి ప్రకాశం పంతులు అని మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. కొయ్యలగూడెంలో బుధవారం వృద్ధాశ్రమం వద్ద బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు జయంతని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కె.వెంకటాచార్యులు, ఆర్. మురళీ, దీక్షితులు, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో....

జీలుగుమిల్లి: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 145వ జయంతిని జీలుగుమిల్లి ఉన్నత పాఠశాల వద్ద బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకాశం పం తులుగారి ధైర్య సాహసాల్ని ప్రతీ విద్యార్థి అలవరచుకోవాలన్నారు. ఆయనకు గల దేశ భక్తిని పోరాట పటిమను కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సరియం రామారావు, ఉపాధ్యాయులు బి.నాగేశ్వరావు, దుర్గారావు, కె.ప్రతాప్, అశోక్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పారామెడికల్ గుర్తింపుపై హర్షం

కొయ్యలగూడెం : పీఎంపీలను పారామెడికల్ సిబ్బందిగా గుర్తించినందుకు మండల పీఎంపీ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం పీఎంపీలంతా సమావేశమయ్యారు. ఎంతో కాలంగా రోగులకు ప్రథమ చికిత్స చేస్తూ తమ వంతు వైద్య సేవలు అందిస్తున్న తమకు గుర్తింపులేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి కామినేని శ్రీనివాస్ తమను పారామెడికల్ సిబ్బందిగా గుర్తించడం సంతోషదాయకమన్నారు.

ఉద్యోగి స్వరం



కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలి

రాయుడు, ఏపీఎన్‌జీవోస్ జిల్లా ఉపాధ్యక్షుడు

వైద్య ఆరోగ్య శాఖలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలి. రెగ్యులర్ ఉద్యోగాలు కల్పించాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వల్ల జవాబుదారితనం తగ్గిపోతోంది. నాణ్యమైన సేవలు ప్రజలకు అందవు. మెరుగైన సేవలందించాలంటే రెగ్యులర్ ఉద్యోగులు ద్వారానే సాధ్యపడుతోంది. పీఆర్‌సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వ వెంటనే స్పందించి పరిష్కారం చూపాలి.

● తణుకు

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 16వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 24న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 18,19 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 24న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 18,19 తేదీల్లో గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 24న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. - తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	లై
మినీ లక్ష్మి	జయ జానకి నాయక
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	శమంతకమణి
శ్రీచిత్ర	అనబెల్
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	నక్షత్రం

అత్తిలి :

వెంకట్రామా	ఆనందో బ్రహ్మ
కనకదుర్గ	జయ జానకి నాయక

అధికారులు హడలెత్తించారు!!

కలెక్టర్ ఆదేశాలతో పలు షాపులపై దాడులు
మూడు షాపులు సీజ్ - భారీగా ప్లాస్టిక్ నిల్వలు



జాయింట్లపై ముగ్గు చిమ్ముతున్న అధికారులు



గడువు తీరిన వివిధ రకాల వస్తువులు

తణుకు : అధికారులు వ్యాపారులను పరుగులు పెట్టించారు.ఎక్కడ తమ షాపునకు వస్తారోనని భయపడేలా చేశారు. కొంతమంది వ్యాపారులైతే షాపులను మూసివేశారు.ఇదంతా మునిసిపల్ అధికారుల నిర్వాకం.పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై ఎంత అవగాహన కల్పించినా యధేచ్ఛగా విక్రయిస్తూనే ఉన్నారు. అయినా అధికారులు ఇప్పటి వరకూ చూసీచూడనట్టు వదిలేశారు. అయితే బుధవారం ఒక్కసారిగా పట్టణంలో పలు షాపులపై దాడి చేశారు. దీనిలో భాగంగా మునిసిపాలిటీకి కూతవేటు దూరంలో కోర్టు ఎదురుగా ఉండే గమిని శ్రీరంగ నాయకులు కిరాణా జనరల్ స్టోర్స్‌పై దాడి చేశారు. కొట్టులోని ప్లాస్టిక్ ఇతర వస్తువులు పెద్ద ఎత్తున ఉన్నాయి. అంతే వివిధ వస్తువులు , పదార్థాలు పూర్తిగా కల్తీ అయ్యి ఉన్నాయి. పలు రకాల వస్తువులు గడువు తీరి ఉండడం అధికారులు గమనించారు. అంతే కాకుండా షాపు లోపల వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడవేసి దుర్వాసన వచ్చేలా ఉన్నాయి.దీంతో శానిటరీ ఇన స్పెక్టర్ ఎస్.గోవిందయ్య, పి.ఉమామహేశ్వరి షాపును మూయించివేసి తాళా లను స్వాధీనం చేసుకున్నారు.అదే విధంగా కప్పల వెంకన్న సెంటర్‌లో వెంక టేశ్వర ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను తనిఖీ చేశారు. అక్కడ ఎటువంటి అనుమతు లేకుండా విక్రయాలు చేయడం, ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం వంటివి గుర్తిం చారు.దీంతో ఆ షాపును సీజ్ చేశారు. పక్కనే ఉన్న సత్య ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌పై కూడా తనిఖీలు చేశారు. చికెన్‌కు సంబంధించి ఆహార పదార్థాల్లో రంగులు వేసి వండడం గమనించి ఆ షాపును కూడా సీజ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదులు అందాయని.. తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించడంతో దాడులు చేశామని అధికారులు చెప్పారు.



కోర్టు ఎదురుగా మూతబడిన కిరాణా దుకాణం



కప్పల వెంకన్న సెంటర్‌లో మూతబడిన ఫాస్ట్‌ఫుడ్ సెంటర్



సమావేశంలో మాట్లాడుతున్న కె. రామకృష్ణ

సీబీసీఎస్ విధానమే మేలు

అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్ రామకృష్ణ

తణుకు : విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2017-18 సంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తుందని అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ కె.రామకృష్ణ అన్నారు. స్థానిక మహిళా కళాశాలలో అధ్యయన కేంద్రానికి చెందిన అకడమిక్ కౌన్సిలర్లకు చాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టమ్(సీబీసీఎస్)పై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. 2017-18 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో చేరే విద్యార్థులు సీబీసీఎస్ విధానంలో మాత్రమే సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరుణ మాట్లాడుతూ సెమిస్టర్ విధానంలోని విద్యార్థుల లాభాలను వివరించారు.ఈ విధానంలో విద్యార్థికి సబ్జెక్టుల ఎంపికలో సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.నాగ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి విచ్చేసిన విద్యార్థులు, మాట్లాడుతున్న రమాదేవి

'మత్తు'పై మహిళలే పోరాడాలి

ఐద్వా రాష్ట్ర కార్యదర్శి కె.రమాదేవి

తణుకు: నేటి ఆధునిక స్త్రీకి ఆత్మవిశ్వాసమే ఆయుధమని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి కె.రమాదేవి అన్నారు. స్థానిక ఎస్కేఎస్‌ఐఎం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల, ఎస్‌ఎంవీటీ జూనియర్ కళాశాలలో ర్యాగింగ్, మత్తు పానీయాలు, మద్యం నియంత్రణపై బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.పిల్లలు స్వేచ్ఛా వాతావరణంలో ఉంటే ర్యాగింగ్‌కు తావుండదన్నారు.డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాడితేనే వాటిని నిర్మూలించగలుగుతామన్నారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ రాజశేఖర్,ఐద్వా జిల్లా కార్యదర్శి డి.కల్యాణి, డివిజన్ కార్యదర్శి కొత్తూరి నాగరత్నం, ఎ.అజయకుమారి, టి. సుమ, కె.అచ్చాయమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కామేష్‌కు అభినందనలు

తణుకు అర్బన్ : రాష్ట్ర బ్రాహ్మణ యువజన విభాగం జాతీయ ఉపాధ్యక్షుడుగా సూరంపూడి కామేష్ ఎంపిక య్యారు.ఈ మేరకు పలువురు ప్రముఖులు బుధవారం కామేష్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తేతలి సాయి,భమిడిపాటి నర్సింహరావు, రాపాక శివశంకర్, తాతపూడి మారుతీరావు, తాతపూడి సూరరాజు, ఎంవీఎస్ మూర్తి,ఎం.రాఘవేంద్రరావు,ఈమని సత్యనారాయణ మూర్తి తదితరులు అభినందించారు.

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

తణుకు అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు అందజేస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు.పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు ఆంధ్రా బ్యాంక్, అలహాబాద్, కర్నాటక బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్, ఎస్‌హెచ్16 శాఖలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. కెనరాబ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా,స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ శాఖలకు దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్,తోట సూర్యనారాయణ, కలగర వెంకటకృష్ణ, షాహిదాబేగం, చదలవాడ నాని పాల్గొన్నారు.

అందరూ మొక్కలు నాటాలి : జడ్పీటీసీ

తణుకు: ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఒక మొక్కను నాటి భవిష్యత్తు తరాల వారికి మంచి వాతావరణం అందించాలని జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లిదొరరాజు అన్నారు. తణుకు మండలం మండపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు.అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆత్మకూరి బాల త్రిపుర సుందరి, కాకర చిట్టిరాజు, ఎంపీడీవో రమణ పాల్గొన్నారు.



మండపాకలో మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ తదితరులు

మహనీయుడు టంగుటూరి ప్రకాశం



ప్రకాశం చిత్రపటం ఎదుట నివాళులర్పిస్తున్న నాయకులు

తణుకు : బ్రిటీష్ నియంతలకు ఎదురొడ్డి పోరాడిన స్వాతంత్ర్య వీరుడు యావదాస్తిని దేశ సేవకే వినియోగించిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. మునిసిపాలిటీలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ మద్రాసు సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఎదురుగా నిలిచి ఆంధ్రకేసరి బిరుదు పొందారన్నారు. ఈయన పేరునే ప్రకాశం జిల్లా పేరును ఏర్పాటు చేశారన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బసవా రామకృష్ణ,వైస్ చైర్మన్ వెంకటరత్నం, కో ఆప్షన్ మాజీ సభ్యుడు తాతపూడి మారుతీరావు,కౌన్సిలర్లు సప్పా రాజు, ఉప్పింకల యల్లారేశ్వరి,కాకిలేటి సత్యవాణి, హరనాథ్, నాయకులు తోట సూర్యనారాయణ, అబ్బదాసరి లాజర్,శర్మ,నోరపల్లి శ్రీనివాస్, డీఈఈసీహెచ్ చంద్రశేఖర రావు, ఏఈ ఈశ్వరరెడ్డి, టీపీవో యూనిస్రాణి, టీపీఎస్ వెంకయ్య పాల్గొన్నారు.

నేడు మట్టి గణేశ్ ప్రతిమలు పంపిణీ

తణుకు : పతంజలి యోగా కల్చరల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం సూర్యాలయం వీధిలోని పతంజలి షాపు వద్ద మట్టి గణేశ్ విగ్రహాలను పంపిణీ చేస్తామని ట్రస్టు అధ్యక్షుడు యోగా గురువు కర్రి శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలు పంపిణీ కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు విచ్చేస్తారన్నారు.రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల కారణంగా పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. పర్యావరణ కాలుష్యం లేని మట్టి విగ్రహాలను పూజించడం ఎంతో శ్రేయస్కరమన్నారు.ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులనే వాడాలని సూచించారు. మట్టి గణపతే మహాగణపతి అని గుర్తించాలన్నారు.

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985411558
9985422289

స్వదేశాగమనము/విదేశీయానం, వివాహ వార్షికోత్సవం,షష్ఠిపూర్తి, నోటీసులు, శ్రద్ధాంజలి ప్రకటనల కోసం సంప్రదించండి.
9985411145


ఫ్లై ఓవర్ వద్ద ఖాళీగా రోడ్డు


చినుకులు అలా.. ప్రజలు ఇలా...


గాలి వీచింది..
చినుకు రాలింది..

భానుడి ప్రతాపంపై వరుణుడి నీళ్ల

ఉదయం నుంచి ఒక్కటే ఎండ.. దానికి తోడు ఉక్కబోత.. ఇది ఎండాకాలమా..లేక వానాకాలమా.. అనే అనుమానం వచ్చేలా భానుడు విజృంభించాడు.. ప్రజలను ఇబ్బందుల పాలు చేశాడు. బయటకు రావాలంటేనే భయపడేంతగా విజృంభించాడు. సాయంత్రం 4 గంటలు దాటుతున్నా భానుడు ప్రతాపం తగ్గలేదు..అలా ఉండగానే మేఘాలు కమ్ముకున్నాయి. ఈదురుగాలులు వీచాయి. హమ్మయ్య కాస్త చల్లబడింది అనుకుంటుండగానే చినుకులు పడ్డాయి. దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఉదయం నుంచి భానుడి ఉగ్రరూపంతో విసుగెత్తిన ప్రజలు.. సాయంత్రం వరుణుడి చిరుజల్లులతో సేదతీరారు. సుమారు అర్ధగంట సేపు వాన కురిసింది. ఆ తరువాత వరుణుడు ముఖం చాటేయడంతో ఎవరి పనుల్లో వారు మునిగితేలారు. అయితే భానుడు ప్రతాపంపై వరుణుడు నీళ్ల చల్లడంతో సాయంత్రానికి వాతావరణం చల్లబడింది. ప్రజలకు ఉపశమనం కలిగించింది. - తణుకు

ఉచిత వైద్య సేవ

తణుకు : పట్టణ ఏరియా ఆసుపత్రిలో అన్ని సేవలు అందించడానికి ప్రతీ రోజూ వైద్యులు అందుబాటులో ఉంటారు. 24 గంటలు వైద్య సేవలందుతాయి. ఎక్కడా లేని విధంగా ఏసీ వార్డులు కూడా ఉన్నాయి. గర్భిణీ స్త్రీల వార్డులతో పాటు లేబర్ వార్డుల్లో కూడా ఏసీలను ఏర్పాటు చేశారు. ప్రతీ రోజూ కనీసం 300 మంది రోగులకు వైద్య సేవలు పొందుతారు. వంద మంది ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లుగా ఉంటారు. ఆసుపత్రిలోని సాధారణ వైద్య పరీక్షలు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెడాల్ కంపెనీ ద్వారా అన్నిరకాల పరీక్షలను ఉచితంగా చేస్తున్నారు. ఈ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాలసిస్ సేవలు కూడా అందుతాయి. అయితే నామమాత్రపు ఫీజు ఉంటుంది. ఆసుపత్రిలో అదనపు సేవలకు 08819 222175 నెంబర్‌లో సంప్రదించాలి.

డాక్టర్	ప్రత్యేకత
1. వి. అరుణ	గైనకాలజిస్ట్
2. కెవీ శ్రీలక్ష్మి	గైనకాలజిస్ట్
3. సోమసుందరరావు	జనరల్ సర్జన్
4. ఆర్. అనిల్ బాబు	జనరల్ మెడిసిన్
5. ఎస్.శ్రీనివాస్	ఈఎన్‌టీ
6. రాఘవేంద్రరావు	ఆర్థోపెడిక్
7. పిఎస్ఎన్.రాజు	ఫిడియాట్రిక్స్
8.ఎస్.రాజేశ్వరి	ఫిడియాట్రిక్స్
9. రాధిక	డెంటల్
10. మనోరంజన్	ఆప్తమాలజిస్ట్

(మంగళ,గురు, శనివారం)

సమాచారం

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్	102
మొబైల్ వైద్య సేవ	104
అంబులెన్స్	108
పోలీస్ స్టేషన్	100
ఫైర్ స్టేషన్	101
చైల్డ్ లైన్	1098
హైవే అంబులెన్స్	------


శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఏడీఏ రమేష్

పురుగు మందులు వాడొద్దు : ఏడీఏ

ఇరగవరం : వరిసాగులో పురుగు మందుల వాడకం తగ్గించి నాణ్యమైన దిగుబడలు సాధించాలని ఏడీఏ ఎంవీ రమేష్ అన్నారు.ఇరగవరం మండలం కాకిలేరులో చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన టార్పాలిన్‌లు, ట్రాక్టర్లను సబ్సిడీపై వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఏవో కరుటూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు.మూడవ పంట సాగుకు రైతులు సన్నద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.


చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విగ్రహాలు తొలగించవద్దని వినతి

తణుకు : దండి మార్చ్ విగ్రహాలను యథావిధిగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలోనే ఉంచాలని పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరారు.మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ పరిమి వెంకన్నబాబును కలిసి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోనే మూడవదిగా ఉన్న దండి మార్చ్ విగ్రహాలను తొలగించరాదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్మించిన ఈ విగ్రహాలను తీసివేసి వేరొకచోటకు మార్చడం వల్ల నిరుపయోగం అవుతాయన్నారు.కార్యక్రమంలో బొక్కా భాస్కరరావు, కడలి రామారావు, దిర్శిపో రామకృష్ణ, చేశెట్టి నాని,బోసు, నక్కా థశరధుడు, పంపన సుబ్బారావు,అడబాల శ్రీహరి పాల్గొన్నారు.


గూడూరిని సన్మానిస్తున్న సంఘ నాయకులు

రిజర్వేషన్లు కాపాడుకోవాలి : గూడూరి

అత్తిలి : బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లను కాపాడుకోవాలని ఆలిండియా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు అన్నారు. అత్తిలి రామాలయంలో బుధవారం నిర్వహించిన బీసీ సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లను అభివృద్ధి చెందిన కులాలకు మన కోటాలో ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.పార్టీలకతీతంగా పోరాడి బీసీ రిజర్వేషన్లు కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మక్కా సూర్యనారాయణ, కేతా నాగేశ్వరరావు,పోలవరపు వెంకట సత్యనారాయణ, మన్యం దానయ్య, సత్యనారాయణ, అల్లడ సూర్యభాస్కరం, కడలి రామాంజనేయులు,రాజు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి : రామబ్రహ్మం

తణుకు : ఎంఆర్ వ్యాక్సిన్ మీజిల్స్, రుబెల్లా రాకుండా కాపాడుతుందని ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ తాతిన రామబ్రహ్మం అన్నారు. తణుకు పట్టణంలోని పీపీ యూనిట్ వైద్యాధికారి బి.దుర్గా మహేశ్వరరావు పర్యవేక్షణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూలులో బుధవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. అనంతరం రామబ్రహ్మం మాట్లాడుతూ మీజిల్స్ ఒక ప్రాణాంతక వ్యాధి అని దీని వల్ల న్యూమోనియా విరేచనాలు, మెదడు వాపు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గమిని రాజా, కడియాల సూర్యనారాయణ, కుసుమేష్, రామచంద్రారావు, పీవీజీ సత్యనారాయణ, ఆరోగ్య,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రచారం చేస్తున్న మాంటిస్సోరి విద్యార్థులు

ఎలుకల నిర్మూలన మందు పంపిణీ

ఇరగవరం: రైతులంతా సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టాలని సర్పంచ్ తానేటి దాసు అన్నారు. ఇరగవరంలో పంచాయతీ కార్యాలయం వద్ద రైతులకు బుధవారం ఎలుకల మందు పంపిణీ చేశారు. మండల వ్యవసాయాధికారి కె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రైతులు చేల గట్ల వద్ద సామూహికంగా ఎలుకల మందు పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వేండ్ర నాగ రాజేశ్వరరావు,వేండ్ర పోతురాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

282 మందికి ఇంటర్వ్యూలు

ఇరగవరం : నిరుద్యోగ యువత ప్రభుత్వ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు.ఇరగవరం మండల కార్యాలయంలో బుధవారం కాపు కార్పొరేషన్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.34 యూనిట్లకు 282 మంది అభ్యర్థులను ఇంటర్వ్యూలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చుక్కా సాయిబాబు, బిరదా బాపన్న తాతయ్య, కామన హనుమంతు,మేనేజర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫిజియోథెరపీ

ఇరగవరం: ప్రత్యేకావసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపి తప్పనిసరి అని ఎంఈవో ఎస్. శ్రీనివాసరావు అన్నారు. ఇరగవరం మండల వనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బుధవారం ఫిజియోథెరపి క్యాంప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ ఎ. లక్ష్మి, ఐఈ ఆర్‌టీలు ఎంటీ గాలేశ్వరరావు, కె.నాగరమ్య పాల్గొన్నారు.

రుణాలకు 134 మంది ఎంపిక

అత్తిలి : నిరుద్యోగ యువత ఉపాధికే ప్రభుత్వం సోపాన రుణాలు మంజూరు చేస్తుందని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం 184 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించిన 134 మందిని ఎంపిక చేసినట్టు ఎంపీడీవో విజయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ముత్యం వీరాస్వామి నాయుడు, ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిశాల భీమరాజు, జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి. డి. రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్రామర్ పుస్తకాలు పంపిణీ

అత్తిలి: విద్యార్థులకు సులభంగా ఆంగ్ల అర్థం కావడానికి తణుకు పట్టణానికి చెందిన డాక్టర్ దాసరి వెంకట్రావు పుస్తకం రాయడం అభినందనీయమని ప్రముఖ సినీ గేయ రచయిత రసరాజు అన్నారు. రేలంగికి చెందిన పసుపులేటి నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, మహేశ్వరరావు, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
తాడేపల్లిగూడెం టౌన్





అజయ్‌ను అభినందిస్తున్న శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ

రాష్ట్రస్థాయి పోటీలకు 'శశి' విద్యార్థి ఎంపిక

తాడేపల్లిగూడెం టౌన్: స్థానిక 'శశి' జూనియర్ కళాశాలకు చెందిన ఎస్.వెంకట బాబా అజయ్ చదరంగ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాలోని ఆరుగొలను గ్రామంలో జరిగిన అండర్ - 19 పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అజయ్ ఎంపికైనట్టు 'శశి' విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అజయ్‌ను ఆయన అభినందించారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక

తాడేపల్లిగూడెం టౌన్: తాడేపల్లిగూడెం డివిజన్ స్థాయిలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ సాధనలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగ పోటీలలో ఇద్దరు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఉప విద్యాశాఖాధికారి నాగేశ్వరరావు తెలిపారు. తాడేపల్లిగూడెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన మమత ప్రథమ, డి.కుముదవల్లి పాఠశాల విద్యార్థి నాగజ్యోతి ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు.

ప్రథమ్‌లో స్వల్పకాలిక కోర్సులు

తాడేపల్లిగూడెం అర్బన్: ప్రథమ్ కంప్యూటర్స్ శిక్షణా కేంద్రంలో ఆగస్టు 28 నుంచి ఇంటర్‌నెట్ వినియోగంపై స్వల్పకాలిక కోర్సులు ప్రారంభిస్తున్నామని కేంద్ర నిర్వాహకుడు సోమసుందర్ తెలిపారు. రెండు వారాల కాలపరిమితి గల స్వల్పకాలిక కోర్సుల్లో ఇంటర్‌నెట్ ద్వారా వివిధ ఆన్‌లైన్ సేవలు వినియోగించడంలో శిక్షణ ఇస్తామన్నారు. ఆగస్టు 28 నుంచి కోర్సులు మధ్యాహ్నం 12 గంటలకు ,సాయంత్రం 4 గంటలకు రెండు బ్యాచ్‌ల చొప్పున శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ఇతర వివరాలకు భవన నిర్మాణ కార్మిక భవనంలో వివరాలు తెలుసుకోవాలని సూచించారు. 98660 74026లో కూడా సంప్రదించవచ్చన్నారు.

డాక్ సేవక్‌ల ఆందోళన

తాడేపల్లిగూడెం అర్బన్: గ్రామీణ డాక్‌సేవక్ (జీడీఎస్)లకు కమలేష్ చంద్ర కమిటీ నివేదిక మేరకు వేతనాలు అమలుచేయాలని జీడీయస్ ఆధ్వర్యంలో స్థానిక పోస్టాఫీసు ఎదుట ఆందోళన చేశారు. బుధవారం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్ సంఘం ఆధ్వర్యంలో సమ్మెచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని కేడర్లలో ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీ చేయాలని, జీడీయస్ మెంబర్‌షిప్‌ను వెరిఫికేషన్ ఫలితాలను వెంటనే ప్రకటించాలని, తపాలా శాఖ ప్రైవేటీకరణ విరమించుకోవాలని నినాదాలు చేశారు. పోస్టల్ ఉద్యోగుల సంఘ నాయకులు ఆనంద్, రామ్మోహన్‌రావు, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకు

మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం అర్బన్: జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే విద్యార్థి దశలోనే కష్టపడాలని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పదో తరగతి విద్యార్థులకు అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మనోవికాసం అనే కార్యక్రమాన్ని బుధవారం సుబ్బారావుపేట హైస్కూల్‌లో ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే ఐఐటీ ఫౌండేషన్ కోర్సును విద్యార్థులకు నేర్పుతున్నామన్నారు. యోగా తరగతులు జరుగుతున్నాయన్నారు. పాఠశాలల్లో రోజువారీ బోదనకు అదనంగా మనోవికాసం కార్యక్రమం చేపట్టామన్నారు. మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డబాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాలను నిర్ధారించుకుని వాటి సాధనకు కష్టించి చదవాలన్నారు. డీవైఈవో కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే దిశగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ గురుజు సూరిబాబు, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, మనోవికాసం రిసోర్స్‌పర్సన్, సీనియర్ పాత్రికేయుడు దూసనపూడి సోమసుందర్, వ్యక్తిత్వ వికాస నిపుణులు గంగాధరం, డీఎన్ఆర్ స్టడీ సర్కిల్ అధినేత సతీష్‌లు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధికి కార్మికవర్గమంతా శ్రమించాలి

ఎంఎన్‌యూ పట్టణ గౌరవాధ్యక్షుడు బొలిశెట్టి

తాడేపల్లిగూడెం టౌన్: ఎన్నికల్లో యూనియన్లకు అనుగుణంగా పనిచేసినప్పటికీ, ఎన్నికల అనంతరం ఆర్టీసీ కార్మిక వర్గమంతా కలిసికట్టుగానే సంస్థ కోసం పనిచేయాల్సి ఉంటుందని ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ పట్టణ గౌరవాధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎన్ఎంయూ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక డిపో ఆరవణలో స్వర్ణోత్సవాలు బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ తొలుత యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్‌చేశారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ని ఆదుకునే విధంగా కార్మికులు సంస్థకోసం మరింత కష్టపడాలని, ఆక్యుపెన్సీ రేషియో పెంచాలని, బాధ్యతగా మరిన్ని మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఎన్ఎంయూ రాష్ట్ర చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ 1997 నుంచి 2014 వరకు కారుణ్య నియామకాలు ద్వారా ఉద్యోగాలు ఇప్పించిన ఘనత తమ యూనియన్‌దే అన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రామకృష్ణ మాట్లాడుతూ స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ ఘనత తమ సంస్థదే అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శి వర్మ, రాష్ట్ర కార్యదర్శి జి.రామారావు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు టి.అమ్మన్న, జోనల్ అధ్యక్షుడు నారాయణ, జిల్లా కార్యదర్శి ఎ.సూర్యచంద్రరావు, కౌన్సిలర్ మారిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



గట్టిం మాణిక్యాలరావుకు వినతులు అందిస్తున్న దృశ్యం

'గల్ఫ్ హెల్ప్' కేంద్రానికి వినతులు

తాడేపల్లిగూడెం టౌన్: స్థానిక కైండ్‌నెస్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న గల్ఫ్ హెల్ప్ కార్యక్రమానికి వినతులు వెల్లువెత్తుతున్నట్టు నిర్వాహకుడు గట్టిం మాణిక్యాలరావు అన్నారు. తూర్పుగోదావరిజిల్లా అల్లవరం మండలం దేవగుప్తం గ్రామానికి చెందిన చిట్టూరి రాంబాబు సౌదీ వెళ్ళాడని అక్కడ గుండెపోటుతో మరణించాడని, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని ఆయన భార్య రాజేశ్వరీ వినతిపత్రం అందించారు. జిల్లాలోని కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామానికి చెందిన చీపుళ్ళ శ్రీలక్ష్మి రెండేళ్ళ క్రితం మస్కట్ వెళ్ళి అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆమెను తిరిగి స్వదేశానికి రప్పించాలని భర్త వెంకట్రావు వినతిపత్రాలు అందించారన్నారు. పెనుమంట్ర మండలం గరువు గ్రామానికి చెందిన బి.సత్యవతి మస్కట్ వెళ్ళి పనిభారం, యజమాని చిత్రహింసలు తట్టుకోలేక ఎంబసీకి వెళ్ళిపోయిందని తన కుమార్తెను స్వదేశానికి రప్పించాలని తల్లి కామాక్షమ్మ వినతిపత్రం అందించారు.

పరిసరాల పరిశ్రుభతకు ప్రాధాన్యమివ్వాలి



ర్యాలీగా రైల్వేస్టేషన్‌కు తరలివెళ్తున్న విద్యార్థులు

తాడేపల్లిగూడెం టౌన్: పరిసరాల పరిశుభ్రత విషయాన్ని విద్యార్థులను ఆకట్టుకునేలా బోధించాలని మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. భారతీయ రైల్వేలు ప్రధాని మోదీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో 15 రోజుల పాటు నిర్వహిస్తున్న విషయం విదితమే. దీనిలో భాగంగా లోటస్ విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమం, రైల్వే స్టేషన్ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలను స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో బుధవారం నిర్వహించారు. దీనికి ముందు కొద్దిరోజుల కిందట లోటస్ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు విజయవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సి ఉందన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే వర్గాలు చోటు చూపితే టాయిలెట్ల నిర్మాణానికి సహకరిస్తామని వెల్లడించారు. స్టేషన్ సూపరింటెండెంట్ యూవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ స్వచ్ ప్రక్షాళన్ కార్యక్రమాన్ని రైల్వేలు నెలాఖరువరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోటస్ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన స్వచ్ ప్రక్షాళన్ చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన తొలి మూడు స్థానాల్లో నిలచిన సీనియర్ విద్యార్థులు అభిషేక్, వరప్రసాద్, రిషీంద్రలకు, జూనియర్ విద్యార్థులు స్పందన్, సాత్విక, మోహన్‌ప్రియలకు బహుమతులు అందజేశారు. మరో నలుగురికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు.

ఆంధ్ర కేసరికి ఘన నివాళులు

తాడేపల్లిగూడెం టౌన్: ప్రకాశం పంతులు ధైర్యం, తెగువ, ఆత్మవిశ్వాసం, నిజాయితీలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని గూడెం డీవైఈవో కె.నాగేశ్వరరావు అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ప్రకాశంపంతుల జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రకాశం పంతులను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ఎంఈవోలు పాల్గొన్నారు.

●సుబ్బారావుపేట మునిసిపల్ హైస్కూల్‌లో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు త్యాగనిరతిని, ఆయన చూపిన తెగువ, ధైర్యాన్ని వక్తలు కొనియాడారు.



నిర్వాహకులతో సమావేశమైన మునిసిపల్ కమిషనర్ బాలాజీ

వేడుకలు ప్రశాంతంగా నిర్వహించండి

తాడేపల్లిగూడెం అర్బన్: పట్టణంలో వినాయకచవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా నిర్వాహకులు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీ సూచించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వేడుకల నిర్వహణకు ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాలని కోరారు. సీఐ మూర్తి మాట్లాడుతూ శబ్ద కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఎంవీఐ విజయరాజు మాట్లాడుతూ పట్టణంలో గానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పాశం నాగమణి, ఏసీపీ మధుసూధనరావు, సంగీతరావు, డిపో మేనేజర్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూత నివ్వాలి

తాడేపల్లిగూడెం అర్బన్: స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు చేయూతనివ్వాలని ఎముకల వైద్యుడు డాక్టర్ పిఎల్‌వి ప్రసాద్ కోరారు. లయన్స్‌క్లబ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో ప్రకాశరావు పాలెంలోనిస్కూల్ విద్యార్థులకు డాక్టర్ ప్రసాద్ ఆర్థిక సహకారంతో ఆర్టీసీ బస్‌పాస్‌లను అందించారు. లయన్స్ అధ్యక్ష, కార్యదర్శులు పత్సా వెంకటేశ్వరరావు, సుంకర శ్రీనివాస్, వై.ఆంజనేయస్వామి, మదన్ మోహన్ అగర్వాల్, ఉమామహేశ్వరరావు, ఆకుల నాగేశ్వరరావు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి: బొలిశెట్టి

తాడేపల్లిగూడెం టౌన్: కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నెలవారీ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా శాశ్వత దాతలను ప్రోత్సహించి వారి సహకారంతో నెలవారీ సత్కార గ్రహీతలకు రూ.లక్ష ఇచ్చే విధంగా కృషి చేస్తానని మునిసిపల్‌చైర్మన్ శ్రీనివాస్ అన్నారు. రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం నెలవారీ కార్యక్రమం స్థానిక వీకర్స్‌కాలనీలో అమ్మకళ్యాణమండపంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. ముఖ్యఅతిధిగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కళాకారుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. మరో అతిథి, బీజేపీ ఫ్లోర్‌లీడర్ యెగ్గిననాగబాబు మాట్లాడుతూ కళాకారులను ఆర్థికంగా ఆదుకుంటున్న పట్టణ కళాకారుల సంక్షేమ సంఘం సేవలు అభినందనీయమన్నారు. ఉత్తమ ఉద్యోగ సేవా పురస్కార గ్రహీత జంధ్యాల మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నప్పుడు సేవా కార్యక్రమాల్లో పాల్గొని దానాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ కన్వీనర్ యెగ్గిన నానాజీకి గౌరవ సత్కారం చేశారు. మోహన్‌ఆర్కెస్ట్రా అధినేత చేబోలు మోహన్‌కు గానకళాసామ్రాట్ బిరుదును ప్రదానం చేశారు. ఉత్తమ ఉద్యోగ సేవా పురస్కారాన్ని జంధ్యాల నాగేశ్వరరావుకు అందించారు. ఈ సందర్భంగా సినీ ఆర్కెస్ట్రా ఆపరేటర్ దినేష్ కుటుంబానికి దాతల సహకారంతో రూ.80,500 ను చైర్మన్ బొలిశెట్టి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మోహన్ ఆర్కెస్ట్రా ప్రేక్షకులను ఆకట్టుకుంది.

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

పెంటపాడు : పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం అలవర్చుకోవాలని సర్పంచ్ మద్దుకూరి రామకృష్ణ అన్నారు. ఉమామహేశ్వరంలో బుధవారం సర్పంచ్ మద్దుకూరి రామకృష్ణ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ నేరేడు, బాదం, కొబ్బరి తదితర రకాల సుమారు 400 మొక్కలను గ్రామం లోని సీసీ రహదారులు, పుంత రోడ్లు తదితర ప్రదేశాలలో నాటి నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మద్దు కూరి నాగేశ్వరరావు(అబ్బులు). గ్రామ టీడీపీ అధ్యక్షుడు మద్దుకూరి వెంకట సుబ్బారావు, వార్డు సభ్యురాలు ఎన్. సుజాత తదితరులు పాల్గొన్నారు.

స్వదేశాగమనము/విదేశీయానం, వివాహ వార్షికోత్సవం,షష్టిపూర్తి, నోటీసులు, శ్రద్ధాంజలి ప్రకటనల కోసం సంప్రదించండి.
9985422204

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985411558

గ్రావెల్ కోసం రోడ్డును తవ్వేస్తున్నారు..

సొంత అవసరాల కోసం ప్రజలు నడిచే రోడ్డైయినా సరే తొలిచేస్తున్నారు. ఒక పక్క గ్రావెల్ అవసరం, మరో పక్క చెరువును పెంచుకునే స్వార్థంతో తాడేపల్లిగూడెం మండలం కొత్తూరు నుంచి దండగ్ర వెళ్లే రోడ్డును ఇలా తొలిచేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నించిన వారికి చెరువులో చేపలు పట్టేందుకు వీలుగా ఇలా చేయాల్సి వస్తోందని చక్కగా సమాధానం చెబుతున్నారు. ఇదే విధంగా పలు ప్రాంతాల్లో గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నుంచి జారిపడితే ప్రాణాలు పోవడం ఖాయమని వారు వాపోతున్నారు. దీనిపై తహసీల్దార్ పాశం నాగమణిని వివరణ కోరగా గ్రావెల్ తవ్విన విషయంపై ఎటువంటి ఫిర్యాదు అందలే దన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని కొత్తూరు వీఆర్వోను ఆదేశిస్తామన్నారు.

– తాడేపల్లిగూడెం రూరల్



చెరువు కలుషితం చేస్తే క్రిమినల్ కేసు

డీఎల్‌పీవో అపర్ణ హెచ్చరిక



సమావేశంలో పాల్గొన్న డీఎల్‌పీవో అపర్ణ

తాడేపల్లిగూడెం రూరల్ : చెరువును కలుషితం చేయ కుండా ఉండేలా చెరువు వేలం నిర్వహించుకోవాలని ఏలూరు డీఎల్‌పీవో వై.అపర్ణ పేర్కొన్నారు. మాధవరంలో పంచాయతీ వద్ద ప్రధాన చెరువు వేలం విషయంలో గ్రామస్థులకు అవ గాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇటీ వల ప్రధాన చెరువు కలుషితమై పరిసర ప్రాంతాల్లో నివసించ లేకపోతున్నామని పలువురు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో వేలంపై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ చెరువు వేలం ఆపడం వల్ల గ్రామ ఆదాయానికి ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందని చెరువు వేలం ఆపకుండా వేలం నిర్వహించేప్పుడు పాటదారులు వ్యర్థాలు వేయకుండా జాగ్రత్తలు సూచించి చెరువులో ఎలాం టి కలుషితం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామంలో చెరువులన్నింటికీ ఇదే వర్తిస్తుందని ఈమేరకు పంచాయతీ తీర్మానం చేసుకోవాలని సూచించారు. ఈ తీర్మానాన్ని ధిక్కరించి ఎవరైనా వ్యర్థాలు, రసాయనాలు కలిపితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సర్పంచ్ కొలూరి పరిమళ, ఈవోపీఆర్డీ ఎన్.రవికుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్థులు తమ్మిశెట్టి సోమేశ్వరరావు, ప్రత్తి జానకిరామ్ తమ్మిశెట్టి ఆదినారాయణ, కొలూరి నరసింహం, తదితరులు పాల్గొన్నారు.



నిల్వ చేసిన గుడ్లను పరిశీలిస్తున్న డీవైఈవో

● కోడిగుడ్ల ఏజన్సీ గోదాము పరిశీలన

తాడేపల్లిగూడెం రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యా హ్న భోజన పథకానికి పంపిణీ చేసే గుడ్లను నిల్వ చేసే అవకాశం లేకపోవడం వల్లే గుడ్లు కుళ్లిపోతున్నాయని డీవైఈవో కామర్స్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. తాడేపల్లి గూడెం డివిజన్‌లో పాఠశాలలకు పంపిణీ చేసే కోడిగుడ్ల ఏజ న్సీ గోదామును డీవైఈవో, ఎంఈవోల బృందం బుధవారం పరిశీలించింది. కోడిగుడ్లను పరిశీలించి వాటి పరిమాణంలో కూడా తేడాలు ఉన్నాయని నిర్ధారించారు. ఎంఈవోలు వి.హనుమ, శ్రీనివాస్, శేషు పాల్గొన్నారు.

పాముకాటుతో అస్వస్థత

తాడేపల్లిగూడెం రూరల్ : బంగారు గూడెం సర్పంచ్ బుర్ర దుర్గ కుమారుడు బుర్ర గణేష్ బుధవారం పశువులకు గడ్డి కోసేందుకు పొలం వెళ్లగా పాము కాటేసింది. అతను వెంటనే ఇంటికి వచ్చి విషయం చెప్పగా ఓ ప్రైవేటు వాహనంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వైద్యం నిర్వహిస్తున్నారు.

కారు ఢీకొని గాయాలు

బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణాయపాలెంకు చెందిన కండెల్లి షారోన్ బుధవారం ఏలూరు కాల్వ గట్టు వద్దకు బహిర్భూమికి వెళ్లి తిరిగి వస్తూ రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టడంతో గాయ పడ్డాడు. అతన్ని తాడేపల్లిగూడెం ఏరి యా ఆసుపత్రికి తరలించారు. ఏఎస్ఐ కమ్ముల వెంకటేశ్వరరావు కేసు నమోదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ బి.శ్రీనివాస్ తెలిపారు.

ఎస్సీ యువత ఉపాధి వైపు పయనించాలి

● రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి

పెంటపాడు : ఎస్సీ యువత విద్య ఉపాధి అవకాశాల వైపు పయనించాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్‌రావు అన్నారు. భీమవరం నుంచి కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలకు వెళ్తున్న జూపూడి బృందానికి బుధ వారం పెంటపాడులోని స్థానిక కాశీఅన్నపూర్ణేశ్వర అమ్మవారి ఆలయం వద్ద టీడీపీ ఎస్సీ సెల్ విభాగం, సింహాయాత్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. జూపూడికి తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అలమండ వెంకట నర్సింహా రావు పూలమాల వేసి అభినందించారు. ఆయన వెంట వీపీ రావు మాలమహానాడు అధ్యక్షుడు గుమ్మాపు వరప్రసాద్, పిరింగుల వెంకటరత్నం, కర్తాక ఏసు ఉన్నారు.

● రుణాలను సద్వినియోగించుకోండి

తాడేపల్లిగూడెం రూరల్ : ప్రభుత్వం కార్పొరేషన్‌ల ద్వారా అందించే రుణాలను సద్వినియోగించుకోవాలని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, వికలాంగ కార్పొరేషన్‌లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. నందమూరు, రామన్నగూడెం, చినతాడేపల్లి గ్రామాల అభ్యర్థులకు తాడే పల్లిగూడెం కార్పొరేషన్ బ్యాంకు, నిడదవోలు ఆంధ్రా బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ, సర్పంచ్‌లు ముళ్లపూడి కృష్ణమోహన్, చిటకన శ్రీనివాస్, కొనేటి దానయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ శనగన శ్రీనివాస్‌గౌడ్, పాల్గొన్నారు.

● వాసవీలో అవగాహన సదస్సు

తాడేపల్లిగూడెం రూరల్ : మనం అనుభవించే ఇబ్బందుల నుంచే నూతన ఆవిష్కరణలు వస్తాయని వాటిని అధిగమించేందుకు ఒక చిన్నపాటి ఆలోచన సరిపోతుందని ఐబీ హబ్స్ సాత్విక్ పేర్కొన్నారు. పెదతాడేపల్లి వాసవీ ఇంజ నీరింగ్ కళాశాలలో ఉత్సాహం గల ఇంజనీరింగ్ విద్యార్థులకు సంస్థ వ్యవస్థాపకత, సాంకేతిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాసవీ ఇంజనీరింగ్ కళాశాల టెక్నికల్ డైరెక్టర్ చెక్కా అప్పారావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీహరిరావు, కోఆర్డినేటర్లు డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కే కిరణ్‌కుమార్, ఎన్.కృష్ణమూర్తి నాయుడు, ఐబీ హబ్స్ సంస్థ ఉపాధ్యక్షుడు శివశంకర్, ప్రాజెక్టు మేనేజర్లు శ్రీకర్, సాత్విక్, సభ్యుడు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

● బీజేపీని బలోపేతం చేద్దాం..

పెంటపాడు : బీజేపీని గ్రామాల్లో బలోపేతం చేసి వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ నాయకులు గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా ప్రజలచేత ఎన్నుకోబడాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పెంట పాడు ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం బీజేపీ మండల స్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు వీర్ల గోవింద అధ్యక్షతన నిర్వహించారు. తాడేపల్లిగూడెం నియో జకవర్గ ఇన్‌చార్జి నరిసే సోమేశ్వరరావు, మండల అధ్యక్షుడు గోవింద, బీజేపీ పోలింగ్‌బూత్ కమిటీ విస్తారక్ పోతుల అన్నవరం, ఖండబట్టు శ్రీనివాసరాజు, మండల ప్రధాన కార్య దర్శులు దత్తు ప్రసాద్, పెదపోలు పృథ్వీ, కార్యదర్శి జామి ప్రవీణ్‌కుమార్, బూత్‌కమిటీ అధ్యక్షులు నల్లగంటి శివకృష్ణ, అచ్యుత సత్యనారాయణ, లొడ్డి గంగరాజు, గజ్జల రామకృష్ణ, వరదా పాపారావు పాల్గొన్నారు.

● టంగుటూరి సేవలు మరువలేనివి

పెంటపాడు : ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు మరువలేని వని తహసీల్దార్ మధుసూదనరావు అన్నారు. టంగుటూరి జయంతి సందర్భంగా బుధవారం తహసీల్దార్ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో డిటీ అనురాధ, సివిల్ సప్లై ఆర్ఐ సుబ్రహ్మణ్యం, ఏఎస్‌వో భార్గవి, జూనియర్ అసిస్టెంట్‌లు చౌదరి, కాశీకృష్ణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

డీఆర్ గోయెంకా కళాశాలలో.. డీఆర్ గోయెంకా కళాశా లలో టంగుటూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

● గ్యాస్ ఏజన్సీని ఏర్పాటు చేయాలి

పెంటపాడు : మండలంలో నూతన గ్యాస్ ఏజన్సీని ఏర్పాటు చేయాలని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు అన్నా రు. తహసీల్దార్ కారాలయంలో బుధవారం ఆహార సలహా సంఘ సమావేశాన్ని తహసీల్దార్ మధుసూదనరావు అధ్యక్ష తన నిర్వహించారు. జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు మాట్లా డుతూ నిబంధనలకు వ్యతిరేకంగా వినియోగదారుల నుంచి అధిక మొత్తంలో రవాణా చార్జీలు వసూలు చేయడంపై చర్యలు తీసుకోవాలని కోరారు. మండల సీపీఐ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళింగ లక్ష్మణరావు, పాతగొలుసుల జయరా జులు మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు కిరోసిన్, పంచదార అందజేయాలన్నారు. టీడీపీ, బీజేపీ అధ్యక్షులు మట్టా సత్యనారాయణ, వీర్ల గోవింద, సీపీఎం మండల కన్వీనర్ చిర్లా పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● విద్యాభివృద్ధికి సహకరించండి

తాడేపల్లిగూడెం రూరల్ : విద్యాభివృద్ధికి అంతా సహకారం అందించాలని అప్పుడే నిరుపేదలకు కూడా నాణ్య మైన విద్య అందుతుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజక వర్గ సమన్వయకర్త ఈలి నాని పేర్కొన్నారు. మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 6-10 చదువుతున్న 320 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించారు. సర్పంచ్ కొలూరి పరిమళ, హెచ్‌ఎం నాగేశ్వరరావు, మాధవరం యూనిట్, తాడేపల్లిగూడెం వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

● చంద్రన్న రైతు క్షేత్రాలు పరిశీలన

తాడేపల్లిగూడెం రూరల్ : తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులను ప్రోత్సహించడమే చంద్రన్న రైతు క్షేత్రాల నిర్వహణ ముఖ్యోద్దేశమని ఏడీఏ పి.మురళీకృష్ణ పేర్కొన్నారు. వెంకట్రాన్నగూడెంలో చంద్రన్న రైతు క్షేత్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రాయితీపై అజోస్పైరిల్లమ్, సూడో మోనాస్, ఫాస్ఫో బ్యాక్టీరియా వంటి జీవన ఎరువులు, వేపపిండి, వేపనూనె, ఇచ్చి వాటి వాడకాన్ని వివరించారు.



ర్యాలీలో మాట్లాడుతున్న చైర్మన్ తాడేపల్లి మోహన్‌రావు

● మానవత శాంతిర్యాలీ

పెంటపాడు : ఆపదలో ఉన్న వారికి తన వంతు సహ కారం అందించడమే మానవత స్వచ్ఛంద సంస్థ ముఖ్యోద్దేశ మని మండల మానవత చైర్మన్ తాడేపల్లి మోహన్‌రావు అన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పెంటపాడు ఎస్‌టీవీఎన్ స్కూల్ నుంచి సంత మార్కెట్ రోడ్డు మీదుగా పోస్టు బేసిక్ పాఠ శాల వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ తాడేపల్లి సూర్యచంద్రకుమారి, తహసీల్దార్ మధుసూదనరావు, ఎంఈ వో శ్రీనివాస్, హెచ్‌ఎం జి.విలియం, టి.పాల్, వై.వీరాస్వామి, సూర్యారెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	:99854 11547
,, అర్బన్	:9912838999
,, టౌన్	:9966977066
,, రూరల్	:7386843577
పెంటపాడు	:9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	నక్షత్రం



ఆంధ్రజ్యోతి
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో
అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985418476

ఉద్యోగి స్వరం



పాత పింఛన్ విధానం అమలు చేస్తేనే ఉద్యోగులకు మేలు

పీఎస్ రామకృష్ణ, యూటీఎఫ్ నాయకుడు, కాళ్ళ

సీపీఎస్‌ను విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 2004 అక్టోబర్ నుంచి అమలు చేస్తున్న నూతన పెన్షన్ (సీపీఎస్)ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు పీఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలి. రూ.3980 జీతంపై పని చేసిన స్పెషల్ టీచర్ల కు నోషనల్ ఇంక్రిమెంట్‌లు ఇవ్వాలి. ప్రభుత్వ పాఠశాలల్లో యాప్‌లు తదితర కంప్యూటర్ పను లు చేయడానికి కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించాలి. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వోద్యోగులపై పని భారం తగ్గించేందుకు వివిధ శాఖల్లో ఉన్న ఖాళీలను సత్వరమే భర్తీ చేయాలి. టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

● కాళ్ళ

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
,, రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఆనందోబ్రహ్మ
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	మాయా మాల్



ఆకాశంలో.. కమ్ముకున్న కారుమబ్బులు

మబ్బే మసకేసిందిలే!

కాళ్ళ : పగలే చీకటిని తలపించేలా ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ తీవ్ర ఎండ... సాయంత్రం మేఘావృతమైన ఆకాశం.. ఆపైన ఈదురుగాలులు. ఇది బుధవారం ఉప్పుటేరు తీర గ్రామాల్లో కనిపించిన సీన్.. ఒక్కసారిగా సాయంత్రం సమయంలో మబ్బే మసకేసినట్టుగా కారుమబ్బులు కమ్ముకున్నాయి. మరో పక్క ఈదురుగాలులకు చెట్లు ఊగాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. కాళ్ళ మండలం మాలవానితిప్ప, గోగుతిప్ప, మోడి, ఆనందపురం తదితర ప్రాంతాల్లో ఈ విధమైన వాతావరణం నెలకొంది. అనంతరం భారీ శబ్దాలతో వర్షం కురిసింది.చవితి వేడుకలకు సిద్ధమవుతున్న భక్తులకు ఈ వర్షం అడ్డంకిగా మారింది.



ఈదురుగాలులు



కాకినాడలో మంత్రి ప్రత్తిపాటితో కలిసి ప్రచారంలో ఎమ్మెల్యే శివ

'ప్రభుత్వ విధానాలతోనే గెలుస్తాం'

పాలకోడేరు : కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి పనులతోనే కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయాన్ని సొంతం చేసుకుంటామని ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కాకినాడలోని 12,13 వార్డుల్లో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ఎమ్మెల్యే శివరామరాజు ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివరామరాజు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కాకినాడలో తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేపట్టామని ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. తమ అభ్యర్థులను హారతులు పట్టి ఆహ్వానిస్తున్నారని, దానికి కారణం చంద్రబాబు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలేనని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు.

మట్టి గణపతినే పూజించండి

ఆకివీడు: మట్టి వినాయక విగ్రహాలు పూజించండి..పర్యావరణాన్ని కాపాడండి అని బీజేపీ మండల ప్రతినిధి నేరెళ్ళ పెదబాబు అన్నారు. బుధవారం స్థానిక రైస్‌మిల్లు దగ్గర ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రతీ ఏటా బీజేపీ, యువమోర్చా ఆధ్వర్యంలో వినాయకచవితికి ముందు రోజూ నాలుగు వేల మట్టి వినాయక విగ్రహాలు ప్రజలకు అందజేస్తున్నామని ఈ ఏడాది కూడా గురువారం స్థానిక వెంకటలక్ష్మి థియేటర్ దగ్గర వినాయక మట్టి విగ్రహాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు యర్రా రఘు, రైల్వే బోర్డు మాజీ సభ్యుడు వాడపల్లి రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

పాలకోడేరు : వివిధ కార్పొరేషన్ల ద్వారా లోన్‌లు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆయా బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. వేంద్ర, వేంద్రఅగ్రహారం, కొండేపూడి గ్రామాలకు చెందిన బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ తదితర వాటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆయా బ్యాంకుల మేనేజర్లు రుణాలు ఇచ్చేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరత్నం, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

నేడు కుముదవల్లి, పాలకోడేరు...

బీసీ, ఎస్సీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌లకు దరఖాస్తు చేసుకున్న కుముదవల్లి, పాలకోడేరు గ్రామాలకు చెందిన అభ్యర్థులకు గురువారం ఉదయం 10గంటల నుంచి ఆయా బ్యాంకు మేనేజర్ల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆ ఇంటర్వ్యూలకు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో వెంకటరత్నం తెలిపారు.

బెదిరింపులపై కేసు నమోదు

పాలకోడేరు : భీమవరం పట్టణానికి చెందిన కొంతమంది యువకులు యాసిడ్ పోసి కత్తులతో నరికి చంపుతామని బెదిరిస్తున్నారంటూ విస్సాకోడేరు పంచాయతీ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన బాధితులు బుధవారం పాలకోడేరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. భగత్‌సింగ్ నగర్‌కు చెందిన బెజవాడ రవికుమార్‌పై ఈనెల 19వ తేదీ రాత్రి వాసంశెట్టి రాంపండు, బొక్కా విజయ్, వాసంశెట్టి నాగేంద్ర దాడి చేసి అతని దగ్గర ఉన్న రూ.74,200లు నగదును దొంగిలించి తీసుకెళ్లారు. తీవ్రగాయాలైన రవికుమార్ భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టారు. ఆ ముగ్గురితో పాటు మరికొంతమంది ఈ నెల 21వ తేదీన ఇంటికి వచ్చి కేసు వాపస్ తీసుకోకపోతే చంపుతామని బెదిరించారంటూ పాలకోడేరు పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. తమకు రక్షణ కల్పించాలని బాధిత కుటుంబీకులు కోరారు. కార్యక్రమంలో వి శ్రీనివాసరావు, బి.విజయకుమార్,లక్ష్మణరావు, పి నారాయణరావు, ఈశ్వరరావు, టి చంద్రరాజు పాల్గొన్నారు.

హాస్టల్‌ను తనిఖీ చేసిన బీజేపీ నేతలు

కాళ్ళ : కాళ్ళ ఇంటిగ్రేడ్ బీసీ హాస్టల్‌ను బీజేపీ నాయకులు బుధవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు భోజనాలు ఏ విధంగా అందిస్తున్నారు.., వారికి వసతులు ఏ విధంగా ఉన్నాయో కూడా స్వయంగా పరిశీలించారు. కాళ్ళ మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇన్నా అనిత, ఉండి నియోజకవర్గ మహిళా మోర్చా అధ్యక్షురాలు గోకరాజు సూర్యకుమారి, కాళ్ళ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి యాతం వెంకటసుబ్బారావు తదితరులు వీరిలో ఉన్నారు.

ఉపాధి రుణాలకు ఎంపికలు

కాళ్ళ : కలువపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారంనాడు ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 32 మంది వివిధ రుణాలకు దరఖాస్తు చేసుకున్నారు. కాపు కార్పొరేషన్ నుంచి 11మంది, బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 12మందిని ఎంపిక చేశారు. కలువపూడి ఎస్‌బీఐ మేనేజర్ ఆర్ విశ్వనాథ్, కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, జడ్పీకోఆప్షన్ సభ్యుడు గేదెల జాన్, గుల్లిపల్లి జోగయ్య, కాళ్ళకూరు గ్రామ సర్పంచ్ అడ్డాల శివరామరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ శ్రీనివాసరావు

90 శాతం సబ్సిడీతో జీవ రసాయన ఎరువులు

చంద్రన్న రైతు క్షేత్రం ప్రారంభంలో ఏడీఏ శ్రీనివాసరావు

పాలకోడేరు : రైతులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేసి సబ్సిడీ ద్వారా జీవ రసాయన ఎరువులను అందిస్తోందని భీమవరం ఏడీఏ శ్రీనివాసరావు అన్నారు. వేంద్రలో చంద్రన్న రైతుక్షేత్రాన్ని బుధవారం పంట పొలాల మధ్యలో ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు సూడోమోనాస్, ఎజిటోబ్యాక్టర్, ఎజో ఫైరిల్లమ్ తదితర జీవ రసాయన ఎరువులను 90 శాతం రాయితీతో అందిస్తోందన్నారు. అదే విధంగా వేప పిండి, వేపనూనె 60 శాతం రాయితీతో అందిసున్నట్టు తెలిపారు. వాటిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాలకోడేరు సొసైటీ బ్యాంకు అధ్యక్షుడు భూపతిరాజు సత్యనారాయణరాజు(చంటిరాజు) మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ప్రోత్సహించేందుకే ఈ చంద్రన్న రైతుక్షేత్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విప్పర్తి స్వర్ణ, ఉపసర్పంచ్ చంటిరాజు, వ్యవసాయాధికారి జయవాసుకి, నాగేశ్వరరావు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

● **ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్...**

కాళ్ళ : వ్యవసాయ శాఖ సూచనలు పాటించి రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలని కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ అన్నారు. సీసలిలో చంద్రన్న రైతుక్షేత్రం, పొలం పిలుస్తోంది కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఏడీఏ ఎం. జగ్గారావు మాట్లాడుతూ మిత్రపురుగుల ఆవశ్యకతను వివరిస్తూ ఎరువులు ఏఏ మోతాదులో వాడలో రైతులకు వివరించారు. వ్యవసాయంలో నూతన పద్దతులు నేర్చుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గేదెల జాన్ మాట్లాడుతూ వ్యవసాయ ఖర్చులు తగ్గించుకునేందుకు ఈ శిక్షణ తరగతుల వల్ల రైతులు అధికారుల సూచనలు పాటించి పంటను లాభసాటిగా చేసుకోవాలన్నారు. వ్యవసాయాధికారి వైవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఒక హెక్టారుకు అజోస్పైరిల్లమ్ 4కేజీలు, సుడోమోనాస్ మూడున్నర కేజీలు,



వరిచేలను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

వేపనూనె 2.5లీటర్లు, ఫాస్ఫో బ్యాక్టీరియా 4కేజీలు, వేపపిండి 100 కేజీలు, జింకు సల్ఫేట్ 44కేజీలు 50శాతం రాయితీతో అందిస్తామన్నారు. ఆకివీడు ఏఎంసీ వైస్ చైర్మన్ గుల్లిపల్లి జోగయ్య, సీసలి గ్రామసర్పంచ్ మర్రి సత్యనారాయణ, సీసలి మాజీ సర్పంచ్ కట్రెడ్డి శ్రీనివాసరావు, నూకల తాతయ్య, రైతులు, కౌలురైతులు తదితరులు పాల్గొన్నారు.

జీవ రసాయన ఎరువులు వాడాలి

ఆకివీడు: జీవ రసాయన ఎరువుల వాడకం ద్వారా పంట దిగుబడి పెరిగే అవకాశముందని వ్యవసాయశాఖ ఏడీ జగ్గారావు అన్నారు. బుధవారం మాదివాడలోని స్థానిక గంధం మధు వరి పొలంలో చంద్రన్న రైతుక్షేత్రం సమావేశం వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాసు అధ్యక్షతన నిర్వహించి పురుగుమందులపై రైతులకు అవగాహన కల్పించారు. జీవన ఎరువులు వాడకంపై రైతులు ఆసక్తి చూపాలన్నారు. సాగు ఖర్చు తగ్గాలంటే వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసార పరీక్షలు అనుసరించి ఎరువులు వాడటం మేలని సూచించారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

పొంచి ఉన్న ప్రమాదం....

చినకాపవరం(ఆకివీడురూరల్) : నిత్యం రద్దీ గా ఉండే రహదారి... సమీపంలో ప్రభుత్వ పాఠశాల ఉంది... విద్యార్థులు ఆ వంతెన మీదుగా వెళుతుం టారు. ఆ వంతెన రెయిలింగ్ విరిగిపోయి దాదాసే 5 నెలలు కావస్తున్నా.. అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఆకివీడు గణపవరం రహదారిలో చినకాపవరం వద్ద పాత వయ్యేరుపై ఉన్న వంతెన రెయిలింగ్ విరిగిపోయింది. రెయిలిం గ్‌లో కొంత భాగం విరిగిపోవడంతో ప్రమాదకరంగా మారింది. దగ్గరగా వస్తేకాని ప్రమాదం గుర్తించడం జరగదు. ఆదమరిస్తే అంతే సంగతులు కిందకు కాలువలోనికి పడిపోవాల్సిందే. సుమారు 5 నెలలుగా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నది. సమీపంలో ప్రభుత్వ పాఠశాల ఉంది. ఇంటర్వెల్, బోజన సమయంలో విద్యార్దులు ఆ వంతెన వద్దకు వస్తారు. అయినా అధికారులు, పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రమాదం జరిగితేనే కాని అధికారులు స్పందించరా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రమాదం జరగకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.


పాత వయ్యేరు కాల్వపై రెయిలింగ్ విరిగిపోయి ప్రమాదకరంగా కనిపిస్తున్న వంతెన

కల్తీని నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

ఉండి: వినియోగదారులు తెలిపిన సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఏఎస్‌వో సుబ్బరాజు అన్నారు. బుధవారం ఉండి నియోజకవర్గం ఆహార సలహా సంఘం సమావేశం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగింది. జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య మాట్లాడుతూ ఎక్కడ చూసినా కల్తీ సరుకులే కనిపిస్తున్నాయని ఈ పరిస్థితిని అరికట్టాల్సి ఉందన్నారు. ఆహార పదార్థాల్లో కల్తీతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. యండగండి వినియోగదారులు సంఘం అధ్యక్షుడు పీవీఎస్ గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీవారు డోర్ డెలీవరీ చేయడంలేదన్నారు. అలాగే రేటు కూడా అదనంగా తీసుకుంటున్నారన్నారు. రేషన్‌షాపులలో కేవలం బియ్యం ఒకటే ప్రభుత్వ ఇస్తుందని దీనివలన ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. అలాగే డీలర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజలకు అన్ని సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాలకోడేరుకు చెందిన వినియోగదారుల సంఘం నాయకుడు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రేషన్‌షాపుల ద్వారా ఇచ్చే కిరోసిన్, పంచదార సరుకులను తక్షణమే పునరుద్ధరించాలన్నారు. కూరగాయాల ధరలను నియంత్రించాలని కోరారు.



ఉండిలో ఆహార సలహా సంఘం సమావేశం

ఆంధ్రకేసరికి ఘన నివాళి

ఆకివీడు : తెలుగువారిలో స్వాతంత్ర్యకాంక్ష రగిలించిన నేతల్లో టంగుటూరి ప్రకాశం పంతులు అగ్రభాగాన ఉంటారని ఆకివీడు సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా స్థానిక సాలిపేటలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణపతి, ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు మాట్లాడుతూ తెలుగువారి ఐక్యతకు కృషి చేసిన వ్యక్తి ప్రకాశం పంతులు అన్నారు. భారతీయుడు లేని సైమన్ కమిషన్‌ను గో బ్యాక్ అంటూ గర్జించిన యోధుడని కొనియాడారు. ఆయన ధైర్య సాహసాలు చూసి ఆంధ్రకేసరిగా గౌరవించారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. తెలుగుభాష మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం ఎందుకివ్వరని నెహ్రూనే నిలదీసిన ధైర్యశాలి ప్రకాశం పంతులని ప్రశంసించారు.


ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నేతలు


కాకినాడ ఎన్నికల ప్రచారానికి వెళుతున్న నాయకులు

కాకినాడ తరలిన టీడీపీ నేతలు

ఉండి: ఉండి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కాకినాడలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి తరలివెళ్ళారు. బుధవారం ఉండిలోని దివంగత ఎమ్మెల్యే కలిదిండి అబ్బాయిరాజు పార్కు నుంచి టీడీపీ మండల అధ్యక్షుడు జుత్తుగ శ్రీను ఆధ్వర్యంలో నాయకులు బయలుదేరి వెళ్ళారు. ఎమ్మెల్యే శివరామరాజు సూచనలతో సుమారుగా 50మంది నాయకులు, కార్యకర్తలు వరకు తరలివెళ్ళారు. కాగా ఎమ్మెల్యే శివరామరాజు హైదరాబాద్‌నుంచి నేరుగా కాకినాడ చేరుకుని ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. మండల టీడీపీ కార్యదర్శి మోపిదేవి శ్రీను, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీటీసీ కాగిత బుజ్జి, వి. శ్రీనివాస్, యువత అధ్యక్షుడు ఫణికుమార్, సతీష్‌రాజు, సర్పంచ్ దుర్గారావు ఉన్నారు.

విద్యార్థి సంఘాల దౌర్జన్యాలను అరికట్టాలి

ఆకివీడు: ప్రైవేటు విద్యా సంస్థలు తమ విధానాలకు అనుగుణంగా న్యాయమైన విద్యనందిస్తున్నాయని ప్రైవేటు పాఠశాలల భీమవరం జోన్ జనరల్ సెక్రటరీ, ఆకివీడు మండల కన్వీనర్ కత్రెడ్డి ఏడుకొండలు అన్నారు. ఈ నెల 19న కర్నూలు కట్టమంచి పాఠశాలలో ఒక విద్యార్థిని ఆత్మహత్య ఉదంతంలో విద్యార్థి సంఘాల దౌర్జన్యాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక ప్రైవేటు పాఠశాలల విద్యా సంస్థల యాజమాన్యం ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంఈవో, ఎంపీడీవో కార్యాలయాల్లోని అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేసి మాట్లాడారు. ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల అభిమానంతో ఘనంగా నిర్వహిస్తున్నామని, చిన్న చిన్న పొరపాట్లు, దుర్ఘటనలు జరిగినప్పుడు తమపై దౌర్జన్యాలకు దిగడం సరికాదన్నారు.


ఎంపీడీవో నాయిని శ్రీనాథ్‌ను సన్మానిస్తున్న ఎంపీటీసీలు

ఎంపీడీవోకు ఎంపీటీసీల సన్మానం..

ఆకివీడు: ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్న ఎంపీడీవో నాయిని శ్రీనాథ్ దంపతులను ఎంపీటీసీలు, అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. అంతకుముందు మండల పరిషత్ సమావేశాలకు కొందరు అధికారులు రాకపోవడంపై ప్రజాప్రతినిధులు ఫిర్యాదు చేశారు. బైపాస్ రోడ్‌లోని వెంకయ్య వయ్యేరు కాలువ నుంచి అయి-భీమవరం రోడ్‌లోని మూలలంకబోది, గంగానమ్మకోడు పంటకాల్వలను ఇటీవలన ఎవరికీ తెలియకుండా ప్రొక్లైన్‌తో తవ్వి ఒకటి చేసి దుంపగడప వెళ్ళే గోనుకోడు పంటకాల్వలోనికి కొందరు మళ్ళించారని ఈ విషయం ఇరిగేషన్ అధికారులను అడిగితే తమకు తెలియదని చెపుతున్నారని ఎంపీటీసీ వెంకట్రావు పట్టుపట్టారు త్వరలో సమావేశం ఏర్పాటుచేసి విషయం పరిష్కరిస్తామని ఎంపీడీవో తెలపడంతో శాంతించారు. మండల పరిషత్ సమావేశంలో అధికారులకు కూడా బయోమెట్రిక్ విధానం అమలు చేస్తే హా జరవుతారని కొందరు సమావేశం దృష్టికి తీసుకెళ్ళారు. సమావేశానికి రాని అధికారుల వివరాలు కలెక్టర్ కార్యాలయానికి పంపిస్తామని ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనాథ్ తెలిపారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఉండి: కంటి వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉండి మార్కెట్ యార్డు చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు అన్నారు. బుధవారం ఉండిలోని కూనపరాజు అప్పలరాజు సీతమ్మ లయన్స్ ఆడిటోరియంలో లయన్స్ క్లబ్, పాలకొల్లు రాధారమణి కంటి వైద్యశిబిరం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి దాతగా వ్యవహరించిన ఏఎంసీ చైర్మన్ సాంబశివరాజు మాట్లాడుతూ పేదప్రజలను దృష్టిలో పెట్టుకుని ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. కంటి సమస్యలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యలను సంప్రదించాలన్నారు. అనంతరం రోగులను పరిక్షించి ఉచితంగా కళ్ళజోళ్లు అందించారు. ఆపరేషన్లు కోసం పలువురు ఎంపికచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భూపతిరాజు హరినాథ్‌రాజు, కాగిత మహంకాళి, కూనపరాజు రామరాజు, సన్నిధి నరసింహమూర్తి, కూనపరాజు సత్యనారాయణరాజు, రుద్రరాజు నరసరాజు, కలిదిండి సీతారామరాజు, కనెగంటి రూత్‌కళ, వేగేశ్న అనంతలక్ష్మి, పాలకొల్లుకు చెందిన రీజనల్ చైర్ పర్సన్ అప్పిరెడ్డి, గాదిరాజు వెంకటేశ్వరరాజు, బొండాడ కేశవరావు, నంబూరి కాశీ విశ్వేశ్వరరావు, కూనపరాజు రామసూర్యనారాయణ రాజు, కలిదిండి అప్పలరాజు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం

ఆకివీడు: ఆకివీడు సాలిపేటలో సిద్ధి వినాయక దేవాలయం దగ్గర 50వ వార్షిక గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సిద్ధమయ్యారు. కమిటీ అధ్యక్షుడు రుద్రాక్షల నీలకంఠం మాట్లాడుతూ నలభై తొమ్మిదేళ్లుగా దాతల సహకారంతో వినాయక చవితిని తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా ఈ ఏడాది వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 2వరకూ ప్రతీ రోజూ ప్రత్యేక పూజలతో పాటు గానామృతం-భజన కాలక్షేపం నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 3న స్వామి ఊరేగింపుతో పాటు నిమజ్జనం, 10న అఖండ అన్నసమారాధన నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టి.శ్రీనివాసు, శలా సోమలింగం, తాళ్ళ ప్రసాద్, విల్లా వెంకటరత్నం, శిమ్మ రామకృష్ణ, ఎస్.బసవలింగం, వావిలాల నాగేశ్వరావు, తాళ్ళ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఎండి జయరాజుకు మాతృ వియోగం

భీమడోలు: ఎస్సీ కార్పొరేషన్ ఎండి బుజ్జువరపు జయరాజు మాతృమూర్తి మాణిక్యమ్మ (92) అనారోగ్యంతో మంగళవారం ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. స్వగ్రామమైన భీమడోలు మండలం చెట్టున్నపాడుకు మాణిక్యమ్మ మృతదేహాన్ని తరలించగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపూడి ప్రభాకర్, పలువురు ఐఏఎస్‌లు, రాష్ట్రస్థాయి అధికారులు మాణిక్యమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాణిక్యమ్మ మృతితో చెట్టున్నపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఆంధ్రజ్యోతి
చందాదారులుగా
చేరాలనుకుంటున్నారా...
పత్రిక అందుకోవడంలో
అసౌకర్యం కలిగినదా...
అయితే సంప్రదించండి
9985411558
8297661775

ఉద్యోగి స్వరం



పే రివిజన్ కమిషన్‌ను నియమించాలి

జయప్రకాష్‌నారాయణ
ఏపీటీఎఫ్ నాయకుడు, నిడమర్రు

పే రివిజన్ కమిషన్‌ను వెంటనే నియమించి వేతన సిఫార్సులకు మార్గం సుగమం చేయాలి. ఉద్యోగులకు రావాల్సిన రెండు బకాయిలను విడుదల చేయాలి. బయోమెట్రిక్‌లో సర్వర్లు పనిచేయక ఉపాధ్యాయులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే లోపాలు సరిచేయాలి. బకాయిలు ఉన్న మెడికల్ బిల్లులను పరిష్కరించాలి.

● నిడమర్రు



మండలపర్రు పాఠశాలలో ప్రకాశంపంతులు వేషధారణలో విద్యార్థి ఏకపాత్రాభినయం



ఉంగుటూరులో జరిగిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమంలో నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆంధ్రరాష్ట్ర అవతరణకు పాటుపడిన టంగుటూరి

నిడమర్రు: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అహర్నిశలు కృషిచేసిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం అని, ఆయన సేవలు మరువలేనివని తోకలపల్లి ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు చెన్నం జాకబ్‌రాజు అన్నారు. బుధవారం ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలు మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు టంగుటూరి జీవితంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. మండలపర్రు ప్రాథమిక పాఠశాలలో టంగుటూరి ప్రకాశం పంతుల వేషధారణలో విద్యార్థి చేసిన ఏకపాత్రాభినయం అందరినీ ఆకట్టుకుంది. తోకలపల్లి, అడవికొలను విద్యార్థులు టంగుటూరి జీవితచరిత్రపై నిర్వహించిన వక్తృత్వపోటీల్లో చురుగ్గా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో...

ఉంగుటూరు: బుధవారం మండల కేంద్రమైన ఉంగుటూరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉంగుటూరు గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో టంగుటూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వి.గోపాలకృష్ణమూర్తి, తల్లాప్రగడ శివరామకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రైతులు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



రావులపర్రులో జరిగిన చంద్రన్న రైతు క్షేత్రంలో మాట్లాడుతున్న భీమడోలు వ్యవసాయ సహాయ సంచాలకులు దేవరాజన్

భీమడోలు: ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలను, సబ్సిడీలను సద్వినియోగపరుచుకుని అధిక దిగుబడులు సాధించాలని జడ్పీటీసీ కరణం పెద్దిరాజు అన్నారు. భీమడోలులో చిన్న లింగంపాడు సమీపంలో నిర్వహించిన చంద్రన్న రైతుక్షేత్రం అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సాగులో నూతన పద్ధతులను పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో పొలాలకు వచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అధికారులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి శేషపు గిరి, పైడిమాల యుగంధర్, నీటి సంఘం అధ్యక్షుడు కోడూరు కృష్ణ, వ్యవసాయాధికారి ఉషారాజకుమారి పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో...

ఉంగుటూరు: మండలంలో ప్రభుత్వం నిర్ణయించిన రావులపర్రు, ఉప్పాకపాడు, గొల్లగూడెం గ్రామాల్లోని చంద్రన్న క్షేత్రాలను ప్రతి వారం సందర్శిస్తుంటామని భీమడోలు ఏడీఏ జయదేవరాజన్ తెలిపారు. బుధవారం రావులపర్రు గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రంలో రైతులకు సస్యరక్షణపై పలు సందేహాలను నివృత్తి చేశారు. ఎంపికైన చంద్రన్న రైతు క్షేత్రాల రైతులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు విలువచేసే వ్యవసాయ ఉపకరణాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆయా క్షేత్రాల్లో భూసార పరీక్షల ఫలితాల ప్రకారం 100 శాతం రాయితీతో జింక్ సల్ఫేట్, ఇతర మందులను అందజేస్తున్నామన్నారు.

నిడమర్రు మండలంలో...

నిడమర్రు: ప్రభుత్వ సబ్సిడీలను చంద్రన్న రైతు క్షేత్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పార్థసారథి కోరారు. బుధవారం అడవికొలను గ్రామంలో చంద్రన్న రైతు క్షేత్రంను సందర్శించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిక చేసిన చంద్రన్న రైతు క్షేత్రాల రైతులకు వేపనూనె, జింక్‌సల్ఫేట్ అందజేశారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పి.శివాజీ, ఏఈవో స్వరూప, ఎంపీఈవో కాశీప్రసాద్, హనుమంతు, పలువురు రైతులు పాల్గొన్నారు.



మట్టి వినాయకుని విగ్రహం తయారుచేసి చూపుతున్న దృశ్యం

విద్యార్థులకు మట్టి విగ్రహాలపై అవగాహన

భీమడోలు: కాలుష్యానికి దారితీసే రసాయనిక వినాయక విగ్రహాలను వినియోగించవద్దంటూ ఆచార్య ఎన్‌జి రంగ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పూళ్లలో హైస్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. మట్టి విగ్రహాలు తయారు చేయడంపై అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులు జెకె జనార్ధన్, శ్రీహరినాయుడు, చల్లా శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, పవన్‌కుమార్, సోమిరెడ్డిలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి తరలిన ఎమ్మెల్యే 'గన్ని'

భీమడోలు: కాకినాడలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు తరలివెళ్లారు. కాకినాడలోని 31, 32 వార్డులకు ఎమ్మెల్యే గన్నికి బాధ్యతలు అప్పగించారు.

భారీ వర్షానికి రోడ్లపై నిలిచిన నీరు

గణపవరం: బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి గణపవరం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్లపై నీరు నిలిచింది. గణపవరంలో పంచాయతీ కార్యాలయం ఎదురుగా తాడేపల్లిగూడెం రహదారిపై మోకాలు లోతు వర్షపు నీరు నిలవడం వల్ల ద్విచక్రవాహనదారులకు ఎక్కడ గొయ్యి ఉందో తెలియక నానా ఇబ్బందులు పడ్డారు. గణపవరం నుంచి పిప్పర మీదుగా తాడేపల్లిగూడెం వెళ్ళే ఈ రహదారిలో పెద్దపెద్ద గోతులున్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

'లబ్ధిదారులు వ్యాపారాలు ప్రారంభించాలి'

నిడమర్రు: రుణాలు పొందిన లబ్ధిదారులు తప్పక వ్యాపారాలు ప్రారంభించి ప్రగతి సాధించాలని జడ్పీటీసీ విప్పర్తి దివాకరరావు కోరారు. బుధవారం నిడమర్రు మండల పరిషత్ కార్యాలయంలో 'సోపానం' ఇంటర్వ్యూలు నిర్వహించారు. 43 యూనిట్లకు గాను 45 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల మాణిక్యాలరావు, స్టేట్‌బ్యాంక్ఆఫ్‌నిడమర్రు మేనేజర్ రవీంద్రనాద్ ,ఎంపిడివో దామోదరరావు, పంచాయితీకార్యదర్శులు,ఇఓఆర్డీ విజయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	నేనే రాజు నేనే మంత్రి

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక

నేడు ప్రైవేటు పాఠశాలలు బంద్

భీమడోలు: ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలపై జరుగుతున్న దౌర్జన్యాలను ఖండిస్తూ జిల్లా ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం పిలుపుమేరకు భీమడోలులో బంద్ నిర్వహిస్తున్నట్టు నల్లజర్ల జోన్ అధ్యక్షుడు వై.రవీంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు జిల్లా స్కూల్స్ యాజమాన్యం అసోసియేషన్ పిలుపుతో భీమడోలు మండలంలోని ప్రైవేటు పాఠశాలలను గురువారం మూసివేయాలని సూచించారు. ప్రైవేటు విద్యాసంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బంద్ నిర్వహిస్తున్నట్లు రవీంద్రకుమార్ పేర్కొన్నారు.

నేడు ఆహార సలహా సంఘ సమావేశం

గణపవరం: గణపవరం మండల స్థాయి ఆహార సలహా సంఘ సమావేశం గురువారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ దశక వంశీ తెలిపారు. గురువారం సాయంత్రం 3 గంటలకు జరిగే సమావేశానికి సభ్యులంతా హాజరై రేషన్, తూకాలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు.

ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం బాదంపూడి హైస్కూల్‌లో దాత, వార్డు సభ్యులు దాసరి అప్పన్న ఆర్థిక సాయంతో ఉచిత బస్‌పాస్‌లను పంపిణీచేసారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, దాసరి అప్పన్న, ఆర్టీసి తరపున దొంతలవిజయ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిన్నారులకు టీకాలు

గణపవరం: చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేయించాలని సర్పంచ్ కోట దుర్గాభవాని కోరారు. మండలంలోని కాశిపాడులో చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య సహాయకులు నామాలరాజు మాట్లాడుతూ అంటువ్యాధులు సోకకుండా 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు ఎంఆర్ టీకాలను వేయించడంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఎంపీలకు గుర్తింపుపై హర్షం

ఉంగుటూరు: పీఎంపీ సేవలను ప్రభుత్వం గుర్తించినందుకు ఉంగుటూరు మండల పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు కొచ్చెర్లకోట శ్రీనివాస్, కార్యదర్శి బీఎస్పీ రాజు సీఎం చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖా మంత్రి కామినేని శ్రీనివాస్‌లకు ధన్యవాదాలు తెలిపారు.



కిర్లంపూడిలో ముద్రగడను కలిసిన కాపు సంఘం నాయకులు

ముద్రగడను కలసిన కాపు నాయకులు

ఉంగుటూరు: కాపులను బీసీల్లో చేరుస్తామన్న చంద్రబాబు హామీని నిలబెట్టుకునేందుకు ముద్రగడ పద్మనాభం చేస్తున్న దీక్షకు ఉంగుటూరు మండల కాపు సంఘం నాయకులు బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ మేరకు కిర్లంపూడి వెళ్ళి ఆయనకు మద్దతు తెలిపారు. మండల కాపు సంఘం అధ్యక్షుడు యెగ్గిన ఇంద్రజిత్ ప్రసాద్, పుప్పాల గోపి, తోట రంగయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిడమర్రు నుంచి...

నిడమర్రు: ప్రభుత్వం వెంటనే కాపులను బీసీల్లో చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని నిడమర్రు కాపునాడు అధ్యక్షుడు సంకు కొండలరావు నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఉంగుటూరు నియోజకవర్గ కాపునాడు సంఘ నాయకులు పది కార్లలో ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా కిర్లంపూడి బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కొండలరావునాయుడు మాట్లాడుతూ కాపులకోసం పోరాడుతున్న ముద్రగడకు కాపు సోదరులు మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల కాపునాడు కార్యదర్శి రంగారావు, ఉపాధ్యక్షులు అచ్యుతకృష్ణ తదితరులు పాల్గొన్నారు.